# ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ సమావేశము : వర్షాకాల ఒకటవ రోజు )

సోమవారము, 18 సెప్టెంబరు, 1989.

( సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది )

( ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## సభా కార్యక్రమము

డాక్టర్. ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) :— ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఇప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? ఇవ్వాళ క్వశ్చన్ అవర్ లేదని ఎనౌన్సు చేయడం జరిగింది. ప్రైవేట్ ఆవే వుయ్ విల్ గో టు బిల్స్.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట):— అధ్యక్షా, ఎప్పుడయినా అసెంబ్లీ జరిగినప్పుడు ఫస్టు క్వశ్చన్ అవర్ ఉండాలి కదా? స్పీకర్ గారు అన్నిటికి రిప్లయి పంపిస్తాము అన్నారు. వాటిలో కొన్నయినా ఇవ్వాళా రేపూ పోస్టు చేసేపని కదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— క్వశ్చన్ అవర్ ఉందా, లేదా అని స్పీకర్ గారు ఫ్లోర్ లీడర్స్ తో డిస్కస్ చేసారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— ఫ్లోర్ లీడర్స్ తో మాట్లాడలేదు

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):— ఫ్లోర్ లీడర్స్ తో మీటింగు ఎక్స్ టెండు చేయడం గురించి కూడా అడగలేదు. మొన్న సాయంకాలం అడ్ హాక్ గా డిక్లేర్ చేసారు తప్ప. బి.ఏ.సి. కన్వీన్ చేయలేదు. ఫ్లోర్ లీడర్సుని అడగలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— క్వశ్చన్ అవర్ సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— ఫ్లోర్ లీడర్సుతో మాట్లాడలేదు. కనీసం రేపు ప్రొద్దున్నయినా క్వశ్చన్ అవర్ పెడతారా ? లేదా ?

*An asterisk before the name indicates cofirmation by the member

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఈ రోజు బి.ఎ.సి. మీటవుతోంది. దానిలో డిసైడ్ చేస్తారు.

శ్రీ కె. ప్రభాకరరావు:—మొన్న ప్రివిలేజెస్ కమిటీ రిపోర్టులో సంగారెడ్డి ఆర్.డి.ఓ గారికి టూ డేస్ ఇంప్రిజన్‌మెంటు ఇవ్వాలని చెప్పడం జరిగింది. దానిపైన యాక్షన్ ఏమి తీసుకొన్నారు? యాజ్ ఆన్ టుడే ఏమి జరిగింది తెలియలేదు. అప్పుడే మూడు రోజులయిపోయింది. ఇంప్లిమెంటు చేస్తారా, లేదా అన్నది స్టేట్‌మెంటు మీరు ఇస్తే బాగుంటుంది. ఇటీజ్ నాట్ దట్ డిఫికల్టు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— కమీషనర్ ఆఫ్ పోలీస్‌ను పిలిపించి కనుక్కొని మీకు ఇన్‌ఫారమ్ చేస్తాను.

శ్రీ కె. ప్రభాకర రావు:—ఈ రోజు సెషన్ అయ్యేలోగా చెప్పండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—అధ్యక్షా, సెంట్ ఆన్స్ కాలేజీ విషయంలో ఒక హౌసు కమిటీ వేసారు. ఆ హౌసు కమిటీ రిపోర్టు కూడా ఉంది. ఆ హౌసు కమిటీ ఫైనల్ రిపోర్టు కొరకు ఒక డేట్ ఎప్పుడు అనేది ఫిక్స్ చేసారు. కాని దానిని అడ్వాన్స్ చేస్తూ మళ్లీ టెలిగ్రాం ఇచ్చారు. హేస్టీ రిపోర్టు తయారు చేసారు. దానికి నేను అటెండు కాలేకపోయాను. వెంటనే వచ్చిన తరువాత డేట్ ఎందుకు అడ్వాన్స్ చేయబడింది, దానివల్ల మేము అటెండు కాలేకపోయిన కారణాలూ, ఎందువల్ల మా అభిప్రాయం చెప్పలేకపోయాము అన్నది డిసెంట్ రైటు చేసి స్పీకర్ గారికి ఇచ్చాము. సెక్రటరీ గారికి ఇచ్చాను. స్పీకర్ గారింటికి కూడా నేను ఆ రోజు అంతా తిరిగాను. నా డిసెంట్ లేకుండానే ఆ రిపోర్టు చేసారు. ఒక మెంబర్ని హ్యూమిలియేట్ చేసినట్లుగా, బైపాస్ చేసినట్లుగా ఉంటుంది. కాబట్టి దయచేసి ఏదయితే రిపోర్టు ఇచ్చారో దానిని విత్‌డ్రా చేసుకొని నేను ఇచ్చిన డిసెంట్‌ను ఒక అనెక్జర్‌గా పెట్టి మళ్ళీ రిపోర్టు సర్క్యులేట్ చేయాలని కోరుతున్నాను. ఇఫ్ యూ పరూజ్ ది రికార్డ్స్ ఇది డెలిబరేట్‌గా చేసినట్లుగా కనిపిస్తున్నది. నేను నా డిసెంట్ ఇచ్చాను. టెలిగ్రామ్ ఇచ్చారు. అప్పుడు నేను ఎక్జిక్యూటివ్ కమిటీ మీటింగులో ఉన్నాను, నా డిసెంట్ ఇచ్చాను. రిసీవ్ అయిందా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—మీ డిసెంట్ ఇన్ టైం రాలేదని స్పీకర్ గారు అన్నారు.

Sri Ch. Vidyasagara Rao:—When the date was fixed for hearing, I was not there. Before the Speaker could accept the repost I Submitted a dissent note to him. I went to the Secretary's house. I ran helter skelter to see that my dissent note is included in the report. I am subjected to himiliation. What is it ? why it was advanced? That was a hasty decision,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— స్పీకర్ గారు వస్తారు. మీకు చెబుతారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్):—అధ్యక్షా, ........

Sri Ch. Vidyasagara Rao:— Mr. Samarasimha Reddy is not supposed to direct the Speaker.

(Interruptions)

నా బాధ ఏమిటి అంటే ఒక్కటే సారి అడ్వాన్స్ అయింది. ఎప్పుడూ ఆ విధంగా జరగ లేదు. డెలిబరేట్ గా, నేను లేని సమయంలో, రిపోర్టు ఫైనలైజ్ చేసే విధంగా, కనీసం నా డిసెంటు కూడా కట్టడానికి లేకుండా చేశారు. It may be too much for him. It is a mather of prestige for me that my dissent note does not find place in the report. What is It? My request is, you give the ruling immediately.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు చాంబర్ లోకి రండి చెబుతాను. నేను ఇంతకు ముందే చెప్పాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— నేను కూడా ఆ కమిటీ మెంబర్ ని.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్):— కమిటి గడువు ముగిసే లోపల మీటింగు పెట్టాలని దాని పైన మీటింగు పెడితే సకాలంలో సభ్యుడు హాజరు కాకపోగా హ్యూమిలియేట్ చేసారని చెప్పడం ఎంతవరకూ సబబుగా ఉంటుంది? కమిటీ కూర్చున్న రోజు రాలేదు. రాకుండా హ్యూమిలియేట్ చేసారని చెప్పడంలో అర్థం ఏమిటి? నాకు అర్థం కావడం లేదు.

( ఇంటరప్షన్స్ )

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:— నా రిక్వెస్టు ఏమంటే, నేను డిసెంటు ఇచ్చాను, అది యాక్సెప్ట్ అయిందా, లేదా ఏమిటి అనేది నాకు కావాలి. గౌరవ రాఘవరెడ్డి గారు చెబుతున్నారు, నేను కమిటీ వారిని తప్పు పట్టడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీకు చెప్పాను. మీరు ఇచ్చిన డిసెంట్ ఇన్ టైం రాలేదని స్పీకర్ గారు తోసిపుచ్చారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— నా లెటరు వారి వద్ద ఆఫీసులో ఉంచుకొని మీరు ఒక రిపోర్టు ఇస్తే ఏమన్నట్లు? తమరిని నేను దానికి ఏమి అనుకో వాలి? డేట్ అడ్వాన్స్ చేసారు. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. ఎక్జిక్యూటివ్ కమిటి మీటింగుకు వెళ్ళి వచ్చిన తరువాత టెలిగ్రాము ద్వారా డేట్ అడ్వాన్స్ చేసినట్లు చూసాను. వచ్చిన వెంటనే నా డిసెంట్ నోట్ ఇచ్చాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నేను చెబుతాను కూర్చోండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:— స్పెసిఫిక్‌గా మీరు రూలింగు ఇవ్వండి. నా డిసెంటు మీ దగ్గర ఉంది. నా డిసెంటు ఏమిటి అన్నది పాయింటు టు పాయింటు క్లియర్‌గా వ్రాసాను. ఏ విధంగా నాకు అవకాశం ఇవ్వలేదూ అన్నది కూడా వ్రాసాను. దానికి అనుగుణంగా మీరు రూలింగు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇప్పుడు నేను చెప్పాను. మీరు చాంబర్‌కి రండి. స్పీకర్‌గారు వస్తారు. వారు చెప్పిందేమంటే విథిన్ టైం డిసెంటు రాలేదు. కాబట్టి స్పీకర్‌గారు అలా చేసారు. చాంబర్‌కి వచ్చినట్లయితే వుయ్ విల్ డిస్కస్ అండ్ ఫైనలైజ్ ఇట్.

9–10 ఉ. డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:— నిన్న గాక మొన్న స్పీకర్‌గారి దృష్టికి తీసుకవచ్చాను. కడప, కర్నూలు, అనంతపూర్, చిత్తూర్ జిల్లాలలోను అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలోను దాదాపు వర్షాభావ పరిస్థితుల వలన కరువు పరిస్థితులు నెలకొన్నవి. దాని మీద డిస్కషన్ జరగాలి. అలాగే ఆ ప్రాంతాల్లో జీవనాధారమైన, అత్యంత ప్రాణప్రదమైన శ్రీశైలం ప్రాజెక్టు కుడి కాలువ అలైన్‌మెంట్ మార్చిన దాని వలన ఆ ప్రాంతానికి చాలా అన్యాయం జరగబోతున్నదని 304 క్రింద నోటీస్ యివ్వడం జరిగింది. శాసన సభ ముగుస్తున్నది కాబట్టి రిప్లయ్ ఇస్తామన్నారు. ఎలాగు రెండు రోజులు శాసన సభను పొడిగిస్తున్నాము కాబట్టి ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్యను చర్చించుకొనుటకు ఈ రోజయినా ఒక గంట సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఒక ప్రాంతానికి, కోటి మంది ప్రజానీకానికి సంబంధించిన సమస్య. కేవలం బిల్స్ ఎంత ప్రధానమో అదే విధంగా ఈ రాష్ట్రంలో ఒక ప్రాంతం అన్యాయం అయిపోయి చాలా ఇబ్బందులకు గురి అయ్యే సమయంలో ఆ సమస్యను మన శాసన సభలో చర్చించుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అందుకొరకు ఒక గంట సమయాన్ని కేటాయించాలని కోరుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మైసూరారెడ్డిగారూ ఇవాళ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ వున్నది. మీ ఫ్లోర్ లీడర్‌తో చెప్పి మూవ్ చేయండి. డిస్కషన్‌కు ఏదో ఒక రోజు ఫిక్స్ చేసుకొందాము.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:— ఇంక రెండు రోజులే వున్నది గదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఈ రోజు బిల్స్ తీసుకుందాము. అందరు ఒకే సారి లేచి డిఫరెంట్ ఇష్యూల మీద మూవ్ చెస్తామని అంటే అది సబబు కాదు.

## ప్రభుత్వ బిల్లు

1989 సం. ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. వు 33 నెం. ఎల్ ఎ. బిల్లు)

Minister for Education (Smt. Y. Sita Devi):— Sir, I beg to move:

"That the Andhra Pradesh Institute of Prefessional Studies Bill, 1989" be taken into consideration

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీమతి వై. సీతాదేవి:—ఇప్పుడు ముఖ్యంగా మన రాష్ట్రంలో వృత్తి విద్యకు ప్రత్యేకమైన స్థానం ఏర్పాటు చేయాలి. చాలా చోట్ల హయ్యర్ ఎడ్యుకేషన్ నీడ్స్ రోజు, రోజుకు పెరిగిపోతున్నందువల్ల ఇక్కడున్న విద్యార్థులు అందరు ఇతర రాష్ట్రాలకు వెళి చాలా డబ్బు వెచ్చించి చదువుకోవడం జరుగుతున్నది. చాలా చోట్ల అనేక మంది విద్యార్థులు వృత్తి విద్యా సౌకర్యాలు లేకుండా పోవడం వల్ల అనుకొన్న విధంగా హైయర్ ఎడ్యుకేషన్‌కు వెళ్లడానికి అవకాశం కలుగక మామూలు స్థానిక విద్యతోనే సరిపెట్టుకోవలసి వస్తోంది. ఎవరికయితే ఆప్టిట్యూడ్ ఎడ్యుకేషన్ మీద ఇంటరెస్ట్ వుందో వాళ్లందరు కూడా ఇతర రాష్ట్రాలకు వెళి చాలా డబ్బు వెచ్చించి చదవుకోవలసిన స్థితి ఏర్పడింది. అక్కడ కూడా వారికి స్థానికంగా సీట్లు లభ్యం కాకపోవడం వల్ల అనేక విధాలుగా బాధ పడడం జరుగుతోంది. అదే విధంగా యివాళ ప్రభుత్వపరంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ అంటే సెల్ఫ్ ఫైనాన్సింగ్‌లో మనం ఒక గవర్నమెంట్ కంట్రోల్ ప్రయివేట్ ఇనిషియేటివ్ అండ్ పార్టిసిపేషన్‌తో ప్రజలను అందరిని కూడా ఇన్‌వాల్‌మెంట్ చేసుకొని ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇందులో ప్రత్యేకంగా— Students who are willing to share a major cost of their education are enrolled. In the same manner, competent and committed teacher will be living in the capus. Not only that, the students will have an opportunity to work in their institute. అంటే వారు రోజువారి అయ్యే ఖర్చు అంతా కూడా వారు పని చేయడం వల్ల ఆ ఖర్చులు కవర్ అవుతూ, పూరికనే ఎడ్యుకేషన్ కాస్ట్ వరకే పరిమితం అవుతూ వారు చదువుకోడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. ఇందులో ముఖ్యంగా మూడు ఫాకల్టీస్ ముందు ప్రవేశ పెట్టడం జరుగుతోంది. అది (1) ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, (2) స్కూల్ ఆఫ్ మెడిసిన్ అండ్ (3) స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్. ఇందులో స్కూల్ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ ముందుగా ఏర్పాటు చేయడానికి కొంచెము సెల్ఫ్ ఫైనాన్స్ చూసుకోవలసిన అవసరం వున్నది. కాబట్టి దానికి సరైన వర్క్ అవుట్ చేయడం జరుగుతోంది. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ స్టడీస్ చాలా ముఖ్యమని మనం అనుకొంటున్నామో అది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లైన్స్‌లో వర్క్ అవుట్ చేసి స్థాపించాలి. దాని కొరత చాలా వుందని

మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా విద్యార్థులు ఎవరయితే గుడ్ జాబ్ అపర్చునిటీ ఇందులో It will be a mixture of all sorts of people. అంటే బీద వారికి కూడా కాలాలనుకొంటున్నారో వాళ్ళందరికి కూడ ఎం.బి.ఎ., మరియు ఆదర్ ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ స్టడీస్ చదువుకోవానికి అవకాశం కల్పించడానికి స్కూల్ అఫ్ మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇందులో అవకాశం కల్పించబడుతుంది. డబ్బు వున్న వారికే గాకుండా మిడిల్ క్లాస్ వారికే గాకుండా వారికి, వీరికి కూడా లోన్స్ ద్వారా, సబ్సిడీ ద్వారా చదువుకొనే అవకాశం ఈ ఇన్‌స్టిట్యూట్‌లో కల్పించబడుతుందని మనవిచేస్తున్నాను. కాబట్టి ఇందులో మెయిన్‌గా ఒక ఆప్టిట్యూడ్ టెస్ట్ పెట్టి దాని ద్వారా పిల్లల ఉత్సాహాన్ని బట్టి హైయ్యర్ ఎడ్యుకేషన్ వారికి ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. ఇందులో ప్రత్యేకంగా ఎక్స్‌టెన్షన్ కోర్సు అంటే ఫీల్డ్ వర్కు కూడా వుంటుంది. ఈ ఫీల్డ్ వర్కు ద్వారా వారు చేసే కార్యక్రమం వారు చదువుకొన్న చదువుకు రిలేటింగ్‌గా ఉపయోగపడి, భవిష్యత్‌లో వారికి అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా Governing Council will be constituted with the representatives of the Government. Universities, Industries, parents, eminent educationists- For this the V. C. would be the chief executive of the Institute. అందులో ఇప్పుడు డిఫరెంట్ ఇన్‌స్టిట్యూట్ పెడుతున్నాము కాబట్టి డిఫరెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌కు అన్ని కార్యక్రమాలు చూడడానికి ఒక డైరెక్టర్ వుంటారు. అదే విధంగా Executive Council, Academic Council, Boards of Studids, Finance Committee, Planning and Monitoring Boards. They will come under the administrative purpose. ఇందులో ప్రత్యేకంగా ప్రొవోస్టు పెట్టడం జరిగింది. ప్రొవోస్టు అంటే రిజిస్ట్రార్‌కు సంబంధించినది మాత్రమే కాని ప్రొవోస్టు అనేది రిజిస్ట్రార్‌కు ఈక్వలెంట్ కాదు. Provost is a Member-Secretary. ప్రత్యేకంగా అకడమిక్ కరికులమ్ మీద కూడా పార్టిసిపేషన్ వుండి టవర్ ఆఫ్ ఇంప్రూవ్‌మెంట్ ఎడ్యుకేషన్ వైజ్ చూసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Sri MD. Jani :—What is the fate of medical and engineering uuiversity.

శ్రీమతి వై. సితాదేవి:—ఇందులో ప్రత్యేకంగా గవర్నింగ్ కౌన్సిల్‌లో

1) Chancellor is the Chief Minister
2) Vice-Chancellor of the Institute, Ex-officio
3) Chairman, State Council of Higher Education
4) Secretary to Government, Education Department
5) Secretary to Government. Finance and Planning

6) Secretary to Government, Health, Medical.
7) Nominee of the University Grants Commission
8) Nominee of All India Council of Technical Education
9) Nominee of the Indian Medical Association
10) Vice-Chancellor. University of Health Sciences. A.P.
11) Vice-Chancellor Jawaharlal Nehru Technological University
12) Director Nizam's Institute of Medical Sciences
13) Three eminent persons to be nominated by the Government and one will be an expert in management
14) Three representatives of the parents to be nominated by the Government.
15) One eminent educationist.
16) Provost will be the member-secretary for the Governing Council.

In the same manner, Executive Courcil, Academic Council, the. Finance Committee the Planning and oniitoring Board were constituted దీని పర్యవేక్షత ఏమిటంటే ఇక్కడ పిల్లలు ఉద్యోగము చేసుకుంటూనే వృత్తి విద్య చేసుకుంటూనే వారు విద్య నేర్చుకోవడం జరుగుతుంది. అలాగే హయ్యర్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్‌కు అవకాశం కల్పించబడుతుంది. అది ప్రత్యేకంగా సెల్ఫ్ ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూట్‌గా వుంటుంది. ప్రస్తుతం ఒక కోటి రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది. మిగతాది అంతా కూడా అందరు కలిసి అన్ని విధాలుగా కూడా ఈ ఇండస్ట్రియలిస్ట్ వారి పార్టిసిపేషన్‌తో దీనిని ఒక Well developed institnte on the lines of Ahmadabad institute. లాగా చేయాలని మా ముఖ్య ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, 39 క్లాజులతో ప్రవేశపెట్టినటువంటి యీ బిల్లు ఏదైతే వుందో — 23 ఆబ్జెక్ట్సుగల బిల్లును - చదివితే అర్థం అవుతుంది. ఆబ్జెక్ట్సు, క్లాజులు, క్లాజువారీగా ఎగ్జామిన్ చేస్తే this synchronisation of the clauses as well as objectives will lead to irresistable conclusion that this Bill is intended to protect the vested interests of rich men అని మనవి చేయకతప్పదు. ఈనాడు మన రాష్ట్రములో ఎన్నో యూనివర్శిటీలు వున్నవి. వాటి అన్నింటిలో వృత్తి విద్యా శిక్షణను గరపుతున్నారు. అవి గాక ప్రత్యేకంగా యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషను అని ఒకటి తెచ్చారు; ఇవి అన్ని వుండగా యీనాడు ఎన్.ఆర్.ఐ. ద్వారా యిచ్చిన రిపోర్టును దృష్టిలో వుంచుకుంటూ, the State Government

has decided to set up the Institute of Professional Studies. ప్రవేశ పెట్టినటువంటి బిల్లులో వున్న క్లాజులు, they are not clear. We have to discuss this Bill in detail Clause-wise.

In ths preamble, it is stated : "Where as, there is need to encourage the growth of self-supporting institution in the ffeld of professional education;" It was also stated to confer thereon the status of a deemed university. డీమ్డ్ యూనివర్శిటీ అన్నప్పుడు ఏమి చేయాలి, స్పెషలైజ్డ్ యూనివర్శిటీ ఏమి పని చేయాలనే విషయం దృష్టిలో వుంచుకుంటే, మంత్రిగారు సెల్ఫ్ ఫైనాన్సియింగ్ ఇనిస్టిట్యూషను అన్నారు. That means only the rich men will have vested interests in this Institution. Common man, any ordinary class of persons cannot afford to spend money and get education in this Institution. దీనిలో వృత్తి చేసుకుంటూ నేర్చుకోవచ్చని మంత్రిగారు చెబుతున్నారు. అంటే రిచ్ మ్యాన్‌కు సంబంధించి దీనిలో వుంటూ సంపాదించుకుంటూ చదువుకోవాలనే వుద్దేశము. బీద వారికి చేస్తున్నామంటే అర్థం అవుతుంది. It is stated as follows in the Short Title : "And Where as, the Institute shall be designed as a training institution to the studentc in their respective disciplines of pro fessional education to work and study with a motive of earning while learning aud learning by doing and inculcate in them a sense of self-discipline and self reliance;"

Here, we find some difference in the Clauses and the Objects ఒక ముఖ్యమైన క్లాజు వుంది. మంత్రిగారు చెబుతున్న ఆబ్జెక్ట్సుకు క్లాజులకు పొంతన లేకుండా పోతుంది. I will explain in detail about all the important clauses in this Bill. Let us go Clanse by Clause. అని మనవి చేస్తున్నాను. క్లాజువైజుగా ఒకసారి చూడండి-క్లాజు 11, క్లాజు 20, 21, క్లాజు Apart from other clauses, these 5 clauses are very important,

I will read out Clause 9.—"There shall be a Governing Council consisting of the following members, namely:—(1) the Chancellor who shall be Chairman; (2) the Vice-Chancellor of the Institute Ex-Officio; (3) the Chairman of the State Council of Higher Education; (4) the Secretary to Government, Education Department; (5) the Secretary to Government, Finance and Planning (Finance Wing); (6) the Secretary to Government Health Medical and Family Welfare; (7) a nominee of the University Grants Commission; (8) a nominee of All India Council of Technical Education ; (9) a nominee of the Indian Medical Association; (10) the Vice-Chancellor

University of Health Science, Andhra Pradesh (11) The Vice-Chancellor, Jawaharlal Nehru Technological University (12) Director, Nizam's Institute of Medical Sciences . . ." And "16 The Provost of the Institute who shall be the Member-Secretary." క్లాజు 9 క్రింద గవర్నింగ్ కౌన్సిల్ గురించి వ్రాశారు. క్లాజు 11 క్రింద ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, క్లాజు 20 క్రింద ఎకాడమిక్ కౌన్సిల్, క్లాజు 21 క్రింద సెలక్షన్ కమిటీ, క్లాజు 22 క్రింద ఫైనాన్స్ కమిటీ అన్నారు. ఈ క్లాజులన్నింటి కంటే ముఖ్యంగా క్లాజు 8 చూస్తే, "The Chief Minister of Andhra Pradesh shall be the Chancellor of the Institute." అన్నారు. చీఫ్ మినిస్టరు గారు ఉదయం నుండి సాయంత్రం వరకు హాస్పిటల్‌కు చీటీలు వ్రాయడం, ఏవరికి ఆపరేషను చేయాలని చెప్పడం అంటే రాష్ట్రములో శాంతిభద్రతలు చూస్తారా, రాష్ట్ర వ్యవస్థను నడుపుతారా, ఆ పని చూస్తారా? ఆనాదిగా వస్తున్నటువంటిది-గవర్నరు గారిని ప్రతి యునివర్సిటీకు ఛాన్సలర్‌గా వేస్తూ వుంటే, యీ యినిస్టిట్యూట్‌కు తానే ఛాన్సలర్ కావాలనే వుద్దేశముతో చేయడం తప్ప మరేమిటి? దీని భావమేమి తిరుమలేశ. ఒక పక్క శాసనసభలో యింపార్టెంట్ బిజినెస్ ట్రాన్సాక్ట్ చేసేప్పుడు యిక్కడికి రావడానికి ముఖ్యమంత్రి గారికి టైము దొరకడం లేదు అటువంటప్పుడు దీనికి ఛాన్సలర్‌గా వుండడానికి టైము ఎక్కడ వుంది? క్లాజులు 6, 7 లో నేను చెప్పినటువంటి కౌన్సిల్స్, కమిటీస్‌తో పాటు అథారిటీస్ ఆఫ్ ది యినిస్టిట్యూట్, ఆఫీసర్స్ ఆఫ్ ది ఇనిస్టిట్యూట్ అని చూపించారు క్లాజు 7 లో ప్రొవోస్ట్ అని చూపించారు. "7 The following shall be the officers of the institute, namely: (a) the Chancellor, (b) the Vice-Chancellor; (c) the Directors; (d) the Provost; (e) the Finance Officer; and (f) such other persons as may be prescribed to be officers of the institute క్లాజు 9లో నేను మనవి చేసినట్లు There are 20 Governing Council Members.

As per my opin'on that only the rich men could get the entry into this Institution. This institution is not for others. You may pass the bill with majority, that is a different thing. ఎందుకంటే మెజారిటీ వుంది, మా మెజారిటీతో సభ్యులు అర్థం చేసుకున్నా, చేసుకోలేక పోయినా బిల్లు పాసు చేసుకుంటామనే ధోరణితో యీ సెషనులో ప్రవర్తిస్తున్నారు. గవర్నింగ్ కౌన్సిల్‌లో 20 మంది మెంబర్సును చూపించారు. ఆ 20 మెంబర్సులో —

(1) "The Chancellor who shall be Chairman" అన్నారు. ఛాన్సలర్ అంటే ముఖ్యమంత్రిగారు.

(2) the Vice-Chancellor of the Institute Ex-Officio ;

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 38 నెం. ఎల్.ఎ. బిల్లు).

The Vice-Chancellor of the Institute is again nominated by the Chairman.

(3) the Chairman of the State Council of Higher Education. He will be selected by the Chairman.

(4), (5) and (6)...... అనే పరిస్థితి కనిపిస్తున్నది.

(4) The Secretary to Govt., Education Dept.,

(5) the Secretary to Govt., Finance and Planning (Finance Wing) ;

(6) the Secretary to Government, Health, Medical and Family Welfare :

యింత మందిలో—

(7) a nominee of the University Grants Commisssion :

Here, this Member is the Independent Member.

(8) a nominee of the All India Council of Technical Education;

(9) a nominee of the Indian Medical Association ;

(10) the Vice-Chancellor, University of Health Sciences, Andhra Pradesh ;

(11) The Vice Chancellor, Jawaharlal Nehru Technological University :

(12) Director, Nizam's Institute of Medical Sciences ;

(13) Three eminent persons to be nominated by the Government representing Industries, Medical and Engineering, Management and related professions or whom one shall be an expert in Management.

(14) three representatives of the parents to be nominated by the Government.

(15) One eminent educationist nominated by the Government ; and

(16) The Provost of the Institute who shall be the Member-Secretary." మొత్తంగా చూస్తే సభ్యుల సంఖ్య 20 వరకు వస్తుంది. I stand corrected by the Education Minister as far as the Number is concerned. ఫిగరు విషయంలో— నాకు వచ్చిన లెక్క ప్రకారము 20

గవర్నింగు కౌన్సిలును కానిస్టిట్యూట్ చేసినప్పుడు టోటల్ అటానమస్ ఇనిస్టిట్యూషన్‌గా పంక్షన్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వ చెప్పుచేతలలో నడిచే యినిస్టిట్యూట్‌ను క్రియేటు చేస్తున్నారు తప్ప టానమస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌గా కాదు: యూనివర్సిటీలు ఏ విధంగా ఎటానమస్‌గా ఫంక్షన్ చేస్తూ చక్కటి విద్యా సౌకర్యాలు కల్పిస్తూ నిర్వహించబడుతున్నాయో ఆ విధంగా గాకుండా యిక్కడ గవర్నింగ్ కౌన్సిల్ పద్ధతిని విస్తరించి యీ యినిస్టిట్యూషన్ చేస్తున్నారన్నప్పుడు, ఈ యినిస్టిట్యూషన్‌కు ఏ యూనివర్శిటి క్రింద ఎఫిలియేషను వస్తుంది ఆ యూనివర్శిటి క్రింద వున్న కాలేజీలు ఏమైపోతాయి ? మిగతా ఎడ్యుకేషనల్ యినిస్టిట్యూషన్సుకు వున్నట్లు దీనికి డబ్బు లేదు. ఏదో కోటి రూపాయలు సీడ్ కేపిటల్ యిస్తున్నామని చెప్పారు. కోటి రూపాయలతో ఆబ్జెక్ట్సును సాధించగలరా అంటే సెల్ఫ్ ఫైనాన్సింగ్ యినిస్టిట్యూషను అన్నారు సెల్ఫ్ ఫైనాన్సింగ్ యినిస్టిట్యూషన్ అంటే డొనేషన్ల కార్యక్రమం తప్ప మరేమిటి ? విద్యను అమ్ముకుంటున్నారన్నారు ఆ రోజు ఈరోజు మీరు ఏమి చేస్తున్నారు. ఏమి తీసుకువచ్చారు? దాని పరిణామం ఎక్కడికి పోతుందంటే only rich people can get entry into this Institution. As I have stated earlier, you are protecting the vested interests of the rich men in a jealous manner. యినిస్టిట్యూషన్ జలసీ తీసుకువస్తున్నారు. అది మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఫంక్షన్సు ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ క్లాజు 10 లో చూడండి. సబ్ క్లాజు (ఎఫ్) లో చెప్పింది చూడండి. పేజి 10 లో – క్లాజు 10 సబ్ క్లాజు ఎఫ్) లో "(f) manage and regulate the finances, accounts, investments, property business and all other administrative affairs of the institute and for that purpose appoint such agent as it may think fit; అని పెట్టారు మళ్ళీ యీ ఏజంటు ఎవరు మధ్యలో? దానిగురించి మంత్రిగారు ఎక్స్‌ప్లైన్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. Who is this Agent? Who is this Mr. X? ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వైస్ ఛాన్సలర్ యీజ్ ది చైర్మన్ అన్నారు. టోటల్‌గా 11 మెంబర్సును పెట్టారు. క్లాజు 11 క్రింద– అయితే ఆ క్లాజు 11 లోని (5) ను చూడండి. డైరెక్టర్సు ఆఫ్ ది స్కూల్స్ అన్నారు. Is he Director of School Education? How many Directors are there ?

( Interruptions )

Smt. Y. Seetha Devi:— Director of School means Director of School Studies. It is not Director of Higher Education. In the Institute. there are different schools of studies and there are Directors for such schools of studies. For this, I have given the necessary clarification.

9-30 గం. ఉదయం

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— మీకు నేను మొదటే మనవి చేశాను. ఈ 39 క్లాజులలో — చాలా క్లాజులలో ఒక దానికి ఒకటి పొంతన కుదరడం లేదండీ. అటువంటప్పుడు ఈ స్కూల్సు అనే డెఫినిషను క్లాజులో ఎక్కడైనా మీరు స్కూల్సు విషయం ఏమైనా చెప్పారా, చెప్పండి. అది లేదన్నప్పుడు డైరెక్టర్ ఆఫ్ స్కూల్సు అంటే ఓన్లీ డైరెక్టర్ ఆఫ్ స్కూల్సు ఎడ్యుకేషను ఉంటాడు అనుకుంటాను.

Clause 12 deals with powers of the Executive Council.

Then, Clause 13 deals with meetings of Governing Council. The Clause reads like this :

"13. (1) The Governing Council shall meet atleast twice in an academic year.

(2) The Chancellor may convene a meeting of the Governing Council as and when necessary.

(3) An emergency meeting of the Governing Council may be convened by the Chancellor on the request of the Vice-Chancellor or on requisition signed by not less than eight members of the Governing Council and in such manner as may be prescribed by the Regulations.

(4) The Chancellor or in his absence, the Vice-Chancellor shall preside over the meetings of the Governing Council.

Then, Clause 14 deals with meeting of the Executive Council.

"14. The Executive Council shall meet atleast once in two months. An emergency meeting of the Executive Council may be convened by the Vice-Chancellor In such manner as may be prescribed by the regulations."

What is the purpose of the meeting ? Entire powers are centralised with the Governing Council. That is so, why is this meeting ? Nobody knows it.

Then, coming to Clause 17, it reads like this.

"17. (1) There shall be a Vice-Chancellor of the Institute who shall be appointed by the Chancellor from out of the panel of names recommended by a Committee consisting of ?

(a) a nominee of the Government ;

(b) a nominee of the Governing Council of the Institute ;

(c) a nominee of State Council of higher education ;

All these three nominees are the names nominated by the Chancellor i.e.. the Chief Minister Then, "(2) The Committee shall forward to the Government the panel of names together with a concise statement showing the academic qualifications and other distinctions of each of the persons included in such panel but shall not indicate any order of preference."

Instead of all this, you can have only one Clause, i.e. "The Chancellor nominates the concerned person." or whoever was being nominated by the Chancellor". You can have a Clause authorising the Chancellor to nominate his choicest person............ అని ఒక క్లాజు పెట్టుకోరాదా? ఎందుకు ఇదంతా ముసుగులో గుద్దులాట? ఈ పద్ధతులలో మనం ఆశించినది ఏమీ సాధించలేము. ఇది ప్రజలను మోసం చేసే విధానం. అనవసరంగా క్రియేషన్ ఆఫ్ లిటిగేషను అని సవినయంగా మనవి చేయక తప్పదు.

Then, "(3) Subject to the provisions of sub-section (4), the Vice-Chancellor shall hold office for a term of three years from the date of the appointment and shall be eligible or reappointment to that office for another term of three years only, provided that no person shall hold the office of the Vice-Chancellor beyond the age of sixty five years."

Then, you see sub-clause (4), which reads like this:

"(5) The Vice-Chancellor shall not be removed from his office except by any order of the Chancellor passed on the ground of wilful omission or refusal to carry out the provisions of this Act or abuse of the powers vested in him and after due enquiry by such person who is or has been a judge of a High Court or the Supreme Court as may be appointed by the Chancellor in which the Vice-Chancellor shall have an opportunity of making his representation against such removal."

Here, Chancellor is made the Supreme of the Act. On the ground of wilful omission or refusal to carry out the provisions of this Act the Chancellor can pass an order for his removal. Even to give his representation against his removal, the person who is or has been Judge of a High Court or the Supreme Court is again appointed by the Chancellor. Therefore, this is the ultimate decision of Chancellor that will stand. The Chancellor is the Supreme. Even the Judge has to dance to the tunes of the Chancellor as per this sub-clause appointed by the Chancellor.

Coming to the conditions of the service of the Vice-Chancellor there is one sub-clause (7), which reads like this ; "(7) The conditions of serv ce of the Vice Chancellor including salary, allowances, leave, pension and provident fund, admissible to him shall be such as may be prescribed by Governing council and until so prescribed shall be determined by the Government-" Why you want to regulate the powers. Let the conditions of service be un form with the other Vice-Chancellors. Let this Clause be once ogain considered in detail.

Then, I shall read out Clause 18.

"18 (1) The Vice-Chancellor shall be the Chief Executive and Academic Officer of the Institute. He shall preside over the meetings of the Executive Council, Academic Council, Finance Committee and Planning and Monitoring Board.

(2) Without prejudice to the generality of the provisions contained in sub-section (1), the Vice-Chancellor shall

(a) exercise general supervision and control over the affairs of the Institute and its affiliates ;

(b) ensure implementation of the decision of the authorities of the Institute ;

(c) be responsible for imparting of instructions and maintenance of discipline in the Institute." He cannot function effectively with all these conditions. It becomes an autoromus body.
9-40 గం. ఉదయం అని కూడా నేను మనవి చేస్తున్నాను. ఎకాడమిక్ కౌన్సిల్ పవర్స్ విషయంలో చూసినప్పుడు క్లాజు 28 క్రింద డైరక్షన్స్ బై ది గవర్నమెంట్ అని చెప్పారు. అట్లాగే

Clauses 33 and 34 bear a lot of significance.

"33, (1) In the discharge of its functions under this Act, the Institute shall be guided by such directions on questions of policy relating to State purposes or in case of any emergency as may be given to it by the Government.,' The Chief Minister is the Chancellor of the Institute. Then what is the purpose of directions by the Government ? 33 (2) If any dispute arises between the Government and the Institute as to whether the question or is not a question of policy relating to the State purposes or whether an emergency has arises the decision of the Government there shall on be final."

మళ్లీ అక్కడ ప్రభుత్వ ఇంటర్‌వెన్షన్—చీమ కదలినా, చీమ కుట్టినా ప్రభుత్వమే. అంటే ఏ రకంగా మీరు ఈ ఇన్‌స్టిట్యూషన్‌ను నడుపుతారు? అని అడుగుతున్నాను.

34. If any question arises whether any person has been duly appointed as, or is entitled to be a member of the Governing Council, Executive Council or any authority or other body of the Institute or whether any decision of the Governing Council, Executive Council or any authority or other body of the Institute is in conformity with this Act or the rules or regulations made thereunder, the matter shall be referred to the Chancellor and the decision of the Chancellor thereon shall be final."

ఏ పరిస్థితులలో అయినా తాను ఎలా ఆడాలనుకుంటే అలా ఆడుతాడు— ఏది పాడాలనుకుంటే అది పాడుతాడు. He is the supreme of the Institute and the total Institute is within his grip. కనుక ఈ విషయంలో రీథింకింగ్ చేయవలసిన అవసరం ఉంది. Giving unfettered powers to the Chancellor is not correct సుమోటోగా ఇచ్చినవన్నీ చాలక—ఆయనకు అర్ధరాత్రి కలలో వచ్చినట్లుగా ఏదిపడితే అవోక్షను తీసుకునేందుకు అవకాశం ఉండటం సరైనది కాదు—మనకు అర్ధరాత్రి కలల్లో నిర్ణయాలు తీసుకోవడం అలవాటైపోయింది. In the Second proviso to Clause 34 "Provided further that the Chancellor may in exceptional circumstances act suo-moto to entertain reference after the expiry of the period mentioned in the preceding proviso." దీని అర్థం ఏమిటని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఇటువంటి పద్ధతిలో బిల్లు తయారు చేసినప్పుడు—

Such a Bill definitely requires many academicians in the State the discuss and think about the Bill and give their valuable suggestion. It is better that this Bill may be referred to a Select Committee so that it can call for intellectuals and academicians to give their valuable opinion. It is a pocket organisation and it is for the rich people. It is absolutely necessary, bring it, but bring it after referring it to a Select Committee so that it can take the valuable suggestions of the intellectuals and academicians in the State.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం ఇదివరకు తెలుగుదేశం ప్రారంభంలో ప్రకటించిన విధానాలకు విరుద్ధంగా ఈ బిలు తీసుకువచ్చింది. 'కేపిటేషన్ ఫీజ్ వసూలు చేయము', 'విద్యను అమ్ముకోడానికి అవకాశం ఇవ్వము' అని ఇప్పుడు విద్యను అమ్ముకునే విధంగా, కేపిటేషన్ ఫీజు ఏదో రకంగా వసూలు చేసుకునే విధంగా, ప్రజాధనం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, ఎన్నో ఎకరాల భూమి ఇచ్చి, ఒక శాతం మందికి మాత్రమే. అదీ ధనం ఉన్న వారికి మాత్రమే ఉపయోగపడుతుంది — అలాంటి సంస్థను ప్రారంభిస్తున్నారు ఈ బిల్లు ద్వారా. 'ఎర్నింగ్ వైల్ లెర్నింగ్' అని చెప్పారు — ఎర్నింగ్ ఎక్కడ నుంచి వస్తుందో చెప్పండి ? లెర్నింగ్‌కు కూడా కావలసిన — వైద్య విద్య అని చెప్పారు —

వారికి ఆస్పత్రి ఎక్కడ నుంచి వస్తుంది చెప్పండి ? ఇంజనీరింగ్ కాలేజి అనంటే ఆ విద్యార్థులకు పరిశ్రమలు ఎక్కడ నుంచి వస్తాయి చెప్పండి ? యు. జి. సి. గుర్తింపు, పర్మిషన్ కూడా కావాలి కదా, అది లేకపోతే ఈ డిగ్రీ చెల్లుతుందా? కేంద్ర బోర్డు వారు గుర్తించకుండా మీరు ఇంజనీరింగ్ డిగ్రీలు ఇవ్వగలరా ? ఆ ప్రశ్నలకు జవాబులు లేవు. ఆ విషయాలన్నీ చెప్పకుండా అదరా బాదరాగా ఈ బిల్లు తేవడం చాలా అసమంజసంగా ఉంది. భారత దేశంలో ఇటువంటిది ఎక్కడైనా ఉందా చెప్పండి — ఉంటే ఆ సంస్థ మాదిరిగా దీన్ని తెస్తున్నామని చెప్పండి, అర్థం చేసుకొంటాము. 'ప్రొవోస్టు' అని ఒక పదవి పెట్టారు అంటే రిజిస్ట్రారు లాగా అన్న మాట — రిజిస్ట్రారు అంటే ఏంపోయింది? అమెరికా నుంచి తెచ్చారు ఆ పదం — అంటే మనకు అమెరికా ఆదర్శం అయిపోయింది అన్న మాట. రిజిస్ట్రారు అని పెట్టకుండా ప్రొవోస్టు అని పెట్టడం ఎందుకో అర్థం కాదు. ఇందులో ఎక్కడన్నా ఎలెక్టెడ్ అని ఉందా అంటే ఎక్కడా లేదు. విద్యార్థి ప్రతినిధులకు, ఉపాధ్యాయ ప్రతినిధులకు, చివరకు వైస్ ఛాన్సలర్ అంతా నామినేట్ చేయడమే — ఎలక్షను అనే విషయం ఎక్కడైనా ఉందా ? మీరు ఎలక్షను ద్వారా వచ్చి ఇలా నామినేషన్ గురించి ఆలోచించడం ఏమిటి ? పోనీ ఆ నామినేషన్‌లో ఈ విద్యా మంత్రికి స్థానం ఉందా అంటే లేదు, టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రికి స్థానం ఉందా అంటే లేదు, మెడికల్ మినిస్టర్‌కు స్థానం ఉందా అంటే లేదు — ఎన్నికైన మంత్రులకు స్థానం లేకుండా వ్యాపారస్థులకు ఉండవచ్చుననడం చాలా తమాషాగా ఉంది మంత్రులకు శాసన సభ్యులకు స్థానం లేదు — ఎన్నుకోబడే విద్యార్థులకు స్థానం లేదు, ఉపాధ్యాయులకు ఎన్నుకోడానికి లేదు — అయినా బిలు తెచ్చాము ఆమోదించమని అంటే మేము హర్షించలేక పోతున్నాము. ఎస్.సి., బి.సి., లకు రిజర్వేషను ఉంటుందా ? — ఎక్కడా చెప్ప లేదు — ఉంటాయా, ఉండవా ? ఎస్ సి., బి.సి., ఇ బి.సి., విద్యార్థులకు ఇతర యూనివర్శిటీలలో తీసుకుంటున్న విధంగా ఫీజులు తీసుకుంటామని హామీ ఇస్తారా చెప్పండి ? ఇది ఎవరి కోసం — కేవలం ధనవంతులకు — అలాంటప్పుడు ప్రయివేటు వారికి ఇవ్వండి — ప్రజాధనం ఈ ధనవంతులు చదువుకోడానికా ? సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లుగా ఉంది. ఈ బిల్లు ఏ రకంగా చూసినా — విద్యావేత్తల యొక్క, ప్రజాస్వామ్యంలో బాగా అనుభవం ఉన్న వారి యొక్క అనుభవాలు తీసుకోడానికి వీలుగా సెలెక్ట్ కమిటీకి, పబ్లిక్ ఒపీనియన్‌కు వెళ్ల వలసిన అవసరం ఉంది. మీరు కొత్త ప్రయోగం చేయబోతున్నప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకోవడం అవసరం. శాసన సభ్యుల అభిప్రాయాలు కూడా తీసుకోవడం లేదు. విద్యావేత్తల అభిప్రాయాలు అవసరం లేదు, శాసన సభలో అన్ని పక్షాల సలహాలు అవసరం లేదు — ఇప్పటికిప్పుడు బిల్లు పెట్టి పాస్ చేయించుకోడానికి మేము సమర్థించడం లేదు.

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీ గంగినేని రెడ్డి వెంకటేశ్వరరావు (వినుకొండ): అధ్యక్షా, యీ బిల్లును ప్రభుత్వం హడావిడిగా ప్రవేశ పెట్టినట్లు కనబడుతోంది. అబ్జెక్ట్స్ మంచి 9–50 గం.
గానే కనపడుతున్నాయి. కనీసం రామకృష్ణారావు కమిటి పెట్టిన రిపోర్టు సభ ఉదయం.
ముందు పెట్టలేదు. రామకృష్ణారావు కమిటీ ప్రొఫెషినల్ కోర్సులకు చాలా ప్రాధాన్యం యిచ్చిందని చెబుతున్నారు. వారేకాదు ప్రతీ వారము యీ ప్రొఫెషినల్ కోర్సులు కావాలని చెబుతున్నాము. ఈ ప్రొఫెషనల్ కోర్సులతో పాటు ఉద్యోగం వస్తుందనే గ్యారంటీ కూడా ఉండాలి. ఈనాడు ఇంజనీరింగు చదివి పాస్ అయినవారికి వెంటనే ఉద్యోగం వస్తుందనే నమ్మకం లేదు. అట్లాగే మెడిసన్‌కు దాదాపు 8,000 మంది ఎం.బి.బి.ఎస్, ఎం.డి. చదివినవారు ఉన్నారు. వారికి ఉద్యోగం లేదు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రొఫెషనల్ కోర్సులు రావలసిన అవసరం ఉంది. ఈ అబ్జెక్ట్సులో చాలా గొప్పగా చెప్పినారు. "To offer the students a form for creative self expression and fulfilment in various professional fields" ఈ ఉద్దేశ్యం చాలా మంచిదే. అయితే దీనితోపాటు చూడవలసింది ఏమిటంటే యీనాడు ఇంజనీరింగు కాలేజిలు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో యిటువంటిది ఉన్నదా ? లేదా అనుమానానికి స్కోప్ వచ్చేటట్లుగా ప్రత్యేకమైన అబ్జెక్టు కనపడుతోంది. ఇదేదో మనము క్రొత్తగా చేయబోతున్నాము. ఇంజనీరింగు కాలేజీలలో యిటువంటి సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్‌కు స్కోప్ యిచ్చినామా ? లేదా ? అన్నది ఆలోచించవలసిన అవసరం కలుగుతోంది. ప్రధానంగా దీనిలో "To establish a self-supporting institution of excellence in the field of professional education, having facilities for quality education, research and practical experience relevant to our national needs through school for Medicine, Engineering and Management or such other schools for any other professional education as may be considered necessary, from time to time, by the Government". ఫర్దర్‌గా యింకొక పెద్ద వాక్యం ఉంది. "To instill in the students a sence of self-discipline, self-reliance and the value of hard work and dignity of labour by providing an institutional environment appropriate for value-oriented living and work-oriented education" ఇది చాలా చక్కగా ఉంది. దీనిని హర్షిస్తాము. కాని యీ మొత్తం ఇంజనీరింగు కాలేజీలు, మెడికల్ కాలేజీలలో ఉన్న వారి గ్రీవెన్సెస్, లోటుపాట్లు పూర్తి చేసుకుని యింత పెద్ద అబ్జెక్ట్స్ గురించి, ఐడియల్స్ గురించి మాట్లాడితే బాగుంటుందేనని అనిపిస్తున్నది, ఇంతకు ముందు రాఘవరెడ్డిగారు, సమరసింహారెడ్డిగారు, యితరులు చాలా విషయాలు చెప్పినారు, ఆ వివరాలలోకి పోవలసిన అవసరం లేదు. వారితో ఏకీభవిస్తున్నాను. ఇంతకుముందు 2 యాక్టులు ఎడ్యుకేషన్ మీద వచ్చి ఉన్నాయి. అవి యేమిటంటే జూనియర్ కాలేజీలు ప్రయివేటు వారే పెట్టుకోండని, అట్లాగే టెక్నికల్ కోర్సులు ప్రయివేటువారే పెట్టుకోండని

వచ్చింది. ఈనాడు ఇంజనీరింగ్ కాలేజీలు, ఎడ్యుకేషన్ యెవరు ఉపయోగిస్తున్నారంటే, బలవంతులు, బాగా డబ్బు ఉన్నవారు. మీరు గుంటూరు వస్తే విజయవాడ వస్తే చూపిస్తాను వారు రూ. 11 కోట్లు రూ. 20 కోట్లు పెట్టి బిల్డింగులు కట్టి ట్యుటోరియల్ కాలేజీలు నడుపుతున్నారు. ఈనాడు ఇంటర్ మీడియేట్ చదువుకునేవారు గవర్నమెంటు కాలేజీలో చదువుకోవడం కష్టం. గవర్నమెంటు కాలేజీల పరిస్థితి యెట్లా వచ్చిందంటే యీ కాలేజీలలో లెక్చరర్స్ కాని ప్రొఫెసర్స్ కాని తమ పిల్లలను తమ కాలేజీలలో చదివించుకోరు. అట్లాగే హైస్కూల్స్‌లో పనిచేసే టీచర్లు తమ పిల్లలను తమ స్కూల్స్‌లో చదవించుకోకుండా కాన్వెంట్స్‌లో చదివించుకుంటారు. అట్లాగే వైస్ చాన్సలర్ నుంచి రిజిస్ట్రార్ వరకు అందరూ తమ పిల్లలను గవర్నమెంటు కాలేజీలలో కాని, జిల్లా పరిషత్తు స్కూల్స్‌లో కాని చిన్నప్పటి నుంచి చదివించుకోకుండా కాన్వెంట్స్‌లోను, ప్రయివేటు యినిస్టిట్యూషన్స్‌లో చదివించుకుంటారు. రవి యిన్‌స్టిట్యూషన్ యెక్కడ ఉంది? అని హైదరాబాదు నుంచి పెద్ద వారు పరుగెత్తుకుని ఆ విధమైన పరిస్థితులు కల్పించినాము. దీనివల్ల మన స్కూల్స్‌లో స్టాండర్డ్స్ సరిగా లేవు. ఈ స్టాండర్డ్స్ ఇప్పటివరకు పడిపోవడానికి కారణం యేమిటంటే ముఖ్యంగా గవర్నమెంటు కాలేజీ అయితే సిబ్బంది ఉండదు. ఒకవేళ ఉంటే వారు సక్రమంగా పని చేస్తున్నారా అని చూసేవారు ఉండరు. సిబ్బంది లేదని మా కోటివారు అడిగినా వేయరు. లెక్చరర్‌ను వేసినా యీ లోపల వారు అక్కడకు వెళ్లకుండా సర్దుబాటు చేసుకుని ఆయన కోరుకున్న చోటుకుపోతారు. ఆ విధంగా సక్రమంగా నడవని గవర్నమెంటు కాలేజీలు ఉన్నాయి. అదే విధంగా సక్రమంగా నడవని గవర్నమెంటు స్కూల్సు ఉన్నాయి. వీటిని సక్రమంగా నడిపించడానికి చూడాలి. ఈ యాక్టు కేవలం ప్రభుత్వం జేబులో పెట్టుకోవడానికి కాదు. ఈనాడు ప్రజా ప్రభుత్వంగా ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజారంజకంగా ఉండాలి. ప్రజల దగ్గరకు పోవాలన్నప్పుడు యిటువంటి యాక్టు కేవలం Concentrated in one man or in the hands of the Government. పద్ధతి పనికిరాదని మనవిచేస్తూ ఒక ఉదాహరణ చెప్పవలసి ఉంది. ఈ వైస్ ఛాన్సలర్ యెవరు? సి.ఎం. అప్పాయింట్ చేసిన వారే వైస్ ఛాన్సలర్ అవుతారు. వైస్ ఛాన్సలర్‌ను, యిష్టం లేకపోతే ముఖ్యమంత్రిగారు స్పెషల్ ఆఫీసరును Under 36 (1) it shall be competent for the Government to appoint a Special Officer for such period and on such terms as it may consider appropriate before a Vice-Chancellor is appointed in accordance with the provisions of Section 17. వేసుకోవచ్చును. ఇటువంటి ప్రొవిజన్ ప్రతిచోట స్పెషల్ ఆఫీసరుతో సమితులు కాంగ్రెసు వారు ఉన్నప్పుడు నడిపినారు. ఈ యాక్టు కనుక అనుమతించినట్లయితే

మీరు కూడా వైస్ ఛాన్సలర్‌తో పనిలేకుండా స్పెషల్ ఆఫీసరుతో నడుపుతారని అని ఉంది. గవర్నింగు కౌన్సిల్ ఉంది, దీనిని గురించి నరసింహారెడ్డిగారు చాలా విషయాలు చెప్పినారు. దీనికి 1,2 వాక్యాలు చెప్పాలి. దీనిలో

Governing Council.

9. There shall be a Governing Council consisting of the following members namely :

(13) Three eminent persons to be nominated by the Govern.-ment representing Industries, Medical and Engineering, Management and related professions or when one shall be an expert in management.

(14) Three representatives of the parents to be nominated by the Government. యిది కూడా ఉంది. యింకొకటి ఉంది. 14 లో పేరెంట్స్ అని ఉంది. దీనిలో సంపూర్ణంగా గవర్నమెంటు ఓయస్ ఉండే బదులు పార్టీ ఆఫ్ ది గవర్నమెంటు అపోజిషన్ పార్టీలు అవుతాయి కాబట్టి కనీసం I want
the Minister for Education to think of including the Floor Leaders of 10-00 ఉ.
all Opposition Parties along with the parents to be nominated by the Government. ఫ్లోర్ లీడర్స్‌ను యిన్‌క్లూడ్ చేయడానికి చూడండి. పేరెంట్స్ అని పెట్టారు. పేరెంట్స్ రిప్రెజెంట్ చేసేటప్పుడు అపోజిషను నాయకులు ఎవరు అయితే ఉన్నారో వారిని కన్సల్టు చేసి పేరెంట్స్‌ను పెడితే బాగుంటుంది. యిందులో చాలా పెట్టినారు. కనీసము చివరన దీంట్లో పెడితే బాగుంటుంది. ఫ్లోరు లీడర్సులను పెడితే కలరు అయినా వస్తుంది. క్లాజు 35లో

35. The Institute shall furnish to the Government such reports returns, statements and other information as it may require from time, to time. యిది కూడా ఎటానమస్ బాడీగా కాకుండా ఉంది. అట్లా కాకుండా దీనిని ఎటానమస్ బాడీగా ఉండేటట్లు చూడండి. నాగార్జున, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు వగైరా ఉన్నాయి. అవి ఇంగ్లీషువారి టైములో ఉన్నటువంటి పద్ధతుల ప్రకారం ఏర్పడినటువంటివి. ఆ రోజులలో గవర్నరునే పెట్టేవారు. గవర్నరు, సిండికేట్ సెనేట్ అని ఉండేవి. యిప్పుడు స్టూడెంట్స్ తరఫున రిప్రజెంటేటివ్ లేకుండా చేస్తున్నారు. యిదివరకు యూనివర్సిటీలు ఉన్న లైన్సులో నడపాలి. జనరల్‌గా గవర్నరు ఛాన్సలరుగా ఉంటారు. వైస్ చాన్సలరును గవర్నమెంటు ఎపాయింట్ చేస్తుంది. యస్ సీలు, బి సీలు, యస్. టిలు వీరిలో చాలామంది ఎడ్యుకేషన్ లేనివారున్నారు. ధనవంతులు అయితే ఏ కర్నాటకకో, అమెరికాకో వెళ్ళి చదువుతారు. 50 పర్సంటు వారి కోసము కేటాయించితే ఈ బిల్లుకు వేల్యూ లేదు. డొనేషను విషయంలో కూడా చెప్పాలి.

I request the Minister to add 'Electronics' Course in the Professional Institute, becau e the whole world is after it and this is one of the important subjects and professions. వారు చదువుకోడానికి వీలు ఉంటుంది. అట్లా చేయండి. ప్రయివేటువారికి టెక్నికల్ కోర్సుల విషయంలో వారికి యిచ్చారు. దీనిని ఎటానమస్ బాడీగా తయారు చేసినట్లయితే ప్రభుత్వమునకు కీర్తి ప్రతిష్టలు వస్తాయి. అప్పుడు యిది రిప్రజెంటేటివ్ బాడీ అనే అభిప్రాయం ప్రజలలో కలుగుతుంది. అట్టడుగున ఉన్నటువంటి వారి కోసము ఈ ప్రభుత్వము చేపడుతూంది అనే అభిప్రాయం కలుగుతుంది. గవర్నింగు బాడీలో గవర్నమెంటు ఉద్యోగస్తులను పెట్టడం జరుగుతున్నది. ఇనిస్టిట్యూషన్సు సెక్రటరీస్ ఎడ్యుకేషను సెక్రటరి, దీనికి సంబంధించిన మంత్రులు ఉండవలసిన అవసరం ఉందని సూచిస్తున్నాను. ఈ బాడీ ప్రభుత్వ అర్గనైజేషనుగా ఉండకూడదు. యిప్పటికే ఫెయిల్ అయినాయి. యిది సెలెక్టు కమిటీకి పంపించండి. ఎమినెంట్ ఇంటలెక్చుయల్స్‌ను పిలిపించి వారితో కూర్చుని సంప్రదించండి. ఈ బిల్లు సెంటరు దాకా పోతుంది. సెంటరు పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందువలనంటే టెక్నాలజీ కోర్సులు పెడితే సెంటరు పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంది. మనం ఈనాడు ఇంజనీరింగు కోర్సులే తీసుకోకుండా — ఎలక్ట్రానిక్స్ కోర్సులు కూడా ప్రవేశ పెట్టాలి. వాటికి ప్రాధాన్యత యివ్వాలి. యీ కోర్సులు ఎక్కువగా ప్రయివేటు ఇనిస్టిట్యూషన్సులో ప్రవేశ పెడుతున్నారు. దీని మీద బాగా స్ట్రెస్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

. . . . . .

(శ్రీ) సి.హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, విద్యార్థులు చదువుకోడానికి, వారికి ఉపాధి కల్పన గురించి అవకాశం యిస్తూ ఈ బిల్లును ప్రతిపాదించారు. బిల్లు ప్రవేశ పెట్టడంలో దీని వెనుక ఉన్నటువంటి స్పిరిట్‌ను మనం అర్థం చేసుకోవాలి. సమాజంలో విద్యావిధానంలో మార్పులు తీసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి బాధ్యత గుర్తింపు చేసి వారి చదువుతో పాటు ఎర్నింగు కూడా చేసుకోవడానికి వీలుగా ఈ బిల్లును తీసుకుని వచ్చినందుకు మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మనకు స్వాతంత్ర్యము వచ్చి 42 సంవత్సరాలైనా స్వాతంత్ర్యము వచ్చి యింత కాలమైనా విద్యా ప్రమాణాలలో ఎక్కువ ఏమీ సాధించలేకపోయాము. 18 సంవత్సరములకు ఓటింగు హక్కు ఒకటి కల్పించాము. వారికి ఉన్నత విద్యా ప్రమాణాలు ఏవిధంగా కల్పించాలనే విషయంలో ఏమీ ఆలోచించలేదు. భారతదేశంలో 42 సంవత్సరాలైనా — అన్ని రంగాలలో నష్టపోవడానికి కారణం మెకాలే విద్యావిధానమే. మెకాల్ల వరకు వచ్చింది. జీవశాస్త్రము, వృక్ష శాస్త్రము, నీతి శాస్త్రము ఫండమెంటల్స్ నేర్పుతున్నారు. కాని శాస్త్రము అంటే ఏమిటి అనేది మొదట నుంచి యం.ఏ. వరకు చదివినా అవకాశం లేని పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితులలో మెకాలే విద్యా

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

విధానము ఏ విధంగా ఉపయోగంలేదని ఆలోచించాము. మార్పులు గురించి ప్రయత్నాలు చేశారు. అమెరికాలో ఉన్న విద్యావిధానం బాగున్నట్లు కనపడుతున్నది. భారతదేశానికి చెందిన విద్యార్థులు అక్కడకు చదువులకు వెళ్లి సెల్ఫ్ ఎర్నింగ్స్ కూడా చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా వారి కుమారుని విషయంలో చదువుకుంటూ ఎర్నింగు చేసుకుంటున్నారని వారు గర్వంగా చెప్పుకోవడం మనకు తెలిసినదే. బహూశా ఆ ఆలోచనే దీనికి ప్రేరేపణ కల్పించవచ్చు. 600 యకరాలు భూమి, ఒక కోటి రూపాయలు సమకూర్చుతామని ఈ బిల్లులో చెబుతున్నారు. కేపిటేషను, డొనేషను ఫీజులు మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో చదువుకుంటూ వారికి కట్టడం జరుగుతున్నది మెడికల్, ఇంజనీరింగు స్టడీస్ కోసము వారు అక్కడకు వెళ్లడం ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ చెందినటువంటి కోట్ల రూపాయలు ఆ రాష్ట్రాలకు పోతున్నాయి. ఆ విధంగా చూసినప్పుడు విద్యను వ్యాపారంగా ఉపయోగించుకుంటున్నారని చెబుతున్నారు. కొంతమంది సభ్యులకు ఒక అనుమానం వస్తున్నది విరాళాలు సమకూర్చే విషయంలో ప్రభుత్వం యిచ్చే ఒక కోటి రూపాయలు కాక మిగతా సొమ్ము అంతా విరాళాల ద్వారా వివిధ ఆగ్రనైజేషన్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తారు అని అన్నారు. ఆ విధంగా విరాళాలు వసూలు చేసి విశ్వవిద్యాలయం స్థాపించడం అంటే విద్యను కొనడం, అమ్మడం లాంటిదని అనుమానం కలుగుతున్నది. బిల్లులో చూస్తే అటువంటిది ఎక్కడా అనుమానం కలగడానికి లేదు. నిధులు సమకూర్చడంలో ప్రయారిటీ ఉంటుంది. వారు సభ్యులుగా ఉంటారు. వారి పిల్లలకు ప్రయారిటీ యిచ్చి తక్కువ మార్కులు వచ్చినా సీటు యిస్తారని చెప్పబడలేదు. విద్యను 10-10 గ.ఉ
కొనడానికి, అమ్మడానికి లేదన్నట్లుగా స్పష్టము అవుతున్నది. కానీ, దాన్ని మరింత స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. ఈనాడు ఇంజనీర్స్ తరువాత మెడికల్ స్టడీస్ చదవడానికి వెళ్ళిన విద్యార్థుల గురించి తల్లి దండ్రులు ఆలోచన చేస్తున్నప్పుడు, వారు మిగతా రాష్ట్రాల గురించి ఆలోచన చేస్తున్నారు. ఇటువంటి వాటిని మనము ప్రవేశపెడితే వారికి అనుమానము కలుగవచ్చు. మనము డబ్బులు ఇస్తే మన పిల్లలకు చదుకునే అవకాశము వుంటుందనే అభిప్రాయం కలుగవచ్చు. ఆ అభిప్రాయం కలుగకుండా, మొదటనే మీరు స్పష్టంగా చెప్పండి దాతలు కేవలం సమర్పణా భావంతో డబ్బులు చెల్లించాలి తప్ప, ఇందులో ఎలా ఆశలుటి పెట్టుకోవలసినది ఏమీ లేదనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. ముఖ్యమంత్రి గారు వుంటారు. ముఖ్యమంత్రి గారు అంటే, అన్నీ అయనేనా? ఏవిధంగా డబ్బులు సమకూర్చుతారు అనే అనుమానము వచ్చినప్పుడు, —ఇప్పుడిప్పుడే స్థాపితం కాబోతున్నది కాబట్టి అనుమానము పడడానికి అంతగా అస్కారము లేదు. ఎస్.సి, ఎస్.టి, బి.సి. విద్యార్థులకు ఇందులో ఏ శాతం రిజర్వేషన్ వుంటుంది? సంబంధించిన మంత్రి గారు ఇందులో సభ్యులుగా లేరు అనే అనుమానముంది. దానితోపాటుగా, ఇందులో సభ్యులు వివిధ శాఖలకు సంబం

ధించిన ప్రభుత్వ కార్యదర్శులతోపాటు, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నామ నిర్దేశముతో పెట్టారంటే సెంట్రల్ గవర్నమెంటు ఇంటర్‌ఫియరెన్స్ కూడా ఇందులో ఉంది అన్నమాట. దాన్ని బట్టి చూస్తే, అంత పెద్దగా, ఈ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభము కాకముందే దీనిమీద అంత అనుమాన పడవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. వైస్ చాన్సలర్ - చాన్సెలర్‌కు ఏజ్ లేదు. వైస్ చాన్సెలర్‌కు 65 సంవత్సరాలు దాటిన తరువాత చాన్సెలర్‌గా వుండడానికి వీలులేదని నిబంధన పెట్టారు. సెల్ఫ్ కాంట్రడిక్టరీగా వుంటుంది ఇది. చాన్సెలర్‌కు ఏజ్ లేదు. వంద సంవత్సరాలు దాటినా వుండవచ్చు దీనివల్ల ప్రాబ్లం వచ్చే అవకాశముంది. వీటిమీద రేపు చక్కగా కోర్టుకు వెళ్లినా వీగిపోకుండా, వుండాలి, ఇది కొత్తగా ఎక్స్‌పెరిమెంట్ కాబట్టి, ప్రజలందరికి నమ్మకం కలిగించడం కోసము, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బిల్లుయొక్క స్పిరిట్‌ను నేను అపోజ్ చేయడం లేదు. సహృదయ దాతల నుండి ధనాన్ని స్వీకరించడానికి పెట్టారు. దానిలో తప్పు లేదు. ఎన్.ఆర్.ఐ.ఎస్. ఇందులో రావచ్చు. వారి యొక్క పాత్ర ఇంత అని స్పష్టంగా చెప్పలేదు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్స్‌ను పెట్టడానికి పుగతా వాటికి సిద్ధంగా వున్నారు. వారి దగ్గర చాలా డబ్బుంది. వాళ్లు దీనిలో డబ్బు పెడితే, బిజినెస్ అభిప్రాయంగా పెడుతున్నారా? లేక సమర్పణాభావంతో పెడుతున్నారా అనే అంశాన్ని స్పష్టంగా చెప్పవలసి వుంది. ఈ ఇన్‌స్టిట్యూట్‌కు కోటి రూపాయలు, 600 ఎకరాల భూమి ప్రభుత్వము ఇచ్చి, మిగతా డబ్బును ప్రజల నుండి కొందరు దాతల నుండి సమకూర్చడంలో తప్పు లేదు, లయన్స్ క్లబ్‌లు, మిగతా క్లబ్బులు, చాలామంది వ్యక్తులు, తాను సంపాదించుకొని తన కాళ్లమీద తాను నిలబడిన తరువాత, మిగతా డబ్బు ఇలాంటి సంస్థలకు, సమాజానికి ఇవ్వాలనే ఆలోచన వస్తుంది. అటువంటి వ్యక్తులకు మార్గాన్ని చూపే విధంగా ఈ బిల్లు ఉండడంలో తప్పేమీ లేదు. ఇటువంటి అనుమానాలు పోవాలన్నప్పుడు కేవలం, ముఖ్యమంత్రి గారు అన్నీ నియంతృత్వంగా అన్ని అధికారాలను తనవద్ద పెట్టుకుంటే, ఇది ఏదో చేయబోతు వ్నట్లు స్పష్టంగా అనుమానాలు వస్తాయి. ఒక ఇన్‌స్టిట్యూట్ ప్రారంభము కాక ముందే, అది రూపురేఖలు దిద్దుకొనేంత వరకు వుంటే సరిపోతుంది గాని, తరువాత కూడా ఇదే కంటిన్యూవస్‌గా కావాలన్నప్పుడు ఇది అంతగా బాగుండదని భావిస్తున్నాను. ఇంకా ఒకటి రెండు రోజులు ఆలస్యం అయినా మునిగిపోయేది ఏమీ లేదు. ఒక చక్కని చట్టాన్ని, భారత దేశంలోనే ఒక కొత్త చట్టంగా కలిగించడం కోసము మంత్రి గారు దీన్ని సెలెక్టు కమిటీకి పంపడానికి అంగీకరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Dr. Md. Vizarat Rasool Khan (Asifnagar):—Mr. Speaker, Sir.

The Institute of Professional Studies is going to be given the status of a 'deemed University'.

The concept as given by the Telugu Desham Government is to encourage the self supporting institution in the field of profesional education. They want to make it a self supporting institution. whereas the Telugu Desham Government was against giving permission for professional colleges.

There is the policy statement of 1983, in which the Government clearly said that professional colleges will not be encouraged on the basis of donations and capitation fee. There was a ban by the Government to start a professional college in private sector in the State. But now this concept of self supporting has been accepted. This is so because of the fact that they do not have money to run it on Government basis. The slogan of earning while learning is not sound as far as professional colleges are concerned. In Medical & Engineering Colleges the student has to spend 8 hours in the College itself; and he has to give another 4–5 hours for studies at home. So how is it possible 'to earn' while learning. Therefore, this concept is objectionable. This provision has to be revoked.

This concept of a 'deemed University' is also a wrong one at this stage. This status could be considered only after a lapse of 5-10 years when the teacthing trouble is over and it runs on sound lines as a full-fledged Institute with complete infrastructure facilities.

The Government wants to impart in this Institution education in Medicine, Engineering and Business Management (MBA). For the establishment of such an Institute it requires not less than thirty crores of rupees. And one wonders how the Government thought it fit to provide only Rs. one crore.

On an earlier occasion the Honourable Chief Minister was made the Chancellor of a university by law. But, the University Grants Commission made it plain that there is no provision in the statute by which a Chief Minister can become a Chancellor ex-officio. The Governor alone can be the Chancellor and NOT the Chief Minister. The idea of Chief Minister becoming the Chancellor has been rejected by the University Grants Commission. They wanted to please the Chief Minister by making him the Chancellor.

Honourable Members may be aware that recently a Central Act has been passed (say a year back) banning the establishment of such Institutions in Government Private or Minority Sector. The Government have not taken the permission of AICTE for the establishment of Engineering courses etc in this Institute. Even if this Bill is passed by our Legislature, it may not become an Act, as the President of India will not give his assent to this Bill, as it is not in accordance with the Central Act on the subject. The State Government is competent to establish ITIs, but not Professional Institutes or Colleges where education in Medicine, Engineering or Pharmacy is imparted. Even for the establishment of ITI, the Government have to seek the permission of the Central Body, and here the Government have not taken prior permission or concent before embarking on such a venture. This point has not been considered even by the Ramakrishna Committee. They have overlooked this vital point. When medical education is included here, then permission of the Indian Medical Council was also necessary. No such institute can be established without their permission.

The money which has been set apart for the establishment of the Institution is quite insufficient, as it requires a big infrastructure and laboratory facilities for Medical and Engineering education. For this not less than 50 crores would be required. This aspect has to be taken care of by the State Government and for the total investment I have got the norms - I have got the AICTE. Act - and I can prove you that the AICTE has made that the total investment should be not less than Rs. 9 crores.

Regarding the Medical College, it was said by the Medical Council of India that the total area for the infrastructure, in respect of the space, in respect of the Libraries, laboratories and in respec of Lab., facilities, should be not less than 2000 S.Ms., which works out to four and a half crores of rupees, i.e. in respect of establishment of a Medical College. For the establishment of the Laboratory, the total investment made for, will be to the extent of Rs. 15 to 20 lakhs in a Medical College, which works out to not less than Rs. 3 crores. So, the total investment required for a Medical College irrespective of making any hospital will be not less than Rs. 8 crores - and for a Medical College, a hospital of 700 beds is required

for hundred students and thus, for the 700 beds the total cost will not be less than Rs. 10 crores. This aspect also was overlooked by the State Government.

Then, for M.B.A., the minimum requirement is not less than Rs. 3 crores. The total investment in respect of Engineering College is Rs. 9 crores -- in respect of Medical College is Rs. 8 crores in respect of making a hospital it is Rs. 10 crores and in respect of making a M.B.A. institute Rs. 3 crores are required. Thus, the total investment required is more than Rs. 30 crores. So, this aspect was completely avoided and neglected by the "Ramakrishna Committee". This Committee has not given the correct facts and figures to the State Government for establishment of these Colleges and it was completely overlook d.

In the Bill, regarding Powers of the Executive Council and the powers of the University, it was stated that "they will make the University and will accept donations, they will accept subscriptions. They will make it a self-supporting," whereas in the A-P, the Capitation Act is there. Then how can they accept donations? If donation is collected which is linked with admission of the candidates, it amounts to "Capitation" and for this, there is punishment imposed by the Government. If you collect capitation fee, the punishment is not less then five years imprisonment. The said Act of the State Government is completely avoiding these aspects and th s Act is hitting the capitation Act-and the powers which were given in the University Bill were objectionable. It has to be taken care of.

Sir, there is another thing, regarding the powers of the Institution. They say that the Institution will make a curriculum and syllabus and they will give a degree and they will conduct examinations and they will give a Diploma also. This is also again an objectionable thing. For that also I have got a strong objection and I have got certain suggestions to the Government to be taken care of. In the beginning itself, Sir, if the State Government thinks they will make a University and they have to establish a Faculty in Engineering if they have to establish a Faculty in the Medical College; and if they have to make a Faculty in MBA (and in respect of medical college faculty and in respect of making such a huge investment from the beginning), I suggest that the State Government should avail the facilities from the Health University. They a e already having a Health University. Then, why again the duplication of work? The affiliation can be taken for the Medical College from that Health

University-the affiliation can be taken for the Engineering College from the J.N.T.U.-and the Government can give affiliation powers to the J.N.T.U. and can even extract the work from the Government for the establishment of an Engineering College.

Similarly, for M.B.A. they can take the affiliation from the Osmania University-and for this the Committee has not completely given a proper thought over it-thus they have mislead-the Government for which the Chairman of the Committee has to be taken into task and has to be asked for-as to "what type of Committee you have made?" You please call for him-I will talk to him and explain. Let him explain properly as to what thought he has given to the State Government. These aspects were completely neglected by the State Government. This was regarding the Medical Colleges.

Regarding the M.B.A.. of Osmania University the State Government is not clear about the Bill. I wanted to ask certain very important and relevant points to the State Government i.e., the State Government has not prescribed any fees. Then how are they going to make the institute as self supporting? Is it based on the recurring expenditure or based on the non-recurring expenditure? And the State Government is not clear in telling as to how the admissions would be made. Is it eitehr from the Common Entrance Test or from the "10 plus 2" examination or the admissions would be made on the basis or themerit of merit would be avoided?. This is not taken into consideration by the State Government. I request the Hon'ble Minister to reply me to these important points and aspects, Another aspect which I want to ask is-as to what is the Policy of the State Govornment as to how are they going to make the institution self-supporting-as to how much they are going to charge the fee -whether they are going to take the students for admission, from the Common Entrance Test or whether they are going to admit the students from 10 plus 2 basis or whether they are going to follow up the Rule of Reservation.

Whenever the Government establish any educational institution, the Government has to follow up the Rule of Reservation, which comes to 52%. Whether the Government intends to avoid that thing or the Government's intension is to prescribe these things - and it has to be clarified. For this, I am expecting a reply from the Hon'ble Minister as to on what basis they are going ahead. The A.I.C.T.E., has made eertain norms about the recurring expenditure and the non-recurring expenditure for the institutions to be established. For the recurring expenditure, the A.I.C.T.E., has set the norm that the

student versus lecturer ratio should be not more than 1 : 1 - and the total if worked out, as per AICTE., in respect of one student: one lecturer, comes to not less than Rs. 16000 per one student. It is a typical task for a poor man to give it and this aspect also the State Government has completely overlooked. I wanted to know the State Government's intension as to how they would keep it – whether on the basis of recurring expenditure or non-recurring expenditure.

Another point is – regarding the Medical college, the total fees comes out for a student for one year is not less than (as per the ratio prescribed by the Medical Council of India and its norms) Rs. 40,000 per year - and the Course is for a period of four and a half years and they collect fees for 18 months. In that case, how the Government has planned to take the fees ? Because for a Medical College, for one student, seven beds are required and for each bed, the State Government incurs an expenditure of Rs. 7500/- per year bed and per student, in the hospital. So, for one student seven beds are required – that means 7 x 7..49 and Rs. 50,000 has to be spent by the Government per each student per bed for fulfilling the hospital facilities This aspect was completely avoided ; completely neglected and was not looked into by the State Government.

Sir, another thing is – the total investment required for M.B.A., is Rs. 3 crores. For that a very good Management, establishment and a very good Computer Centre is also required and the total seats given by the A.I.C.T.E., will not be more than 30 candidates. So, how the Government is going to work on the M.B.A. and how are they going to establish, when the total amount prepared to be given by the State Government is only Rs. 1 crore, and the Government is prepared to give only 600 acres of land for the establishment of these institutions.

Now, as per the norms which I am telling by referring to the A.I.C.T.E., Act the amount comes to Rs. 30 crores and the Government should tell us -- as to how they are going to make up Rs. 29 crores of extra amount -- and how are they going to establish the Institutions when they are having only Rs. 1 crore. How are they going to make it ? Is it keeping in view the Recurring expenditure or keeping in view the non-recurring expenditure which is going to be met. Now the State Government has already announced number of Colleges earlier i.e., two Engineering Colleges and one Medical College were announced by the Government. But they are unable

to start, because the A.I.C.T.E. Act has come. When they are unable to start these two colleges wh'ch were announced by the Hon'ble Chief Minister, where is the question of announcing here all these things and again going for duplication of work.

So, I request the Government to clarify, as to whether they intend to establish; and whether they are going to give permission for the private sector also ; and whether they are going to encourage to the private people also–because now the Government thought that the higher education should be in the self-supporting basis. So, it is the duty of the Government to explain to us in a proper manner as to whether they are going to collect the fee in recurring or non-recurring basis and as to whether they are going to follow up the Rule of Reserv.tion. The Government should also clarify as to on what basis they are going to make admissions–is it on the basis of merit or on the basis of donation–or, are they going to make the admissions on the basis of the Common Entrance Test or on other basis. Sir, they have avoided Completely the regional-wise ratio and Telangana area, which are again the Constitutional Rights given to Telangana area. These aspects also were not taken care of by the State Government. So, I request the Hon'ble Minister to consider all these aspects and reply us suitably so that we should now as to what the Policy of the State Government is. Sir. earlier, the Ramakrishna Committee, which have suggested to make this Bill, must have prepared and made a Project Report before suggesting certain things to the State Government. That Project Report has to be supplied to all the Members. Let us persue that and satisfy ourselves–and before passing the Bill, let us satisfy with the Project report which was prepared by the Ramakrishna Committee· Or this Ramakrishna Committee has to be removed, because they have not given proper guide-lines to the Government. This person has not guided the Government properly and they wanted to incur heavy expenditure, hitting the Capitation Act and hitting the number of Acts made by the State Government-which have to be taken care of by the Government.

So, by clarifying these aspects let him produce the project Report as to what he has submitted and let them reply properly for all the points asked for by us.

Thanking you,

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. పు. 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):— అధ్యక్షా, ప్రభుత్వము వారు ప్రవేశపెట్టిన యీ ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టినందుకు అభినందించక తప్పదు. అందువల్ల నేను మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. అయితే యీ బిల్లులో ఎన్నో లోటుపాట్లు ఉన్నట్లుగా గౌరవ సభ్యులు యిక్కడ వ్యక్తపరిచారు. అందులో నాకు భేదాభిప్రాయం లేదు. ఏదైనా ఒక మంచి పని చేయదలచుకున్నపుడు సదుద్దేశ్యముతో చేయదలచినప్పుడు పొరపాట్లు లేకుండా ఆలోచించి పరిశీలించి బిల్లులను పాస్ చేసుకోవడం మంచి సాంప్రదాయం అవుతుంది. ఈ సందర్భంలో స్వయంప్రతిపత్తి గల సంస్థను యీ రాష్ట్రంలో ప్రారంభించే సమయంలో యీ వృత్తి విద్యావిధానాన్ని ప్రోత్సహించదలచినపుడు దానికి ఆధారము ఏమి చెబుతున్నారంటే ప్రొఫెసర్ రామకృష్ణారావుగారి అధ్యక్షతలో దీనికి ఒక కమిటీ వేసినట్లు వారు యిచ్చిన రిపోర్టు ఆధారంగా యీ బిల్లును ప్రవేశపెట్టినట్లు చెప్పడం జరిగింది. అయితే ఆ రిపోర్టు ఏ విధంగా ఉందో దేనిని ఆధారం చేసుకొని ప్రభుత్వం యీ బిల్లును తెచ్చారో అనేది మాకు కూడా తెలవాలి. కాబట్టి మాకు ఆ రిపోర్టు అందచేయకుండా యీ బిల్లును ప్రవేశపెట్టడం ఎంతవరకూ న్యాయం ? ఆ రిపోర్టు యీ సభముందు పెట్టేవరకూ యీ బిల్లును పరిశీలించడానికి అవకాశం ఉందా ? ఇపుడు బిల్లులో చెప్పినవిధంగా అభ్యసించుచునే ఉపాధి సంపాదించుకొను అవకాశము విద్యార్థులకు కలుగచేయు ఉద్దేశ్యమని ప్రభుత్వంవారు చెప్పారు. ఆ ఉద్దేశ్యం ఏమిటో మాకు అర్థం కావాలంటే రామకృష్ణగారి రిపోర్టు యీ సభలో పెట్టాలి. ఎందుకంటే ఆ రిపోర్టులో ఏమి వ్రాసారు ? దీనికి డబ్బు సమకూర్చడం ఎలాగు జరుగుతుంది ? అనేది బిల్లులో ఎక్కడా వ్రాయలేదు. కాబట్టి యీ సంస్థకు మీరు నిధులు ఏ విధంగా సమకూరుస్తారు ? ఇపుడు మన రాఘవరెడ్డిగారికి అనుమానం వచ్చినట్లు యితర రాష్ట్రాలలో మాదిరిగానే కాపిటేషన్ ఫీజు తీసుకొని నిధులు సమకూరుస్తారా ? తరువాత అత్యున్నత స్థాయిలో ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించడానికిగాను యీ బిల్లు తెస్తున్నామన్నారు. అంటే ఏ విధంగా ప్రయివేటు సంస్థలను ప్రోత్సహిస్తారు ? ఏ విధంగా వారు యీ ప్రభుత్వానికి సహకరిస్తారు? లేకపోతే ఇతర రాష్ట్రాలలో కర్నాటకలో, మహారాష్ట్రాలలో యీ విద్యాసంస్థలను నడిపించే విధంగా కాపిటేషన్ ఫీజు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వసూలుచేసి వారు విద్యను అమ్ముతున్నారో ఆ విధంగానే యిక్కడ కూడా చేస్తారా ? ఈ బిల్లును మాకు బలం ఉంది కదా అని పాస్ చేసుకోవడం సబబైన పనికాదు. ఇక్కడ సభ్యులందరికీ కూడా మీరు చేసే పని సక్రమమైనదని నమ్మకం కలిగించే విధంగా చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇక్కడ మనం చేసే పనులు ప్రజలకు తెలుస్తున్నవి. అందువల్ల యీ బిల్లులు తప్పులుచేయకుండా మనం పాస్ చేసినపుడే బాగాఉంటుంది. నేను యీ బిల్లును పాస్ చేయడంలో వ్యతిరేకిని కాను. కాని దీనిని క్షుణ్ణంగా పరిశీలించడానికి ఒక సెలెక్టు కమిటీని వేసి దానిని రిఫర్ చేసినట్లయితే మంచిదని తరువాతనే దీనిని పాస్ చేసుకుంటే మంచిదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. 10-30 గం. ఉ.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. పు. 38 నెం. ఎల్.ఎ. బిల్లు)

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):— అధ్యక్షా, యీ వృత్తి విద్యాశిల్లుకు సంబంధించి దీనిని ఉన్నది ఉన్నట్లుగా చూస్తే మేము దీనిని మ్రింగ లేకుండా ఉన్నాము. కక్కలేకుండా ఉన్నాము. వాస్తవానికి యీనాడు ఉన్న సామాజిక వ్యవస్థలో చదువుకుంటూనే సంపాదించుకునే విధానం సాధ్యపడుతుందా పరిశ్రమలు అన్నీ ప్రభుత్వ స్వాధీనంలో ఉండే మిగిలిన ఎన్నో సోషలిస్టు దేశాలలో మాత్రం ఇది అమలు జరుగుతుంది. లేదా ప్రత్యేకమైన సంస్థగా ఉంటే, ఉదాహరణకు కొత్తగూడెం బొగ్గుగని ఉందంటే వారు ప్రత్యేకమైన ఇనిస్టిట్యూషన్స్‌లో ప్రత్యేకమైన కోర్సు పెట్టుకొని వారి గనులలో ఉద్యోగాలు కల్పించుకోవడానికి సాధ్యం అవుతుంది. అంతేకాని యిప్పుడు యీ ప్రభుత్వం తీసుకవచ్చిన బిల్లు ద్వారా అసలు వారి ఉద్దేశ్యం ఎట్లా నెరవేరుతుందో అర్థం కావడం లేదు. ఇందులో క్లాజు-39 లో కాంపస్ అనే మాట వాడారు. ఆ కాంపస్ ఇండస్ట్రీస్‌లో పనిచేసే అవకాశం విద్యార్థులకు కల్పిస్తామని అంటున్నారు. కాంపస్ ఇండస్ట్రీస్ అంటే ఏమిటి? క్లాజు 39 (ఎస్) నిర్వచనంలో ఎక్కడా యీ కాంపస్ ఇండస్ట్రీస్ గురించి లేదు. "Requiring the students to work in the campus institutions in the third, fourth and fifth years of their study and also after completing their respective courses for a period of two years in accordance with the Regulations made in this behalf. ఈ కాంపస్ ఇండస్ట్రీస్ ఏమిటో? ఎక్కడ నుంచి వస్తాయో గవర్నమెంటు వారికే అది అర్థం కావడంలేదు. ఇది ప్రయివేటు రంగం క్రింద ఉన్నట్లా? లేక ప్రభుత్వ రంగంలో ఉన్నట్లా? బహుశా నన్ను వేరుగా అర్థం చేసుకోకపోతే దీనిని అర్ధనారీశ్వర స్వరూపంలో ఉన్న బిల్లుగా చెప్పవచ్చును. ఇందులో మేనేజిమెంటు ప్రభుత్వం వారు చేస్తారా? కాని యిందులో ప్రయివేటు ఇన్‌వాల్వుమెంటు అంటున్నారు.

10-40 గం.ఉ. ఆ తర్జుమాలో యీ గందరగోళం ఉన్నది. ఏది ఎలా ఉన్నప్పటికీ, ఇది ఏ విధంగా చేసినప్పటికైనా అందులో డబ్బు వనరులు మొత్తం చూస్తే ఎక్కువగా ప్రైవేటు వనరుల ద్వారానే డబ్బు సమకూరే మాటలే ఉన్నాయి. ఇది ఇంకో తీరుగా ఉండడానికి వీలులేనివిధంగా ఉన్నది. క్లాజు 25లో—మీకు వచ్చే ఫైనాన్సెస్ ఎక్కడ నుండి వస్తాయో జాగ్రత్తగా చూస్తే అర్థమవుతుంది. All fees and other charges received by the Institute; All moneys received by the Institute by way of grants, loans, gifts, donations, benefactions, bequests or transfers; all moneys received by the Institute in any other manner or from any other source. ఒక్క మాటలో చెప్పాలంటే — డబ్బు అంతా ప్రైవేటు వనరుల ద్వారానే సమీకరించుకోవడం జరుగుతుంది, డబ్బు అంతా ప్రైవేటు వనరుల ద్వారానే సమీకరించుకుని అధికారం తన చేతుల్లో పెట్టుకుని నడిపించే ప్రభుత్వంగా ఉంటుంది అనుకుంటే వాడు పిచ్చివాడే అవుతాడు. డబ్బు ఇచ్చినవాడిదే వాయిస్ ఉంటుంది. అతని మాట చెల్లుతుంది. ఒక విధంగా చెప్పాలంటే, ప్రభుత్వం యొక్క ముసుగులో ఒక ప్రైవేటు సంస్థను మనం స్థాపిస్తున్నాము. ప్రభుత్వ

రక్షణ క్రింద, గొడుగు క్రింద ప్రైవేటు సంస్థను ప్రోత్సహిస్తున్నాము. నాకు అర్థంకాని మరొక విషయం ఏమిటంటే–ఒక యూనివర్సిటీ పెట్టినప్పుడు అఫిలియేటెడ్ కాలేజెస్ ఏమైనా ఉన్నాయా ? జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ బిల్లు పాసు చేసినప్పుడు కొన్ని ఇంజనీరింగుకాలేజీలు అఫిలియేట్‌గా ఉంటున్నాయి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంకు కూడా అఫిలియేటెట్ చేసిపెట్టారు. దీనికి ఏముంది ? క్రింది స్థాయిలో కాలేజెస్ లేకుండా ఒకేసారి యూనివర్సిటీ పెట్టడం బాగా లేదు. లేక ఓపెన్ యూనివర్సిటీ మాదిరిగానే ఫంక్షన్ కాబడుతుందా ? దీని కర్రికులం చూసినా, ఫంక్షన్స్ చూసినా, వేరే విధంగా చూసినా ఓపెన్ యూనివర్సిటీ లాగా పనిచేసేటట్లు లేదు. ఇంత అవకతవకలతో యీ బిల్లు మనకు ఇక్కడ కనిపిస్తున్నది. మరొక బాధాకర విషయమేమిటంటే–ఇందులో ఎక్కడకూడా ప్రజాస్వామిక వాసన లేదు. అదే నామినేషన్స్ - పోనీ, ప్రాథమిక దశలో పెట్టుకున్నా తరువాత ఎలక్షన్స్ పద్ధతి ఉంటుంది. ఆ పద్ధతి ఇక్కడ ప్రిస్క్రయిబ్ చేయలేదు. దురదృష్టం ఏమిటంటే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఇందులో స్థానం లేదు. అన్నీ నామినేషన్సే. ఇది ఏ విధంగా కూడా ప్రజాస్వామ్య వాసన లేశమాత్రంగానైనా లేనందుకు శుంతవ్యం కాదు. విద్యార్థుల యొక్క అడ్మిషన్స్ ఎలా జరుగుతున్నాయి. మెరిట్, ఎంట్రన్సు ఎగ్జామ్స్ ఉన్నాయా ? క్వాలిఫికేషన్సు ఏమిటి? ఇలాంటివి కూడా ఇందులో లేకపోవడం ఆగమ్యగోచరంగా ఉంది. తోటిసభ్యులు రూలు అవ్ రిజర్వేషన్ గురించి చెప్పారు. దాని గురించి ఎక్కడా లేదు. పైగా, మరొకచోట క్లాజులు 6–9లో గవర్నమెంటు కౌన్సిల్, గవర్నింగు కౌన్సిలు అని రెండు రకాలు పెట్టారు. అది తెలుపు మిస్టేక్ ఏమో చూసుకోండి. 9వ క్లాజులో ఉన్న పేరాను కూడా చూసుకోవాలి ? ఇదివరకు మనం ప్రైవేట్ కాలేజిలకు కొన్ని షరతులు విధించాము. మొత్తం సీట్లలో 60 శాతం మీకు ఇస్తాము 40 శాతం మాకు ఇస్తే అన్నారు. అప్పుడు యీ ప్రభుత్వము ఒప్పుకోలేదు. దాని ఫలితంగా కర్నాటక, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. ఒక విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను - వాసవి ఇంజనీరింగు కాలేజి ఉన్నది. మిగతా కాలేజీలకు ఇచ్చినట్లుగానే 60 శాతం సీట్లు పెంచుకోడానికి జీవోలో వారికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు. ఈరోజున తెలంగాణా ప్రాంతంలో ఇది ఒకటే ఉన్నది యీ సంవత్సరం సీట్లు పెంచుకోవడానికి ఇవ్వలేదు. ఆబ్జెక్ట్సు అండ్ రిజన్స్‌లో ఒక మాట అన్నారు. The available State resources are inadequate to meet our increasing demand for higher education in general and professional education in particular. ఇప్పటికైనా ప్రభుత్వం పునరుద్ధరించడానికి ఒప్పుకుంటుందా ? ఈ బిల్లును మీరు ఒక వైపున చీఫ్ మినిష్టరుగారు ఛాన్సలర్‌గా వారు నామినేట్ చేసినవారే. వైస్‌ఛాన్సలర్‌గా ప్రభుత్వానికి సంబంధించిన వారే ఉన్నప్పుడు గవర్నింగు కౌన్సిల్ గాని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గాని, ఇతర కౌన్సిల్‌గాని ఏమైనా పేరుకు మాత్రమే.

The available State resources are inadequate to meet our increasing demand for higher education in general and professional education in particular. అంటే, దీన్నిబట్టి అర్థమవుతున్నది. మన దగ్గర డబ్బులు లేవు. అని ప్రైవేటు ఇన్‌వాల్వుమెంటు ఎంకరేజ్ చేయాలని మీరు లక్ష్యాల్లో చెప్పినప్పుడు ఇది ఖచ్చితంగా గవర్నమెంటు గొడుగు క్రింద ప్రైవేటు సంస్థయని విదితమవుతుంది. నేను మొదలే మనవి చేశాను. ఇంజనీరింగులో అనేక రకాలుగా ఫాకల్టీసు ఉన్నాయి. మెకానికల్, సివిల్, అలాగే ఎలక్ట్రానిక్స్ అన్ని కూడా పెట్టుకోవచ్చు మెడికల్ కోర్సెస్ ఉన్నాయి, మేనేజ్‌మెంటు కోర్సెసు ఉన్నాయి. వీటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడ? ఉదా:–మీ దగ్గర చేరుతున్న వందలాదిమంది విద్యార్థులకు ఏ ఇండస్ట్రీసులో పంపుతారు? వారు సంపాదించుకోవడానికి ఏ హాస్పిటల్ కు పంపుతారు? 'అపోలో' హాస్పిటలుకు పంపుతారా? ఒక ప్రత్యేక మెడికల్ కాలేజీ వారికి సాధ్యమవుతుందా? కాని మీరు పంపలేరు. While learning, they are being enable to learn. అది ఎలా సాధ్యమవుతుంది? ఇవన్నీ పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. 600 ఎకరాలభూమిని మనం ఇస్తున్నాము. ఒక కోటి రూపాయలు నీడ్‌మనీగా ఇస్తున్నాము. ఇవన్నీ చూస్తే ఈ బిల్లు చేయకుండా ఉంటే పనికి రానిదని కొట్టివేయడానికి వీలులేదు. అందుకని ఇది కక్కలేము–ఆమోదిస్తే మ్రింగలేము కాబట్టి దీన్ని సెలక్టు కమిటీకి పంపించడం ఉత్తమ మార్గంగా కనిపిస్తున్నది. దయచేసి ముఖ్యమంత్రిగారు సమయానికి వచ్చారు. అస్తవ్యస్త పరిస్థితుల్లో దీన్ని ఆమోదించే పద్ధతి చేస్తే 'గ్రహణం పట్టిన బిడ్డ' ఎలా ఉంటుందో ఆ విధంగా యీ సంస్థ మిగిలిపోతుంది. దీనికి ఏమి ఇన్‌వాల్వుమెంటు ఉండదు. ప్రధానంగా, ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీన్ని సెలెక్టు కమిటీకి నివేదించాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):—శ్రీ ఓంకార్ గారు దయచేసి ముఖ్యమంత్రిగారు సమయానికి వచ్చారన్నారు. I feel it is my duty to reply to him through you. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వ మేధాసంపత్తిలో పుట్టిన వ్యవస్థగా మీకు మనవి చేస్తున్నాను. ఇది వరకు, మేము తొలి దినాలలో క్యాపిటేషన్ ఫీజు రిమూవ్ చేశాము. విద్యా అమ్మకం దుర్వినియోగం సమాజంలో ఉండకూడదని అనాడు నిషేధించడం జరిగింది. ఆ తరువాత, ఇక్కడ మామూలుగా దొరకకపోతే, వాగు స్టడీస్ కోసము ఇతర రాష్ట్రాలలో కొన్ని, కొన్ని విద్యలలో లక్షలకు లక్షలు క్యాపిటేషన్ ఫీజు ఇచ్చి చదువుతున్నారు. ఈ విధంగా మన వారికి అవకాశాలు, సక్రమంగా కలుగచేస్తే బాగుంటుంది. లేకపోతే, కోట్లకొలది రూపాయిలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నాయి. మన రాష్ట్రంలో క్యాపిటేషన్ లేదనేటటువంటి బిల్లు పెట్టడం వల్ల మనకు కొంత అన్యాయం జరిగిందని, ఆర్థికంగా ఉన్నవారు, మన పిల్లలందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని కొంత మంది మిత్రులు కొన్ని విషయాలను నా దృష్టికి తేవడం జరిగిందని మనవి చేస్తున్నాను. దీని విషయంలో పూర్తిగా ఆలోచించడం

జరిగింది. ఈ విధానాన్ని ఏ విధంగా మనం మార్చాలి? ఏ విధంగా విద్యకు సరైన ప్రాధాన్యత, విజ్ఞత కలుగచేయాలనేటటువంటి దాన్ని గురించి ఒక రెండు, మూడు సంవత్సరాలుగా కృషి చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

దీని విషయంలోనే అన్ని యూనివర్సిటీస్ యొక్క వైస్ ఛాన్సలర్లతో 10-50 గం. కన్‌సల్ట్ చేయడం జరిగింది. అదే విధంగా ఇదివరకు ప్రభుత్వానికి విద్యావిధానంలో ఉదయం సలహాదారుగా వున్నటువంటి రామకృష్ణగారిని హైయర్ ఎడ్యుకేషన్ వారిని, పెద్దలు అందరితో కమిటీ వేసి, వారిని రిపోర్టు యివ్వవలసిందిగా కోరడం జరిగింది. విద్య కేవలం విజ్ఞానదాయకంగా వుండాలి. కేవలం విద్య అనేది సంపన్న వర్గాలకు మాత్రమే కాదు, పేద వర్గాలకు కూడా కలగాలి కాబట్టి, ఈ అభిప్రాయం లేత మనస్సుల్లో, మస్తిష్కాల్లో రావాలనే అభిప్రాయంతో, మంచి విధానం సూచించ వలసిందిగా నేను కోరడం జరిగిందని మనవి చేస్తున్నాను. తొలిసారిగా, ప్రప్రధమంగా ఈ దేశంలోనే ఆదర్శప్రాయమైన విధానం 'ఎర్నింగ్ వైల్ లెర్నింగ్' మీరు చదువుకుంటున్నప్పుడే మీరు సంపాదించండి. వ్యక్తిత్వం సంపాదించుకోండి. కేవలం మీ తల్లిదండ్రులు కోటీశ్వరులు అయినంత మాత్రాన మీకు విద్యా ప్రాప్తం ధారాదత్తం కాకూడదు పేదవారు అయినంతమాత్రాన వారికి విద్య నిషేధం కాకూడదు. ప్రతివారూ జాతీయాభివృద్ధి కోసం, మన పురోభివృద్ధి కోసం కృషి చేయాలి. ఆ కృషితో వారు సంపాదించుకొని స్వేచ్ఛగా, స్వతంత్రంగా కావలసినటువంటి విద్యా విధానాన్ని అవలంబించుకోవడమే ఆదర్శంగా వుంటుంది నూతన జాతి ఆవిర్భవిస్తుంది. భవిష్యత్ పౌరులు అందరూ కూడా ఒక విధానంతో గౌరవంగా మేము సంపాదించుకొని మేము చదువుకున్నాము. మా జాతిని మేము పెంపొందించాము. మా దేశ గౌరవాన్ని, దేశాభివృద్ధిని పెంపొందించాము అనే విధానంలో వారికి ప్రత్యేకత కలుగుతుంది విద్యవల్ల అనే భావంతో దీని సృష్టికి ఆది కారణం, మూల కారణం, తొలి కారణం అని మీ అందరికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడు మన విద్యాలయాల్లో మెరిట్ లిస్టు పెట్టాము.

(అంతరాయం)

అయ్యా, మీరు అక్కర లేదు అంటే నేను చెప్పను. ప్రభుత్వపరంగా నేను చెప్ప వలసిన బాధ్యత వుంది. చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I):—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ సి. నర్సిరెడ్డి :— వారు చెబితే తప్పు ఏమి వుంది? చెబితే దాని అర్థం చేసుకుందాము. ముఖ్యమంత్రిగారు చెబితే మనం వినవద్దా?

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. పు 38 నెం. ఎల్.ఎ బిల్లు).

శ్రీ యన్. టి. రామారావు :— మనం మెరిట్ విషయంలో ఎగ్జామినేషన్ పెట్టాము. విద్యార్థులు మెరిట్ లిస్టులో ఒకటి, రెండు, మూడు అట్లా వెయ్యి మంది వున్నారు. ఈ నాడు వున్న విధానం ప్రకారం వారికి ఏ ఆరువందలో, ఐదువందల రూపాయలో యివ్వగలుగుతాము. మిగతా వారికి ఉన్నత విద్యనభ్యసించడానికి అవకాశాలను కలిగించలేక పోతున్నాము. వారిలో కొందరు, కొన్ని కారణాల వల్ల మెరిట్ రాని వారు వుండవచ్చు. ఆ నాడు తలకాయ నొప్పి రావచ్చు, జ్వరం రావచ్చు. లేకపోతే గృహంలో యిబ్బందులు కలిగి వుండవచ్చు. ఎన్నో రకాలైన విధానాలతో వారు సరిగా ఆన్సర్ చేయడానికి అవకాశం లేకపోవచ్చు. కాబట్టి వారికి మరో అవకాశం కలిగిద్దాము. ఎక్కడికో పోయి, కోట్ల రూపాయలు వెచ్చించి చదువుకునే దుర్గతి మన విద్యార్థులకు పట్టే దానికంటే, ఎవరయితే పాస్ అవుతారో, వారికి ఆరు నెలల శిక్షణ యివ్వాలి. కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ వారికి మరలా పెట్టి, అన్ని అవకాశాలూ సమర్థవంతంగా సమన్వయం కలిగించబడతాయి కాబట్టి వారిలో ఎవరికైతే 50 మార్కులు వస్తాయో వారందరికి ప్రవేశం కలిగించాలి. మన విద్యార్థులు గౌరవంగా, అత్యంత ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం వారికి యివ్వాలి అనే అభిప్రాయంతో ఇది ఎంతో అభ్యుదయకరంగా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయించింది, ఈ బిల్లును తయారు చేసిందని తమకు సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం 600 ఎకరాల భూమిని ఈ విషయంలో మంజూరు చేసింది. ఇది స్వయంప్రతిపత్తితో ప్రభుత్వానికి భారం కాకుండా టూరీ సెల్ఫ్ సస్టెయినింగ్ అండ్ సెల్ఫ్ మెయినటెనింగ్ యిన్‌స్టిట్యూషన్ ప్రభుత్వం మాత్రం ప్రథమంగా 600 ఎకరాల భూమి, ముక్కోటి రూపాయలు మంజూరు చేసిందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు రాకపోవడం వల్ల, డబ్బు ఖర్చు పెట్టడం గాని, 600 ఎకరాల్లో సరి అయినటువంటి విధానంలో విభాగాలను ఏర్పచడం గాని, నియమించడం గాని జరుగలేదని మనవిచేస్తున్నాను. ఈ యొక్క ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్‌లో 3 భాగాలు వున్నాయి. (1) మెడికల్ కోర్సు (2) ఇంజనీరింగ్ కోర్సు (3) మేనేజిరియల్ కోర్సు. మెడికల్ విభాగంలో పూర్తిగా అక్కడ ఒక కాంప్లెక్స్ హాస్పిటల్, ప్రభుత్వానికి కావలసిన మందులు తయారు చేసే ఫ్యాక్టరీ ఒకటి వుంటుంది. ఎందుకంటే వారికి సంపాదించుకునే అవకాశాలను కలిగించాలి. ఎవరయితే మెడిసిన్ చదువుతున్నారో, వారు ఒకటి, రెండు సంవత్సరాల్లో ఫార్మస్యూటికల్ వర్క్‌షాప్‌లో పని చేయడం, సంపాదించడం జరుగుతుంది. బయటి వారు అక్కడ పని చేయడానికి వీలు లేదు. అదే విధంగా కాంప్లెక్స్ హాస్పిటల్స్ 1250 బెడ్సుతో నిర్మించడానికి ఏర్పాటయిందని తమకు మనవి చేస్తున్నాను. 3, 4, 5 సంవత్సరాల్లో హౌస్ సర్జన్స్‌గా వీరందరూ వెళ్లి (స్పెషలిస్టులు వేరే వున్నప్పటికి) స్పెషలిస్టుల దగ్గర తరిఫీదు అయి, సంపాదించే అవకాశం కూడా వీరికి కలగాలి. బయటి వారు ఆ కాంప్లెక్స్‌లో అడుగు పెట్టడానికి వీలు లేదు. ఈ విధానంలో క్రమశిక్షణతో, పటిష్ఠంగా,

ఆదర్శంగా తయారు చేయబడిన వ్యవస్థగా మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. స్వయంపోషకం, అదే స్వయంపోషకాన్ని ఆపాదించుకొని పిల్లలు కూడా స్వయం పోషకులు కావడం, అదే చిత్రమైన విధానంలో మా విధానం ప్రకారం ఆదర్శవంతంగాతయారు చేయడం, వారి బాధ్యతను వారు గుర్తించే ట్లు చేయడం, జాతీయాభివృద్ధిలో వారిని నిమగ్నులను చేయడం, ఇదంతా కూడా ఆదర్శవంతమైన విధానంగా తయారు చేసి గౌరవనీయమైన సభ ముందు వుంచడం జరిగింది. ఇటువంటి అభ్యుదయకరమైన విధానాలకు సభ పూర్తిగా మద్దతునివ్వాలని ప్రభుత్వం తరఫున వారిని నేను వేడుకుంటున్నాను.

డాక్టర్ మహమ్మద్ విజారత్ రసూలు ఖాన్:— సర్టెన్ క్లారిఫికేషన్ సర్.

శ్రీ కె. ప్రభాకరరావు :— అధ్యక్షా, వారు శాలియంట్ ఫీచర్స్ ఆఫ్ ది బిల్ గురించి చెప్పారు. సభ్యులు మాట్లాడిన దానికి విద్యాశాఖ మంత్రిగారు వివరణ యిస్తే బాగు టుంది. దీన్ని సెలెక్టు కమిటీకి రిఫేర్ చేస్తే బాగుంటుం దనేది సభ్యుల ఏకాభిప్రాయం. ఇందులో వున్న అనేక లూఫ్‌హోల్స్‌ను సభ్యులు రెయిజ్ చేశారు. ఆ లూఫ్ హోల్స్ గురించి జాగ్రత్తగా స్టడీ చేయవలసిన అవసరం వుంది. రేపు ప్రొద్దున కోర్టుకు వెడితే స్ట్రక్ డౌన్ కాకుండా వుండా లంటే సెలక్ట్ కమిటీకి పంపించండి. నెక్ట్స్ సెషన్‌లో పాస్ చేసుకోవచ్చు. ఈ బిల్లును పూర్తిగా స్టడీ చేస్తే బాగుంటుంది. ఎక్స్‌పీరియన్స్ పీపుల్‌కు, ఎక్స్‌పిరియన్స్ సిటిజన్‌కు సెలక్ట్ కమిటీలో అవకాశం యిచ్చి వారి వ్యూస్‌ను తీసుకొని మనం చట్టం తీసుకువస్తే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

సెలక్టు కమిటీకి పంపవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:—అధ్యక్షా, నేను గౌరవనీయమైన సభకు తమద్వారా మనవి చేస్తున్నాను. మూడు, నాలుగు నెలల్లో ఎన్నికలకు వెళ్ల బోతున్నాము. ఇది సెలక్టు కమిటీ వల్ల ఈనాడు తేలేది కాదు. మా విధానాలను ఈనాడు బిల్లు పూర్వకంగా రూపొందించాలి. రేపు మా విధానాలు తప్పు అయితే మాకు ప్రజలు మద్దతు యివ్వరు. మేము వెళ్ళిపోతాము. రేపు మీ విధానాలు మంచివి అనుకుంటే మీరు పరిపాలనలోకి రండి. మీరు ఎమెండ్‌మెంట్ తెచ్చు కోండి. నో సెలక్టు కమిటీస్ యిట్ ఆల్. సెలక్టు కమిటీ వేయవలసిన టైమ్ లేదు ఈనాడు. మీ అందరికి తెలుసు. ఎన్నికల బిల్లు విషయంలో ఎప్పుడు వేశాము? సెలెక్టు కమిటీని ఎప్పుడు నియమించాము? ఇంతవరకు చేయలేక పోయాము. మా తప్పు కావచ్చు. దాని విషయంలో మేము ఏమి అడగడంలేదు. మా ప్రభుత్వ విధానంగా మేము ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము. ఆ బిల్లులో తప్పు వుంటే రేపు ప్రజలు మాకు మద్దతు యివ్వరు. మేము ఆ బిల్లుతో ప్రజల ముందుకు వెడతాము.

శ్రీ కె. ప్రభాకర రావు:—వన్ మంత్ అని డెడ్ లైన్ పెట్టండి. ముఖ్య మంత్రిగారు, దయచేసి పెంస్టిగా తీసుకురాకూడదు. ఆలోచించండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:—మేము చేసిన డిస్కషన్ అంతా వేస్టేనా?

11-00 గం. ఉ. (ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఇందాక డిస్కషన్ టైములో ముఖ్యమంత్రి గారు లేరు. ముఖ్యమంత్రిగారు వచ్చి రిప్లయి యిచ్చారు.

Sri N.T. Rama Rao:—I have told the basic philosophy of the political parties. వారి అభిప్రాయం చెప్పమని కోరుతున్నాను. This is the basic philosophy of the Telugu Desam Government.

డాక్టర్ ఎమ్. వి మైసూరారెడ్డి:—తెలుగుదేశం బేసిక్ ఫిలాసఫీ అన్నారు. ఈ శాసనసభలోని రూల్స్, ప్రొసీజర్ ప్రకారం బిల్లు ఇనిషియేట్ చేయడం, డిస్కషన్ అయిన తరువాత మంత్రిగారో, ముఖ్యమంత్రిగారో రిప్లయి ఇవ్వాలి. అవి అన్నీ మాకు ఏమీ లేదు, సెలక్టు కమిటీ లేదు అంటే ఈ బుక్ ఎందుకండీ?

శ్రీ ఎన్.టి. రామారావు:—వారి అభిప్రాయాలు చెప్పమనండి, దానికి ఏమీ అభ్యంతరం లేదు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:—మీకు అవసరం అయినప్పుడు రూల్స్, ప్రొసీజర్ ప్రకారం మా నోరు నొక్కడానికేనా, లేకపోతే శాసనసభ సక్రమంగా జరిగే దానికా! మీరు రూలింగ్ ఇవ్వండి.

న్యాయశాఖామంత్రి (శ్రీ సి. ఆనందరావు):—ప్రభుత్వ అభిప్రాయం చెప్పాము.

శ్రీమతి వరదా సరోజ (సెక్కులి):— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లును విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టారు. దీనికి మేమంతా కూడా అభినందిస్తున్నాము. ఎందుచేతనంటే ఇది ఒక వినూత్నమైన బిల్లు. ఇది మన దేశములో ఇంతవరకూ ఎక్కడా లేదు. ప్రప్రథమంగా మన ఆంధ్ర దేశంలోనే దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. దీనికి మనం ఎంతగానో అభినందించాలి ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశము ఏమిటంటే ముఖ్యంగా ఈనాడు వృత్తి విద్యకోసం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నాము. విద్యావంతులు అందరూ కూడా వృత్తి విద్య వైపు పరుగెడుతూ ఉన్నారు. కేవలం విద్యనే అభ్యసిస్తే అది పొట్ట పోషించదు. వృత్తి విద్య ఉండాలని చెప్పి ఈ రోజు ఇంజనీరింగ్ కాలేజీలకు, మెడికల్ కాలేజీలకు వెళ్ళాలంటే విద్యార్థులకు అవకాశం కలగడం లేదు. మరి ఇక్కడి విద్యార్థులు ఈ కోర్సులకు ఇతర రాష్ట్రాలకు వెడుతున్నారు. అటువంటి అవకాశం మన రాష్ట్రంలోనే మన

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు, (1989 సం. పు 33 నెం. ఎల్.ఎ బిల్లు).

విద్యార్థులకు కల్పించాలనే ముఖ్యోద్దేశముతో ఈ రోజు వృత్తి విద్యా సంస్థను శేవడానికి బిల్లు ప్రవేశపెట్టారు. అంతే కాకుండా విద్యా ప్రమాణాలు పెంచాలి. ఎక్కువగా రీసెర్చి చేయాలి. ఈ రోజు ఇంజనీరింగ్‌లో కాని, మెడిసిన్‌లో కాని ఎక్కువగా రీసెర్చికి అవకాశం కల్పించాలి. ఉత్తమ ప్రమాణాలు కలిగి ఉండాలి. మనయొక్క కాబోయే డాక్టర్స్, ఇంజనీర్స్ మన రాష్ట్రంలోనే ఎక్కువగా ఉత్తమమైన విద్యను అభ్యసించాలి. వారు ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా మన రాష్ట్రములోనే వారికి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశముతో మన ముఖ్యమంత్రిగారు శ్రీ నందమూరి తారక రామారావుగారు ఈ బిల్లుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ఈ రోజు ప్రవేశపెట్టారు. దీని యొక్క ఉద్దేశం ఏమిటంటే విద్యార్థులు ఆర్థికంగా ఉన్నవారు లేనివారు కూడా ఈ రోజు చదువుకుంటూ ఇంకొకవైపు వృత్తి చేసుకుంటూ ఉండే సిద్ధాంతముపై వారికి ఈ రోజు ఈ సదుపాయం కలుగచేస్తున్నారు. కేవలం మెరిట్ మీదే కాకుండా చాలా మందికి ఆర్థిక లోపం ఉంటుంది. ఆర్థికంగా ఉన్నవారు లేనివారు ఉన్నారు. లేనివారి కోసం కూడా ఈ అవకాశాలు వారు వృత్తి చేసుకొని చదువుకోడానికి ఈ వ్యవస్థలో అవకాశం ఉంటుంది. ఇటువంటి మంచి బిల్లును మనందరం సమర్థించాలి. ఎందుకంటే మనము చూస్తున్నాము. ఇంజనీరింగ్; మెడిసిన్, ఎమ్. బి. ఎ. కోర్సులకు ఎక్కడా కూడా సీట్స్ లేవు. అందుచేత విద్యార్థులు ఈ రోజు నిస్పృహతో ఉద్యోగాలు లేక వీధులు పట్టి అల్లాడుతున్నారు. మనము ఒక ప్రక్క విమర్శిస్తున్నాము. ఈ రోజు మనకు అవకాశం వచ్చింది మనమంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని మన బిడ్డలను, మన సోదరులను వృత్తి విద్యా సంస్థలలో చేర్పించి వారు మంచి ఉన్నత వృత్తి విద్యను అభ్యసించడానికిఅవకాశం కల్పించాలి. అప్పుడే మన రాష్ట్రంయొక్క పేరు కాపాడగలమని చెపుతున్నాను. ఇంతేగాకుండా మీ అనుమతితో కొన్ని సవరణలు తెలియజేస్తాను. ఈ బిల్లులో ఎలక్టెడ్ బాడీస్ లేవు. ఒక ఎలక్టెడ్ బాడీకి రిప్రెజెంటేటివ్స్‌గా ఉండేదానికి చదువుకొనే వారికి ఇందులో ప్రాతినిధ్యం కల్పించాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్, ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి ఈ సంస్థలో ప్రాతినిధ్యం కల్పించాలి. దీనికి యు. జి. సి. పర్మిషన్ కూడా ముందుగానే తీసుకొని ఉంటే చాలా మంచిది. మరి దీని గురించి ప్రభుత్వం చాలా సహాయం చేస్తోంది. ఒక కోటి రూపాయలు ఇప్పుడే ఇచ్చింది. 600 ఎకరాల స్థలం కూడా ఇస్తోంది. దీనికి తోడు పారిశ్రామిక సంస్థలు, విద్యా సంస్థలను అన్నిటిని దీనితో కలుపుకుంటే దీనిని మంచి సంస్థగా తీర్చి దిద్దడానికి అనేక విధాలుగా ప్రభుత్వం ఈ బిల్లులో అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని తప్పకుండా ఉపయోగించుకొని ఇది ఒక వ్యాపార సంస్థగా కాకుండా ప్రజా ఉపయోగకరంగా వృత్తి విద్యను సామాన్య జనానికి కూడా అందించే విధానంగా ఉండాలని, ఈ బిల్లును రూపొందించుకోవాలని ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

1989 సం.వత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. వ 38 నెం. ఎల్.ఎ బిల్లు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఈ సభను 15 నిముషాలు వాయిదా వేస్తున్నాను.

సభ ఉదయం 11–05 గం.లకు వాయిదా పడినది.

(సభ తిరిగి ఉదయం 11–51 గం. లకు సమావేశమైనది.)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

## 1989 సం. ఆంధ్రప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు

శ్రీ వి. రాంభూపాల చౌదరి (కర్నూలు):—అధ్యక్షా, గౌరవ ముఖ్య మంత్రి గారు ఎంతో ఆవేశంతో, ఉద్రేకంతో, తెలుగు దేశం పార్టీ నిర్ణయం ప్రకారం ఈ బిల్లును రూపొందించామన్నారు. ఎందుకంటే ఎంతో మంది విద్యార్థులు మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్ళడాన్ని అరికట్టడానికిగాను ముఖ్యంగా ఈ బిల్లును తేవడం జరిగిందన్నారు. 1983లో అప్పుడున్న విధానాన్ని మార్చి ఇదే గౌరవ ముఖ్యమంత్రిగారు సరస్వతిని వ్యభిచరింపచేయ డానికి వీలు లేదని, విద్యను అమ్ముకోవడానికి వీలులేదని అన్న వారే, ఇప్పుడు వారు తమ ఉద్దేశ్యాన్ని మార్చుకొన్నారు. మన రాష్ట్రం నుంచి దాదాపుగా ప్రతి సంవత్సరం 200 మంది విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చేరడానికి వేరే రాష్ట్రాలకు వెళ్ళడం జరుగుతోంది. 1000 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కళా శాలలో చేరడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్ళడం జరుగుతోంది. ఈ సందర్భంగా తమ దృష్టికి ఒక విషయాన్ని తేదలచుకొన్నాను. 200 మంది విద్యార్థులను 1000 మంది విద్యార్థులను ఎకామొడేట్ చేయడానికి ఎగ్జిస్టింగ్ ఇనిస్టిట్యూషన్స్‌లో కేవలం 10 సీట్లు పెంచితే సరిపోతుంది. కాని అది మాత్రమే కారణం కాదని తెలుస్తున్నది. ఈ బిల్లు యొక్క ఆబ్జెక్ట్సు ప్రశంసనీయంగా ఉన్నాయి. కాని ఈ ప్రభుత్వానికి బిల్లులో గల ఆబ్జెక్ట్సుని ఆచీవ్ చేయడం చాలా కష్టం. ఈ ప్రభుత్వం ఎప్పుడూ కూడా ప్రయోగాలు చేస్తూనే ఉంటుంది. దీనిలో భాగంగానే మెడికల్ యూని వర్సిటీ ఏర్పాటు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూని వర్సిటీని ఏర్పాటు చేశారు. మహిళా యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, ఓపెన్ యూనివర్సిటీ, కమీషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, కమీషనరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లను మేథాసంపత్తితో ఏర్పాటు చేశారు. ఈ విధంగా ప్రయోగాలు చేసిన సంస్థలు ఏ విధంగా పని చేస్తున్నాయనే విషయం గౌరవం మంత్రిగారు చెప్పాలి. ఇప్పుడు ఏర్పాటు చేసే యూనివర్సిటీ – ముఖ్యంగా వృత్తి విద్యను ఆధారంగా చేసుకోవడానికి ఏర్పాటు చేసినది. వేరే యూనివర్సిటీల కంటే ఈ యూనివర్సిటీ ఏ విధంగా విభిన్నమైనదనే విషయం మంత్రిగారు చెప్పాలి. ఈ యూనివర్సిటీ ఎచీవ్ చేసే ఆబ్జెక్ట్సు ఏమిటి అనేది వివరించాలి. ఈ బిల్లులో క్లారిటీ లోపించింది. కాబట్టి మంత్రిగారు క్లియర్‌గా వివరించాలి. అట్లాగే ఎర్నింగ్ వైల్ లెర్నింగ్ అన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ వంటి

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 38 నెం. ఎల్ ఏ బిల్లు).

ప్రొఫెషనల్ కోర్సులు చదివే వారు రాత్రిం పగల్లు కష్టపడి చదివితే కానీ డిగ్రీ రాని పరిస్థితి ఉంది. లెర్నింగ్ వైల్ వర్కింగ్ ఎట్లా సాధ్యమవుతుంది? ఎట్లా వర్క్ క్రియేట్ చేస్తారు? ఇప్పటి పాస్ అయిన డిగ్రీ హోల్డర్స్ ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. వేల సంఖ్యలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో రిజిష్టర్ కాబడిన గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. ఇంకా ఇతరత్రా గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. వీరంతా ఉద్యోగాలు లేక నిరుద్యోగంతో బాధపడుతున్న పరిస్థితులలో ఏ విధంగా యూనివర్సిటీలో "లెర్నింగ్ వైల్ వర్కింగ్" అనేది సాధ్యపడుతుంది? ఏ విధంగా కావలసిన సౌకర్యాలు కానీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కానీ ప్రొవైడ్ చెయ్య గలుగుతారు? తెలుగుదేశం పార్టీ మేధాసంపత్తిలో ఏర్పాటు చేసిన అన్ని యూనివర్సిటీలలో కూడా ముఖ్యమంత్రిగారినే ఛాన్సలర్ చేశారు. ఒక అడ్మినిస్ట్రేటరును ఛాన్సలర్ చేస్తే, పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్, ఇంటర్‌ఫియరెన్స్ ఎప్పుడూ ఉంటుంది. అది మంచి ప్రిసిడెంట్ కాదు. కనుక ముందున్నట్లుగా, పాత ప్రిసిడెంట్ భారతదేశంలో చాలా రాష్ట్రాలలో ఉన్నట్లుగా, గవర్నరునే ఛాన్సలర్ చేయాలి. ఈ విషయాన్ని వారు పరిశీలించాలని కోరుతున్నాను. ఒకసారి అడ్మిషన్స్ విషయం పరిశీలిస్తే, ఇది కూడా క్లియరుగా లేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, మహిళలకు పెట్టిన రిజర్వేషన్ ఉంటాయి. మెరిట్ బట్టి సీట్లు ఇస్తారా? డొనేషన్ తీసుకొని ఇస్తారా? వివరించాలి. ఫైనాన్స్ సెల్ఫ్ సపోర్టింగ్‌గా ఉండాలని అన్నారు. అటువంటప్పుడు ఫిలాంత్రఫిస్టు డబ్బుతో పెడతారా? క్యాపిటేషన్ ఫీజు తీసుకొంటారా? క్లియరుగా చెప్పాలి. ఫిలాంత్రఫిస్టులు డొనేషన్స్ ఇచ్చేట్లయితే, వారి పిల్లలకు సీట్లు కేటాయిస్తారా, ఏ విధంగా కొన్ని వందల కోట్ల రూపాయలు కేటాయిస్తారు? డబ్బు ఫిలాంత్రఫిస్టుల నుంచి సేకరించే పద్ధతి పెడితే, వారికి ఏ విధంగా ప్రోత్సాహం, ఇన్‌సెంటివ్స్ ఇస్తారు? ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ మీద ఇంట్రస్టుతో ఇచ్చేవారి నుంచి తీసుకొంటారా? లేక ప్రభుత్వమే డబ్బు అంతా సమకూర్చి ప్రొఫెషనల్ ఇన్స్టిట్యూషన్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసుకోవడానికి సహకరిస్తుందా? మంత్రిగారు చెప్పాలి. ఈరోజుకి ఉన్న మెడికల్ కాలేజీలు, టెక్నికల్, ఇంజనీరింగ్ కాలేజీలు అన్నిట్లో ప్రాపర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని పరిస్థితి ఉంది. మెడికల్ ఎడ్యుకేషన్‌లో సూపర్ స్పెషాలిటీస్ స్ట్రెంగ్తెన్ చెయ్యకుండా, ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగ్గా బడ్జెట్ కేటాయించకుండా ఉన్న పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు చెప్పింది చెయ్యగలరా? అక్కడగల స్టూడెంట్స్‌కి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కి స్కోప్ ఇస్తామన్నారు. ఇదెంతవరకూ సాధ్యమవుతుందో చెప్పాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్‌కిగాను ఏ ఫెసిలిటీస్ ఇస్తారు? లాబరేటరీస్‌లో మోడర్న్ ఎక్విప్‌మెంట్ ఇవ్వాలి. దీనికి కొన్ని వందల కోట్లు ఖర్చవుతుంది. ఏ విధంగా ప్రొఫెషనల్ ఇన్స్టిట్యూషన్స్‌ని స్టెబిలైజ్ చేస్తారు? ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చూడాలి. ముఖ్యమంత్రిగారు ఏ పరిస్థితిలో సెలెక్టు కమిటీ వెయ్యము అన్నారు. మరొకసారి పునఃపరిశీలించి [illegible]

12-00 గం.
మ. శ్రీమతి వై. సీతాదేవి:-- అధ్యక్షా, నరసింహారెడ్డిగారికి, రాఘవరెడ్డి గారికి గంగినేని వెం కటేశ్వరరావుగారికి, విద్యాసాగర్ రావుగారికి, రసూల్ ఖాన్ గారికి, నర్సిరెడ్డిగారికి, ఓంకార్ గారికి నా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను. రాంభూపాల్ చౌదరిగారికి, సరోజగారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ బిల్లును క్షుణ్ణంగా చర్చించిన మీదట ప్రవేశపెట్టడం జరిగిందని మనవిచేస్తూ, ప్రస్తుతం సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం లేదని కూడా మనవి చేస్తున్నాను. దీనిగురించి కొన్ని అభిప్రాయాలు వ్యక్తపరిచారు. అవన్నీ పరిశీలనలోకి, పరిగణన లోకి తీసుకోవడం జరుగుతుంది. ప్రత్యేకంగా దీనిలో క్వాలిఫికేషన్ ఫీజు కాంట్రరీగా ఉండడం లేదు. ప్రత్యేకంగా దీనికి సెల్ఫ్ సఫిషియంట్ అటానమస్ బాడీగా గుర్తిస్తాము. అదే విధంగా రన్ చేస్తాము. గవర్నింగ్ కౌన్సిల్‌కి ఖచ్చితంగా పాలసీ మేకింగ్ డెసిషన్స్ ఉన్నాయి కాబట్టి అటానమీ మెయిన్ టెయిన్ అవుతుంది. ఇది మెయిన్‌గా సెల్ఫ్ సఫిషియంట్. నిధులు ఎక్కడి నుంచి సమకూరుస్తారని వారు అన్నారు. అది కూడా ఇందులో క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. ఇండస్ట్రియలిస్టులు, వాలంటరీ ఏజెన్సీస్, ధర్మదాతలూ దానదాతలూ, ఎవరయితే విద్య కోసం వాడు చేయాలనీ, హయ్యర్ ఎడ్యుకేషన్ క్రియేట్ చేయాలనీ అనుకున్న వాళ్ళందరికీ దీని ద్వారా అవకాశం కలుగుతుంది. అదేవిధంగా ఇందులో రిజర్వేషన్స్ పాటించడం జరుగుతుంది. ముందు యాప్టిట్యూడ్ టెస్టు పెట్టడం జరుగుతుంది అప్టిట్యూడ్ టెస్టు పెట్టాక అందులో పాసయినవాళ్లకు 3 నుంచి 6 నెలల వరకూ రిఫ్రెషర్ కోర్సు పెట్టడం జరుగుతుంది. ఆ కోర్సు అయిన తరువాత స్క్రీనింగ్ పెట్టిన తదుపరి, ఎవరి కయితే ఇంటరెస్టూ, అప్టిట్యూడ్ ఎక్కువగా ఉంటుందో ఎవరయితే సెలక్టు అవు తారో వారికి ఎంప్లాయిమెంటుతో బాటు వారికి అడ్మిషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ది సిస్టమ్ ఆఫ్ ఎర్న్ వైల్ లెర్నింగ్ అన్న కాన్‌సెప్టు ఈజ్ ఏ వెరీ గుడ్ కాన్‌సెప్టు. ఎలా ఎర్న్ చేస్తారు? ఎట్లా చేస్తారన్న సమస్య వచ్చినప్పుడు ఆ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా స్టూడెంట్సు అందరూ కూడా irrespective of caste or creed... rich or poor... They are made to earn and made to live on their earnings ఇందులో ఇండస్ట్రియల్ లైన్ ఆఫ్ హాస్పిటల్ యాజ్ వెల్ యాజ్ ఇంతాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు hospitals and concerned these things will be tied up self study ప్రత్యేకముగా ఈ ఇన్‌స్టిట్యూట్స్ కోసం. ప్రత్యేకంగా ఇందులో చదువుకొనే వాళ్ళకందరికీ కూడా ఉద్యోగ అవకాశం కల్పించబడుతుంది. అదే విధంగా ఇవ్వాళ సెల్ఫ్ స్టడీస్‌లో ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాంలో చాలాచోట్ల రాణించలేకపోతున్నారు కాబట్టి స్టూడెంట్సు అందరూ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో రాణించాలన్న మెయిన్ ఎయిమ్‌గా పెట్టుకొని యిది చేయడం జరిగింది. ఇందులో ఛాన్సలర్ ఈజ్

సి. ఎం. అన్నారు. మిగతా యూనివర్సిటీస్‌కి కూడా చాలాచోట్ల — it may not be Governor is a Chancellor చాలా యూనివర్సిటీస్‌కు చాలా చోట్ల అనేక రకాలైన చాన్సలర్స్ ఉన్నారు. If you take Delhi University or Visvabharathi University, the Prime Minister is the Chancellor సో ఇలాంటివన్నీ కూడా కొన్ని ముఖ్యంగా పెట్టుకొని దీనివల్ల అవరోధాలు కలుగుతాయని చెప్పి భావించవలసిన అవసరం కూడా లేదు. అదే విధంగా ఇవ్వాళ యిది గ్రాడ్యుయల్‌గా స్టార్ట్ చేసి దీనిని పెద్దఎత్తున మార్పు తీసుకువచ్చి "ఎర్న్ వైల్ లెర్నింగ్" అన్న సిస్టం ఇంట్రడ్యూస్ చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను. స్టాట్యూటరీ బాడీస్ లైక్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ . . . . . .

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, మేము తరువాత అడిగేది అడగుతాము కానీ ఒక పాయింట్ క్లారిఫై కావాలి. రెలవెంట్‌గా వుంటుందని అడుగుతున్నాను. హౌ టు ఎర్న్ అన్న దానిమీద యింకా ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయాలి అంటున్నారు అంటే they are not definite about that. కొంచెం క్లారిఫై చేసి చెప్పండి.

Smt. Y. Sita Devi :— Where Engineering is concerned, industrial tie up will be there. We will also establish industries for the particular subjects. మెడికల్ ప్రొఫెషన్‌కి మెడికల్‌రు సంబంధించిన హాస్పిటల్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి దానికి సంబంధించిన ఇండస్ట్రియల్ టై అప్స్ కూడా యివ్వడం జరుగుతుందని యిందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మీకు నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మీరు ఒక డౌట్ ఎక్స్‌ప్రెస్ చేసారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ మెడికల్ సైన్స్ రికమెండేషన్ కావాలని అడుగుతున్నారు. అది కూడా తీసుకోవడం జరిగింది. వారి ద్వారా తీసుకొన్న తరువాతనే డిగ్రీస్ ఇవ్వడం జరుగుతుంది.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి :— బిల్ మీద ఎక్స్‌ప్లనేషన్ అడుగుతున్నాను ఎర్నింగ్ అనే దానికి మెడికల్ ప్రొఫెషన్ గురించి ఒక కాలేజీ పెడతాము అన్నారు. దానికి టై అప్ హాస్పిటల్ చేస్తామన్నారు. మెడికల్ కాలేజీలో మొదటి సంవంవత్సరం, రెండవ సంవత్సరం, మూడు, నాలుగు, అయిదవ సంవత్సరం ఉన్నాయి. మళ్ళీ హౌస్ సర్జన్సీ చేస్తారు. ఇప్పుడు జనరల్‌గా జరుగుతున్న విధానం ఏమంటే హౌస్ సర్జన్సీ చేసేటప్పుడు ఆయన హాస్పిటల్‌లో పని చేస్తాడు. ఆయనకు హానరోరియం పే చేస్తున్నారు. 1, 2, 3, 4 సంవత్సరాలలో అనాటమీ, బయో కెమిస్ట్రీ ఒక సంవత్సరం ఉంటుంది. తరువాత ఫార్మకాలజీ జరుగుతుంది ఒక సంవత్సరం, తరువాత పేథాలజీ, బాక్టీరియాలజీ ఒక సంవత్సరం వుంటుంది. మెడికల్ సర్జరీ,

గైనకాలజీ ఈ విధంగా ప్యాటర్న్ వుంటుంది మెడికల్ కాలేజీలో. ఈ కోర్సెస్‌లో స్టూడెంటు క్లాసెస్ తీసుకొంటున్నప్పుడు how he will be connected to the hospital ఆయన పని ఏమిటి? ఆయన ఏ విధంగా పని చేస్తాడు. అనాటమీ, ఫిజియాలజీ చదివే స్టూడెంటు మూడవ సంవత్సరంలో వుంటాడు. అనాటమీ, ఫిజియాలజీ మెడికల్ కాలేజీలో చదువుతూ వుంటాడు. What is the work he is going to do in the hospital and how the hospital will pay the salary or honororium to the students ?

శ్రీమతి వై. సీతాదేవి :—ఆ డౌట్ వారికి ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే చదువుకుంటూ ఏ పని అయినా, ఏ కార్యక్రమం అయినా చేయవచ్చు. There are no dearth of jobs. కావాలంటే నర్స్ పని చేస్తాడు. అటెండర్ కానీ ఏ పని అయినా చేయవచ్చు. ఇలాంటివి చాలా ఉన్నాయి. కాకపోతే అసిస్టెన్సు యివ్వవచ్చు. పార్ట్ టైం వాళ్ళను వేసుకొంటున్నారు. అలా అనుకొంటే ఏదయినా సమస్య వస్తుంది. చదువుకుంటూ ఏ పని అయినా, ఎలాంటి పని అయినా చేయవచ్చు. It is not necessary that they should do the job connected with their studies అది కొంచెం గుర్తు ఉంచుకోమని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సి. ఆనందరావు :—రిప్లయి పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. మధ్యలో లేచి లెక్చర్ యివ్వడం ఎందుకు?

డాక్టర్ ఎ. విం. మైసూరారెడ్డి :—ఈ బిల్లులో క్రూషియల్ పాయింట్ ఏమంటే చదువుకోనేప్పుడు ఎర్న్ చేయడం. ముఖ్యమంత్రిగారు ఒక ఉదాహరణ చెప్పారు. అయితే ఇంప్లి మెంటేషన్‌లో ఒక ప్రాబ్లమ్ వుంది. వినే ఓపిక లేకపోతే ఎలా? మీరు తెచ్చిన బిల్ టోటల్‌గా ఫెయిల్యూర్ అవుతుంది కాబట్టి మీరు క్లారిఫై చేయండి. ఇందులో ఎక్కడా కూడా ఏవిధంగా ఎర్న్ చేస్తాడు అన్నది లేదు. ఈ బిల్‌లో మెన్షన్ చేయలేదు. మెడికల్ కాలేజీకి మెడికల్ హాస్పిటల్ పెట్టి ఎవరిని ఎంటర్ కానివ్వం అంటున్నారు. విద్యాశాఖమంత్రి గారు. నర్స్‌గా కూడా పని చేయవచ్చు అంటున్నారు. మగవాళ్ళు కూడా నర్స్ పని చేయడంలో తప్పేమి లేదు. కానీ నర్స్‌గా పని చేయాలంటే దానికి కూడా నర్సింగ్ కాలేజీలున్నాయి. ట్రైనింగ్ అయిన వారు మాత్రమే ఆ పని చేయాలి. మిగిలినవి తోటీ పని, అటెండరు పని, వార్డ్ బాయస్. ఇవన్నీ మీనియల్స్ జాబ్స్, వీటిని మీరు పేద ప్రజానీకానికి ఉపయోగపడకుండా చేసి అనాటమీ స్టూడెంట్సును, తోటీ పని, అటెండరు పని, వార్డ్ బాయ్ పని చేయమనాలి. వేరే పనికి వేరే వాళ్ళు ఉంటారు. క్లర్క్‌గా పని చేయడానికి తక్కువ పోస్టులుంటాయి. దానికి కూడా గ్రాడ్యుయేషన్ కావాలి. ఇతను ఇంటర్ మీడియట్ చదివి ఉంటాడు. ఇంటర్‌మీడియట్ పాసయినతను ఈ పని

చేయడానికి వస్తే, పుల్లీ క్వాలిఫై అయిన వాళ్ళు కోర్టుకు వెళ్ళడానికి అవకాశం వుంది. ఇంటర్ మీడియట్ పాసయినవాళ్ళే మెడికల్‌కి వస్తారు. ఇంటర్ మీడియట్ అర్హత కలిగిన వాళ్ళు తోటి పని, వార్డు బాయ్ పని, అటెండరు పని ఇవి కాక ఇంకా ఏమయినా ఉన్నాయా ?

శ్రీమతి వై. సీతాదేవి :— ఇప్పుడు వారి డౌట్ క్లియర్ చేయాలంటే 12—10 గం. మేము చెబితే కాదు. కానీ నేను చెప్పేది— as a Doctor or anybody or any ని. common man. Learn while learning ఎన్ని విధాలుగా అయినా ఎర్న్ చేసుకో వచ్చు. ఈ రోజున కష్టపడి ఉద్యోగాలు చేసుకొంటూనే చదువుకునే వాళ్లు చాలా మంది వున్నారు. అలా చదివి వైస్ ఛాన్సిలర్ ర్యాంక్ దాకా వెళ్లిన వాళ్లు కూడా వున్నారు. నర్సింగ్ కాలేజ్ కూడా అందులో వుంటుంది. అదే విధంగా హాస్పిటల్ ఎక్విప్‌మెంట్స్‌కు . ......

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— మంత్రిగారు అంత వేగంగా చెబితే ఎలా ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు "మా బిల్లు చాలా బాగుంది. మేము వ్రాసిన దానిని చదువుకోండి. మేము పాస్ చేసేసుకొంటా" మని అంటే మేము ఇంక ఏమీ అడగడానికి వుండదు. స్పెసిఫిక్‌గా ఎర్నింగ్ వైల్ లెర్నింగ్ మీద చెబుతున్న దాని గురించి మేము కొన్ని అడగవలసిన అవసరం వచ్చింది తప్ప లేకపోతే మేము అడిగే వాళ్లం కాదు వారి మేధా సంపత్తితో చేసినట్లుగా వాళ్ల నాయకుడు చెప్పారు. ఈమెను కూడా మేధా సంపత్తి అనే చెప్పమనండి.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా,......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఓంకార్‌గారు రిప్లయ్ పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చుగదా.

డాక్టర్ ఎం వి మైసూరారెడ్డి :— ఈ బిల్లులో వున్న క్రూషియల్ పాయింట్ క్లారిఫై కాకపోతే బిల్లు పాస్ చేసి కూడా ఉపయోగం వుండదు. మేధాసంపత్తికి ఉపయోగం లేదు. ఈ బిల్లు నిరుపయోగం అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కొందరికి అనుమతి ఇస్తున్నారు, కొందరికి యివ్వడం లేదు.

శ్రీ సి. ఆనందరావు :— రిప్లయి ఇచ్చేటప్పుడు మధ్య, మధ్యన క్లారిఫికేషన్ అంటే ఎలా ? రిప్లయి పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మేము కూడా రిప్లయి పూర్తి అయ్యేవరకు ఓపిక పట్టమనే చెబుతున్నాము. స్పీకర్ గారేమో కొందరికి అనుమతి ఇస్తున్నారు. మరి మాకు కూడా అనుమతి ఇవ్వమని అడిగాము. ఇందులో ఏమయినా తప్పు వుంటే చెప్పండి. దయచేసి లెజిస్లేచర్ మినిస్టర్ గారు ఏమయినా బిజినెస్‌ను రెగ్యులేట్ చేయండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రాఘవరెడ్డిగారు రిప్లయి అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీమతి వై. సీతాదేవి:— వారు అడిగిన ప్రకారంగా ప్రత్యేకంగా దీనిలో ఆల్ స్టాఫ్, ఆల్ ఇండస్ట్రీస్ tie-up తో ఈ ఇంజనీరింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే విధంగా మేనేజ్‌మెంట్ స్టడీస్ వరకు వస్తే ఈ రోజున ఆంధ్ర రాష్ట్రంలో మేనేజ్‌మెంట్ స్టడీస్ చదివే వారు ఇంకా ఫర్దర్ హైయ్యర్ ఎడ్యుకేషన్ కొరకు అవకాశం లేక అనేక చోట్లకు వెళ్ళి చదువుతున్నారు. ప్రత్యేకంగా యీ వాళ ఎస్టాబ్లిష్ చేసుకొన్నప్పుడు industrialists are always looking for consultancy. ఈ రోజున ఇన్‌స్టిట్యూషన్‌తో పాటు కన్సల్టెన్సీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఏర్పాటు చేసినప్పుడు ఖచ్చితంగా సెల్ఫ్ సఫిషియంట్ సపోర్టింగ్ ఫైనాన్స్ ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ మేనేజ్‌మెంట్ స్టడీస్ కోర్సులు దాదాపు దేశంలో 2, 3 కాలేజీలలో వున్నాయి. అవన్నీ కూడా ఇదే లైన్‌లో చాలా చక్కగా పని చేస్తున్నాయి. ముఖ్యంగా ఓంకార్ గారు చిన్న, చిన్న డౌట్స్ రైజ్ చేశారు. అవన్నీ కూడా రూల్స్ అండ్ రెగ్యులేషన్‌లో పెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ప్రత్యేకంగా దీనిలో ఎలక్టింగ్ బాడీ ఎలక్షన్స్ పెట్టాలని అనడం జరిగింది. ఇవాళ మనం చూసుకొంటే గత ఎక్స్ యు. జి. సి. చైర్మన్ షా రిపోర్ట్ కానీ, అదేవిధంగా గజేంద్రఘట్‌కర్ రిపోర్టు కానీ చూసుకొంటే వాళ్ళు ఎలక్షన్ కంటే సెలక్షన్ మంచిదని నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ఆ ఫారమ్స్ అన్నీ పెట్టుకొని ఈ రకంగా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— వారు త్వర త్వరగా చెప్పడంలో గజేంద్ర ఘట్‌కర్ పేరు వాడారా అని అడుగుతున్నాను. గజేంద్రఘట్‌కర్ కూడా దీనిని సమర్థించారని చెప్పారా?

శ్రీమతి వై. సీతాదేవి:— వారి రిపోర్ట్‌లో వున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— మరల ఒకసారి వారి రిపోర్ట్ చూసుకొని చెప్పమనండి.

శ్రీమతి వై. సీతాదేవి:— ఈ వాళ మనం స్టూడెంట్సు పేరెంట్స్ కమిటీని ఇంట్రొడ్యూజ్ చేయడంవలన ఈ ఇన్‌స్టిట్యూట్ చక్కగా, సక్రమంగా రన్ అవడానికి, అదే విధంగా పబ్లిక్ ఇన్‌వాల్వ్‌మెంట్ హాయ్యర్ ఎడ్యుకేషన్‌లో

కావాలి. రాను, రాను భవిష్యత్‌లో ఎక్కువ కాంపిటీషన్ పెరుగుతున్న తరుణంలో ఎక్కువ హాయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపార్ట్ చేయగ గిలేనే ఈ వాళ సెల్ఫ్ సపోర్టింగ్ జాబ్స్ ఎంప్లాయ్‌మెంట్ పెరేట్ అవుతాయి కాబట్టే ఈ రోజున ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను తీసుకోవడం జరిగినది. ప్రత్యేకంగా డిగ్నిటీ ఆఫ్ లేబర్‌ను గుర్తించడానికి యివాళ ఎర్నింగ్ వైల్ లెర్నింగ్ అనే సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి రెండు అఫీషియల్ అమెండ్‌మెంట్స్‌ను మూవ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నేను ప్రారంభంలో లేవనెత్తిన అంశానికి వారి దగ్గర నుంచి ఇప్పటికి సరయిన సమాధానం రాలేదని, నేను అభిప్రాయపడు తున్నాను. మొదటి విషయం వారేమంటున్నారంటే ఈ లెర్నింగ్ వైల్ ఎర్నింగ్ అంటే ఏమిటి అన్నప్పుడు ప్రత్యేకంగా పని చేయడం అది అటెండరో కానీ ఇలాంటివని అన్నారు. ఏదో లక్షో, రెండు లక్షలో ఫీజు కట్టగలిగిన వాళ్ళే ఈ చదువులు చదువుకోడానికి వస్తారు ఇలాంటప్పుడు ఇంకా వారు పని చేసేది ఎలా? మంత్రిగారేమో అటెండర్ వాడు బాయ్‌గా పని చేస్తారని చెప్పడం ఆత్మవంచన, పరవంచన అని మాత్రం నేను చెప్పక తప్పదు. వారు చెప్పిన ప్రకారం రెండు లక్షలు ఫీజు కట్టి చదువుతూ అటెండర్ పని చేసే బదులు ఆ రెండు లక్షల రూపాయలను బ్యాంకులో వేసుకొంటే నెలకు రెండువేల రూపాయల వడ్డీ వస్తుంది. అందుకని వాడు వచ్చి అటెండర్‌గా పని చేసే సమస్య ఏమిటి? ఏదో డబ్బు ఎక్కువగా వుండి గౌరవానికి డిగ్రీ కావలసిన వాళ్ళే యివాళ కర్నాటకకు పోయి కోట్లు, కోట్లు తగులబెట్టి చదువుకొంటున్నారు. ఆ చదువు వచ్చిన వాళ్ళంతా ఇక్కడ ఏదో పెద్ద వైద్యశాలలు పెట్టి జనానికి వైద్యం చేయడం చాలా తక్కువగానే వున్నది. అది కూడా మంత్రిగారు గుర్తించవలసిన అవసరం వున్నది. వారు పెడుతున్నదేమో మందుల పరిశ్రమ ప్రయివేట్‌ది. అక్కడ మేము మందుల ఇండస్ట్రీస్ పెడతాము, ఆ ఇండస్ట్రీలో వాళ్ళు పని చేస్తారని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఆ మందుల పరిశ్రమలో పొద్దిటి నుంచి సాయంత్రము వరకు పని చేయాల్సి వుంటుంది. మరి అలాంటప్పుడు వారు చదువు ఎప్పుడు చదువుతారనేది నా ప్రశ్న. అందుకని ఒకదానికి ఒకటి పొసగకుండా కనబడుతున్నది. రెండవది మన ఆంధ్ర దేశంలో ఇంజనీరింగ్ చదివిన వాళ్ళు ఇప్పటికి 30 లక్షల మంది నిరుద్యోగులుగా వున్నారు. వారు వీధులు పట్టుకొని తిరుగుతున్నారు చదువుకొని వాళ్ళు హైదరాబాదు వీధులలో ఎక్కడయినా ఏమయినా పని వుందేమో అని వెతుక్కుంటూ తిరిగే వాళ్ళు సుమారుగా 60, 70 లక్షల మంది వున్నారు. ఈ స్థితిలో వుంటే ఇంక వీరికి వేరే పని కలుగుతుందని అంటే ఎలానమ్మాలనో నాకు అర్థం కావడం లేదు. వారు చెప్పిన ప్రకారమే అనుకొన్నప్పటికి మరి పరిశ్రమలు ఎక్కడ తెచ్చి పెడతారంటే ఎవరయినా పరిశ్రమలు పెట్టిన వాళ్ళ దగ్గర అన్నారు. అది ఏలా సంభవం. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తామన్నారు. అది పాటిస్తే ఎస్. సి.

ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. లకు ఇతర యూనివర్సిటీలలో వున్నట్లే వుంటుందా? లేక ఫీజు ఎక్కువగా వుంటుందా అని అడిగాను. దానికి సమాధానం చెప్పలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తే దీనిలో పని చేసే అధ్యాపకులకు యూనివర్సిటీలో ఇచ్చే వేతనాలే ఇస్తారా, లేక తక్కువగా వుంటాయా? అసలు దానితో పాటు ఈ మంత్రిగారికి స్థానం వుంటుందా, వుండదా దానికి సమాధానం చెప్పలేదు. టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి, ఇండస్ట్రీస్ మంత్రి గారికి స్థానం వుంటుందా, లేదా? అయినప్పుడు అంతా వారే నడుపుతే మరి ఈ ఇన్‌స్టిట్యూట్ ప్రభుత్వానిదా, ప్రవేట్‌దా అది క్లియర్‌గా చెప్పండి. ఈ నాలుగు అనుమానాలకు సమాధానం చెప్పండి. సమస్య పరిష్కారం అవుతుంది.

12-20 గం. ప. శ్రీమతి వై. సీతాదేవి:—అధ్యక్షా, ఫీజు సంగతి అడిగారు. యాక్చువల్‌గా ఆ యూనివర్శిటీలకు దీనికి కంపేరిజన్ లేదు. ఇది సెల్ఫ్ సఫిషియంట్, సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఇన్‌స్టిట్యూట్ క్రింద ఏర్పడుతుంది. దానినిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఒకటి చెబుతున్నాను. యాప్టిట్యూడ్ టెస్ట్ వుంటుంది. దాని ద్వారా హయ్యర్ ఎడ్యుకేషను కావాలి, చదువుకోవాలి అనుకునేవారు యిందులోకి వస్తారు. మంత్రులకు స్థానం కల్పించలేదు అన్నారు. మంత్రులకు స్థానం కల్పించలేకపోయినా పర్వా లేదు. Chief Minister is the Chancellor and the Government policy is reflected by the Secretaries also. It is an autonomous body, self-sufficient self-financing Board. అనేది గుర్తించి అట్లాగే దానిని నడపడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—రూలు ఆఫ్ రిజర్వేషనును పాటిస్తామని చెప్పారు. ఐనప్పుడు ఆస్తి గల వాడికే సీటు దొరకుతుందనుకున్నప్పుడు, హరిజనులలో, గిరిజనులలో ఆస్థి గల వారినే మీరు తీసుకుంటారా ?

శ్రీమతి వై. సీతాదేవి :—లోన్స్ యిస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— హయ్యరు ఎడ్యుకేషనుకు ప్రాధాన్యం యిస్తామంటున్నారు. లోయర్ ఎడ్యుకషనే దిక్కు లేదు. ఆల్ ఇండియా యావరేజ్‌లో మనము 29 పర్సెంటు వున్నాము, అవతల 36 పర్సెంటు వుంది. లోయరు ఎడ్యుకేషనే దిక్కు లేనప్పుడు హయ్యర్ ఎడ్యుకేషనుకు ప్రాధాన్యం యిస్తారా అనే ప్రశ్న వస్తున్నది ఈ విషయాలు అన్ని గమనించాలి. సీరియస్‌గా ఆలోచించండి. ఏదో నాన్ సీరియస్‌గా చెబితే చిక్కుల్లోపడుతారు. అసలు యిది ప్రయివేటుదా, ప్రభుత్వానిదా ?

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, ఈ బిల్లు చాలా మహత్తరమైనటువంటిది అని ప్రభుత్వం చెప్పుకుంటున్నది. బిజినెస్ మేనేజ్‌మెంటుకు గాని, యింజనీరింగుకు గాని మెడిసిన్‌కు గాని యిది పనికి వస్తుందని చెబుతున్నారు. యం. బి. ఎ. కు

సంబంధించి 500 మంది, ఇంజనీరింగుకు సంబంధించి 5975 మంది, మెడిసిన్‌కు సంబంధించి 1000 మంది విద్యార్థులు ప్రభుత్వపరంగా మన యూనివర్సిటీలలో చదువుకుంటున్నారు. మరి యీ బిలు ద్వారా ఎంత మంది విద్యార్థులను యీ మూడు రంగాలలో తీసుకోబోతున్నారనేది యీ బిల్లులో ఎక్కడా పొందుపరచ లేదు. ఎంత మందిని తీసుకుంటారనేది క్లారిఫై చేయాలి. దీని ద్వారా ఎంత మందిని ఆంధ్ర రాష్ట్రములో వృత్తి విద్యాపరంగా ముందుకు తీసుకు వస్తారనేది- నెంబరు ఆఫ్ సీట్సు-డిక్లేరు చేయాలి. దీనిని తీసుకు వస్తున్నప్పుడు రెండు ప్రధానమైన విషయాలు వున్నవి. ఒకటి, సిక్స్ పాయింటు ఫార్ములా యిందులో యిన్‌వాల్వ్ అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. రెండవది, రూల్ ఆఫ్ రిజర్వేషనును పాటించాలి. ఈ రెండింటికి సంబంధించి దీనిలో స్పష్టీకరణ ఎక్కడా లేదు. స్పష్టపరచాలి. సిక్స్ పాయింటు ఫార్ములా అంటే ప్రెసిడెంటు ఆఫ్ యిండియాకు పోవాలి. దాని కొరకు తీసుకున్న చర్య ఏమిటి? మూడవది, దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వంద కోట్లు యీ సంస్థకు అవసరం వుంటుందన్నారు. ఒక కోటి ఎలాట్ చేశారు మిగతా 99 కోట్లు ఎట్లా తెస్తారు? ధనవంతుల నుండి వసూలు చేయవలసి వస్తుంది. అందుకని యీ సంస్థ మొత్తాన్ని కూడ ధనవంతుల కొరకే ఏర్పాటు చేస్తున్నారు. ఇది పబ్లిక్ ఎంటర్‌ప్రైజా, ప్రైవేటు ఎంటర్‌ప్రైజా అనే అనుమానము వస్తున్నది నిమ్స్ నార్మ్సులోకి పోతున్నది. నిమ్స్‌లోకి పేదవాడు కార్డు తీసుకొని పోతే ఒక టాబ్లెటు కూడ యివ్వలేని పరిస్థితి వుంది. అలాగే ఆంధ్రరాష్ట్రములోని పేదవాడు యిందులోకి చదువుకోడానికి పోతే మళ్లీ అదే గతి పట్టబోతుందా? ప్రధానమైనటువంటి యీ మూడు ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి లేకపోతే It is an institute of professional studies of N. T. R. Private Limited. అని చెప్పవలసిన పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:— అధ్యక్షా, నిమ్స్‌కు దీనికి సంబంధం లేదని మనవి చేస్తున్నాను. It is a self-financing institution. అని క్లియరుగా చెప్పడం జరిగింది.

Sri Md. Jani:— How you are going to finance? I want a clarification.

(Interruptions)

శ్రీమతి వై. సీతాదేవి:— ఎంత మంది విద్యార్థులు వుంటారు, వుండరు అనేది యిటీజ్ ఎ ప్రీమెచ్యూర్ క్వశ్చన్. అంత తొందరగా చెప్పలేము. పోతే వారు ఒక పర్టినెంటు పాయింటును రేజ్ చేశారు...

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—అధ్యక్షా, చాలా మందికి అభిప్రాయము ఏమి వస్తున్నదంటే వంద కోట్ల ఫూల్ చేయడానికి చందాదారుల నుండి, [illegible] ఇండస్ట్రియలిస్టులు [illegible] ఉన్నారు - వారందరికి దీనిలో ప్రాధాన్యం కల్పిస్తారా? [illegible] పాలకమండలిలో సభ్యులు అవుతారా? లేకపోతే వారి పిల్లలకు దీనిలో అవకాశం వుంటుందా అనే అనుమానాలు వస్తున్నాయి. దానివల్ల, కేవలము ధనవంతులు, డబ్బు పెట్టగలిగిన వారు ఎన్. ఆర్. ఐస్ మాత్రమే [illegible] వస్తున్నది. వారందరు ఇందులో సభ్యులు [illegible] యిచ్చే డబ్బులు తీసుకుంటున్నారా [illegible] క్లియరు చేస్తే సరిపోతుంది. ఇందులో వారికి సభ్యత్వం వుంటుందని బిల్లులో ఎక్కడా లేదు. ముగ్గురు సభ్యులను ప్రభుత్వం ఎపాయింటు చేస్తుందని వుంది. దాతలకు దీని మీద అధికారత వుంటుందా లేకపోతే కేవలం డొనేషన్సు యిస్తేంతవరకేనా? అది క్లియర్‌గా చెప్పాలి.

శ్రీమతి వై. సీతాదేవి :— అలాంటిది ఏమీలేదు. Donations are given to the institute by voluntary method only. వారు దానం చేస్తే తీసుకుంటారు యిన్‌స్టిట్యూట్ వారు, అంతవరకే. అంతేగాని వారికి అందులో ప్రాతినిధ్యం కల్పిస్తామని గాని సీట్సు రిజర్వ్ చేస్తామనేది గాని ఏమీ లేదు, We have an industrialist on the Committee so that we can have the latest technology and know-how about the industries. వారి సలహా యిచ్చుటకు, మనం ఏ ఇండస్ట్రీస్‌కు అయితే కన్సల్టెన్సీ ఇవ్వాలో అలాంటివి అన్నీ చేయడానికి అవకాశం కల్పించడానికి యిండస్ట్రియల్ మేనేజ్‌మెంట్స్ పెట్టడం జరిగింది. వారు చెప్పినటువంటిది ఏమీలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—ఎన్ని సీట్సు ఇవ్వబోతున్నారు?

శ్రీమతి వై. సీతాదేవి :— ఈ స్టేజీలో ఎన్ని సీట్సు అనేది చెప్పడానికి లేదు, ప్రీమెచ్యూర్ క్వశ్చన్.

శ్రీ మహమ్మద్ జానీ :—సిక్స్ పాయింటు ఫార్ములా, రిజర్వేషన్సు గురించి చెప్పలేదు.

Smt. Y. Sita Devi:—The rule of reservation is going to be implemented.

Sri Md. Jani:—Is it private institution or Goverment institution.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—నేను సింపుల్‌గా అడుగుతున్నాను. యిది ప్రైవేటా, గవర్నమెంటా జస్ట్ ఒక వర్డులో చెప్పండి. ప్రైవేటో గవర్నమెంటో అర్థం కావడం లేదు, ప్రైవేటులో వున్న 14 ఇంజనీరింగ్ కాలేజీ

లన్నింటిని బందు చేసి ఇవాళ డోర్ ఓపెన్ చేశామంటే, వాటిని ఏరకంగా క్లోజ్ చేశాము, దీనిని ఏ రకంగా ఓపెన్ చేశాము. సరస్వతిని అమ్ముకోవడం పెద్ద నేరముగా భావించాము. వాటిని బందు చేశాము అలా చేయకూడదని. మరి ఇది ఏ రకమైన యినిస్టిట్యూట్ ? ప్రయివేటా, గవర్నమెంటా సింపులుగా చెబితే సరిపోతుంది.

Smt. Y. Sita Devi:—It is an autonomous body with a deemed university status. It is neither private nor Government.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి):—Neither it is public nor private అంటున్నారు. మాకు అర్థం కావడం లేదు. ఆకాశంలో ఎక్కడో విశ్వామిత్రుడు సృష్టించిన త్రిశంకు స్వర్గములో వుంటుందా యీ యూనివర్శిటీ ?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు, ఇది Neither Government nor private.... అని అన్నారు. అంటే యిప్పుడు యూనివర్శిటీస్‌కు ఏ రకమైనటువంటి స్టేటస్ వుందో అదే స్టేటసా? మొదటి ప్రశ్న. దానికి అవును గాదు అని జవాబు చెప్పవచ్చు. అదే రకంగా యింతకు ముందు ముఖ్యమంత్రిగారు 600 ఎకరాలు యిచ్చామన్నారు. ఎక్కడ యిచ్చారు. ఎన్నాళ్ళ క్రింద ఇచ్చారు? ఎస్.ఆర్.ఐ. నుండి ఫండ్సు వస్తాయన్నారు. స్పెసిఫిక్‌గా ఎవరైనా ఎస్.ఆర్.ఐ.కి. యీ ప్రాజెక్టు చేయమని ఇస్తున్నారా ? పోతే హైదరాబాదు సిటిలోని చిరాన్ ప్యాలెస్‌ను ఏదో ఒక రకంగా యివ్వడం కొరకు ప్లాను వేస్తున్నారనే అపోహ బయట వుంది దాని గురించి చెప్పాలి. సిక్స్ పాయింటు ఫార్ములా గురించి స్పష్టంగా చెప్పాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డరు ఏ రకంగా అమలు చేయబోతున్నారు. ఇదివరకు మసి పూసి మారేడు కాయ చేసిన విధంగా యిప్పుడుకూడా చేస్తారా? హైదరాబాద్ సిటీలో వుంటుంది గాని స్టేట్ యిన్‌స్టిట్యూట్ అనడమో లేకపోతే వేరేచోట పెడితే రీజినల్ యిన్‌స్టిట్యూట్ అనడమో యీ రకంగా చేస్తారా, దానికి ఏమైనా పద్ధతి వుందా? ఈ నాలుగు ప్రశ్నలకు జవాబు చెప్పాలి.

శ్రీమతి వై. సీతాదేవి :— గోపనపల్లి గ్రామం దగ్గర సెంట్రల్ యూనివర్శిటీ ప్రక్కన 600 ఎకరాలు కేటాయించడం జరిగింది. ఇది రంగారెడ్డి జిల్లాలోకి వస్తుంది. ఎన్.ఆర్.ఐ కి సంబంధం ఏమీ లేదు. చిరాన్ ప్యాలేస్ గురించి అడిగారు. దానికి దీనికి సంబంధం లేదు. ఆ గొడవ మాకేమీ తెలియదు. 12—30 గం. ము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇది నెయిదర్ గవర్నమెంటు కార్ ప్రయివేటు అని మినిష్టరుగారు అన్నారు. దీనికి యూనివర్శిటీ స్టేటస్ ఉంటుందా? యూనివర్శిటీ ఏవిధంగా వర్కు చేస్తుందో అలాగ ఇది వర్కు చేస్తుందా? అలాగే సిక్స్ పాయింటు ఫార్ములా గురించి చెప్పాలి.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు.(1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

Smt. Y. Sita Devi :- It is autonomons, self-financing institution. It has deemed university status. యూనివర్శిటీకి దీనికి సంబంధం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సిక్సు పాయింటు ఫార్ములా ప్రకారము రూల్ ఆఫ్ రిజర్వేషను పరకంగా ఇంప్లిమెంటు చేయబోతున్నారు. ఇది స్టేట్ ఇనిస్టిట్యూట్యూటా లేక యూనివర్శిటీ పరియా రీజనల్ ఇనిస్టిట్యూటా ?

శ్రీమతి వై. సీతాదేవి :— అవన్నీ రూల్సు అండ్ రెగ్యులేషన్సులో తరువాత వస్తాయి, ఇప్పుడు రావు. ఇప్పుడు యాక్టుకు దానికి సంబంధం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇది స్టేట్ ఇనిస్టిట్యూటా లేక రీజనల్ ఇనిస్టిట్యూటా ? దీనిలో రూల్ ఆఫ్ రిజర్వేషను ఎలాగ పాటిస్తున్నారు అని అడిగాను. అవన్నీ రూల్సులో వ్రాసుకుంటామని అంటున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారనే ఇక్కడ అడుగుతున్నాము.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— మంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వారు ఏమి చెప్పారో మీరు మాకు చెప్పండి విని కూర్చుంటాము.

శ్రీమతి వై. సీతాదేవి :—అవన్నీ రూల్సు అండ్ రెగ్యులేషన్సులో వస్తాయి. It is going to be a State institution.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ప్రసంగం విన్న తరువాత ఏ ప్రశ్నకు సమాధానం రాదని స్పష్టం అయిపోయింది. నేను మిగిలిన ప్రశ్నలు ఏమీ వేయడం లేదు. వైటీ తెర్నింగు ఎర్నింగు అనే మాత్రం కాకు 39, ఐటం హెచ్ క్రిందేనా ఇంకా ఎక్కడైనా ఈ బిల్లులో అవకాశం ఉందా ? అదే అయితే ఈ బిల్లులో ఏమని ఉందంటే

"(h) requiring the students to work in the campus institutions in the third, fourth and fifth years of their study and also after completing their respective courses for a period of two years in accordance with the Regulations made in this behalf;" అంటే విద్యార్థి అందులో చేరిన సంవత్సరంనుంచే సంపాదించుకోవడానికి పోయేది కాదు, 3, 4, 5 సంవత్సరాల కోర్సు పూర్తి చేసిన తరువాత ఆ కోర్సులలోకి పోతారు అని చెప్పడం. అది యదార్థమా ? స్కూలుకు పోయినప్పటినుంచి అక్కడ సంపాదించుకోవడం, చదువుకోవడం అనేది ఉంటుందా ? ఈ కాంపస్ ఇనిస్టిట్యూషను అనేదానిలోకి వచ్చేప్పటికి ముఖ్యమంత్రిగారి సమాధానంలో హాస్పిటలు, ఫార్మసీ లాబ్, ఇండస్ట్రీస్ అని చెప్పారు. మిగిలిన కోర్సులకు సంబంధించినటువంటి ట్రెయినింగు కూడా ఏలాగ ఏర్పాటు చేయబోతున్నారు ?

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీమతి వై. సీతాదేవి :— కాంపస్ ఇనిస్టిట్యూషను అంటే ఫార్మస్యూటికల్స్ కాదు. ఇంజనీరింగు కోర్సు ఉందనుకోండి. దానికి సంబంధించిన వర్కుషాపు పెట్టుకోవచ్చు. ఇండస్ట్రియలిస్టు ఎడ్యుయిజుమీద టెక్నికల్ నోహౌ ప్రొవైడ్ చేయడానికి కొంతమందిని ఎంప్లాయిమెంటు జనరేషను చేసుకొంటూ ఉంటారు. ఈ మేనేజిమెంటులో కన్సల్టెన్సీ కూడా తీసుకొంటూ ఉంటారు. వాటికి సంబంధించిన ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి కూడా అవకాశం ఉంది. కనుక ఆవిధంగా టైఅప్ చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షా, యాక్టు ఇప్పుడే పెట్టాము. బిల్లు ప్రవేశ పెడుతున్నాము. ఇది పూర్తి అయిన తరువాత మిగిలినవన్నీ వర్కవుట్ చేయడం జరుగుతుంది. ఇప్పుడు మేము చెప్పడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

Dr. Md. Vizarat Rasool Khan:—Sir, what will be the total cost of the project? How much will be the fees for engineering, medical college and for M.B.A.? what will be the strength in the engineering college, medical college and M.B.A. college.? Whether it is 187 or 240 or 300, you may please explain. Whether permission for the private sector will be given by the State Government or not.

Smt. Y. Sita Devi:—They will be given in the rules and regulations.

Dr. Md. Vizarat Rasool Khan:—This is not the proper reply. First of all, there should be the project report. She has to tell the total cost of the project and the details of fees for engineering college, medical college and M.B.A. college. This is a very relevant point.

( Interruptions )

Sri D.K. Samarasimha Reddy:—I am on a point of order, sir.

(Interruptions)

Mr. Deputy Speaker :—One after another, please....

(Interruptions) 12.40 గం.

Sri D.K. Samarasimha Reddy :—That document, the Report submitted by the N.R.I., i.e. Mr. Ramakrishna Rao may be placed on the Table.

(Interruptions)

Mr. Deputy Speaker :—No interruptions, please.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి —అధ్యక్షా, నన్ను పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్సు)

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 31 నెం. ఎల్.ఎ. బిల్లు).

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సభ్యులు అందరు కూర్చోండి దయచేసి. . .

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి—అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్తాను— మేము ఏమి ప్రశ్నలు వేసినా మంత్రి నుంచి సమాధానం లేదు-ఇచ్చినవి కూడా ఏంటిగ్యువస్ గా ఉన్నాయి—చట్టానికి ఏమి పొంతన లేకుండా ఉన్నాయి- Sir, I am reading Rule 297, Sir. It reads like this: "297. If an answer to a question or during debate a Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any other person or authority he shall ordinarily lay the relevant document or parts of document containing that opinion or advice or a summary thereof on the Table." Under this Rule, she has lay that document on the Table. Let her first lay that on the Table and later we can discuss. ప్రొ. రామకృష్ణారావు కమిటీ రిపోర్టు తెప్పించుకొని, ఆ రిపోర్టు బేస్ చేసుకుని ప్రతిదానికి ఆ రిపోర్టు గురించి చెపుతున్నారు. ఆ రిపోర్టు సభ ముందు పెట్టడం లేదు. సభ్యులకు ఆ రిపోర్టు అడిగే హక్కు ఉందా. లేదా? మంత్రికి దానిని సభ ముందు పెట్టడానికి అవసరం ఉందా లేదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రిగారూ . . . . . .

శ్రీ సి. ఆనందరావు :—తమ స్థానంలో లేచి ఏదో చెప్పడానికి ప్రయత్నించారు.

(ఇంటరప్షన్స్)

Sri K. Bapi Raju :—Let her place that Report on the Table of the House. గతంలో కూడా ఆ కుర్చీలో కూర్చున్నవారు మాట్లాడి, మాట్లాడి చివరికి వెళ్ళిపోవడం జరిగింది—అది బ్యాడ్ ఫీట్ . . . .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—క్యాబినెట్ కు కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి ఉంది వారిని చెప్పనివ్వండి . .

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—అధ్యక్షా, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశాను—మీరు మంత్రిని చెప్పమన్నారు అంటే విద్యా మంత్రిని చెప్పాలి. Let her say. We do not want to hear the Law Minister.

శ్రీ సి. ఆనందరావు :—నేను చెప్పేది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కు సంబంధించి లేదు—లెజిస్లేచర్ కు సంబంధించింది—వారు రైజ్ చేసిన ఆబ్జక్షన్ . . as per Rule 297. I also request you to see Rule 291 on procedure of obtaining decision of the House, and Rule 292 about the proposal and putting of question. It reads like this:

"291. A matter requiring the decision of the House shall be decided by means of a question put by the Speaker on a motion made by Member." And rule 292, reads like this:

"292. When a motion has been made, the Speaker shall propose the question for consideration and put it for the decision of the House. If a motion embodies two or more separate propotisione those propositions may be proposed by the Speaker as separate quess tions." This is the position. మా అభిప్రాయం చెప్పే అవకాశం ఉంది..

శ్రీ కె. బాపిరాజు : —మీరంటే అగౌరవం లేదు— ఆ సీటు గురించే మాకు భయం....

శ్రీ సి. ఆనందరావు : —రూల్ 297 అప్లయ్ కాదు—ఇది క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్ సందర్భంలో వర్తిస్తుంది. బిల్లు ఫారం చేయక ముందు అనేక అభిప్రాయాలు ఉంటాయి—అవన్నీ సభ ముందు పెట్టవలసిన అవసరం లేదు. రూల్ 297 వారు ఏమైతే చెప్పారో అది పోప్రీజర్ విషయం, క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్‌కు సంబంధించిన విషయం. రూల్ 291 చూడండి— I have already explained about these Rules.

(Interruptions)

ఇవన్నీ క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్‌కు సందర్భంగా వచ్చినవి. బిల్లుకు సంబంధించినవి కాదు. బిల్లుకు సంబంధించిన రిపోర్టు విషయం వచ్చినప్పుడు అది అప్లయ్ కాదు.

శ్రీ వి. ధర్మారావు (దుగ్గిరాల):—ఒక ఎక్స్‌పర్ట్ రిపోర్టు బేస్ చేసి ఈ బిల్లు తెచ్చారు. ఆ ఎక్స్‌పర్ట్ రిపోర్టు లేకుండా బిల్లు ఫాలో అవడానికి వీలు లేదు. 36 క్లాజుల బిల్లు తెచ్చినప్పుడు ఆ రిపోర్టు సభ ముందు ఉంచాలి—కూలంకషంగా చర్చించాలి. అయ్యవారు చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్లు ఉండకూడదు. ఎన్నికలు వచ్చేముందు మోసం చేద్దామని చూస్తున్నారు—దానివల్ల ఏమీ ప్రయోజనం లేదు. బిల్లు ఉపయోగకరంగా ఉండాలి, కోర్టులలో నిలబడేట్లు ఉండాలి. మూడు వంతుల బిల్లులు, ప్రొవిజన్స్ చెల్లకుండా పోయాయి. ఆ రిపోర్టు సభ ముందు పెట్టమనండి. క్లాజ్ బై క్లాజ్ స్టడీ చేయడానికి అవకాశం ఇవ్వండి. సెలక్ట్ కమిటీకి ఇవ్వకుండా హారీ చేసి పాస్ చేయించుకోవాలనుకోవడం సరైంది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మంత్రిగారు చెప్పారు.

శ్రీ సి. ఆనందరావు:—రూల్ 297 మేన్‌డేటరీ కాదు—

I have already stated that Rule 297 is not mandatory. We need not take Rule 297 into consideration.... అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—నా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను సబ్‌స్టేన్షియేట్ చేస్తున్నాను. Rule 297 is mandatory here. You please see the Statement of objects and Reasons. It is mentioned like this:-

"The Government of Andhra Pradesh have for quite some time been considering the question of encouraging Private involvement in starting Professional Educational Institution of the highest standard in the State. The available State resources are inadequate to meet our increasing demand for higher education in general and professinal education in particular. After careful consideration of the problem and consultation with a cross section of eminent educationalists, publicmen and others, Government constituted a Committee to examine the matter in depth with Professor K. Ramakrishna Rao, former Vice Chancellor, Andhra University as its Chairman. The Committee recommended setting up of the Institute of Professional Studies. Accordingly...You see here, "Accordingly, the State Government has decided to set-up the Institute of Professional Studies on the basis of the guidelines given by Ramakrishna Rao Committee." According to this, you have decided to set up the Institute of Professional Studies on the basis of the guidelines given by Ramakrishna Rao Committee. What are those guidelines and what is that Report? As per Rule 297, you must place it on the Table of the House. It is mandatory. As per Rule 297, nothing is placed on the Table of the House. So, it is contrary to the Rule. Let her place that on the table.

(Interruptions)

12-50 గం. మ. శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, XXX చేసిన వారికేనా? మర్యాదగా అడిగితే అవకాశం లేదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—XXX యేమిటి, పాయింట్ అఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడం XXX దీనిని ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సమరసింహారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు కదా.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, దీనిని ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఎక్స్‌పంజ్డ్.

Sri C. Narsi Reddy :—Mr. Deputy Speaker, Sir I am putting before you one thing, for your consideration. యీ ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో క్లియర్‌గా ఒక కమిటీని అప్పాయింట్ చేసి, ఆ కమిటీ రిపోర్టు ఆధారంగానే యీ బిల్లును మా ముందు పెట్టినట్లుగా వ్రాయబడింది. ఆ రిపోర్టు తప్పకుండా కావాలి. అది లేదంటే యెట్లా? ప్రొసీజర్ దాటవేస్తానంటే తప్పు. తప్పు తప్పే. అది ప్లేస్ చేయాలి. అది లేకుండా పాస్ చేస్తామంటే తప్పు.

---

XXX Expunged as ordered by the chair.

ఎవరు యేమైనా చెప్పవచ్చును. పాస్ చేసుకోవచ్చును. కాని తప్పు తప్పుగానే మిగిలిపోతుందని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. పొరపాటు చేస్తే దానిని సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తే అది సాంప్రదాయం కాదు.

శ్రీ సి. ఆనందరావు :—ఈ బిల్లు వ్యవహారం వచ్చినప్పుడు యీ చాప్టర్ అప్లయి కాకూడదని అంటున్నాను. వారు అప్లయి అవుతుందని అంటున్నారు. ఎట్లా అవుతుంది ? వారి ఆర్గ్యుమెంటు ప్రకారం అప్లయి అవుతుందని అనుకుందాము. అట్లా అనుకుంటే ఆ రిపోర్టు పెట్టకపోతే యీ బిల్లు పాస్ చేసేదానికి వీలులేదా ? వారి అభిప్రాయం వారిది. నా అభిప్రాయం నాది. రెండవ విషయానికి వచ్చినప్పుడు, Rule 297 is not a bar for passing this Bill.

In Rule 297, it is stated....".....he shall ordinarily lay....". If it is not laid, there is no bar for passing this Bill. సాధ్యమైనంత వరకు పెట్టాలని అన్నారు. పెట్ట లేదు. పెట్టకపోతే బిల్లు పాస్ చేయరాదా? ఓటింగు కాదా ? "Otherwise, it shall not be voted and it shall not be passed...." such things are not there. It is only stated that ".... the Government or by any other person or authority he shall ordinarily lay the relevant document or parts of document containing that opinion or advice or a summary thereof on the Table...." అని వీలైనంతవరకు రిపోర్టు ఉంటే యివ్వాలని అన్నారు. ఈ బిల్లుకు అవసరం లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, యీ బిల్లు పాస్ చేయడానికి అభ్యంతరం లేదు. దీనిని ఓటుకు పెట్టవద్దు అని కాదు. It is the duty of the Government to place that. ఆ రిపోర్టు యేమిటో మాకు తెలుసుకోవలసిన అవసరం లేదా ? చెప్పమనండి. మీరు పాస్ చేసుకుంటే అభ్యంతరం లేదు మేము ఆ రిపోర్టు తెలుసుకోవలసిన అవసరం లేదని చెప్పమనండి. వారు పాస్ చేసుకుంటే చేసుకోమనం. తప్పు చేస్తే తప్పు అని చెప్పవలసి ఉంటుంది.

శ్రీ సి. ఆనందరావు :—అది పెడితే బాగానే ఉంటుంది. పెట్టకపోతే యేమి అవుతుంది ? బిల్లు పాస్ చేయడానికి లేదా ?

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఇది మంత్రిగారు బాధ్యతగా మాట్లాడే మాటనేనా?

(ఇంటరప్షన్)

పంచాయితీ కమిటీలు యింతకన్నా బాగా ఉన్నాయి. మండల ఆఫీసులో జరిగే మీటింగులు యింతకన్నా బాగా ఉన్నాయి.

1969 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1969 సం॥ 36 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీమతి వై. సీతాదేవి :-- రామకృష్ణారావు గారి రిపోర్టును కన్ఫర్మ్ చేసుకుంటూనే దీనిని తయారుచేయడం జరిగింది. వారేదైతే కోట్ చేసినారో ఆ రూలు దీనికి వర్తించదు.

You please see Rule 295, Sir, under Paper quoted to be laid on the Table. It reads like this:- "295. If a Minister quotes in the House a despatch or other State paper which has not been presented to the House he shall lay the relevant paper on the Table: "

Here, please refer proviso 2, which reads as follows:

"Provided further that where a Minister gives రెండవ పేరా - చూచుకుంటే in his own words a summary or gist of such despatchor State paper, it shall not be necessary to lay the relevant paper on the Table." అని కూడా క్లియర్‌గా వుంది. ఆ రూలు దీనికి వర్తించదని మనవిచేస్తూ ఈ బిల్లుకు 3 అమెండుమెంట్స్ ఉన్నాయి. ఆ అఫీషియల్ అమెండ్‌మెంట్స్ తమ ద్వారా తెస్తానని మనవిచేస్తున్నాను.

(యింటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఈ రూలు పొజిషన్ కోట్ చేసినారు కదా.

Smt. Y. Sita Devi:— Yes. Here, Rule 297 is not the appropriate one. As per Rule 295, second proviso, "....it shall not be necessary to lay the relevant paper on the Table."

(యింటరప్షన్)

యీ రూలు 297 దీనికి వర్తించదు. ఎందుచేతనంటే యింతకు ముందు నా మినిస్టరుగారు ఎక్స్‌ప్లెయిన్ చేసినారు. 295 థర్డ్ పేరా చూడమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—మినిస్టరుగారు జిస్టు ఆఫ్ రిపోర్టు యిచ్చినానని అంటున్నారు. ఆ విషయం చెప్పండి ?

శ్రీమతి వై. సీతాదేవి:—అబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో యిచ్చినాము. అట్లాగే నేను ఎక్స్‌ప్లెయిన్ చేసినప్పుడు క్లియర్‌గా జిస్ట్ ఆఫ్ ది రిపోర్టు చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—జిస్టు ఆఫ్ ది రిపోర్టు యిచ్చినామని మంత్రిగారు రెండు సార్లు చెప్పినారు. మాకు రాలేదు. ఖైమిస్టేక్ తమ దగ్గర ఉందా ? చెప్పండి.

శ్రీమతి వై. సీతాదేవి:—ఇది క్లియర్‌గా జిస్టు ఆఫ్ ది రిపోర్టు చదువు కోండి. I will once again read the proviso to Rule 295, which is clear. "Provided further that where a Minister gives in his own words a summary or gist of such despatch or State paper, it shall not be necessary to lay the relevant paper on the Table." అని క్లియర్‌గా ఉంది. ఈనాడు యీ బిల్లు పెట్టినప్పుడే ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అసలు ఆ జిస్ట్ ఏది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు మినిష్టరుగారు చెప్పింది వినరు. అది వినాలి కదా.

శ్రీ డి.కె సమరసింహారెడ్డి:— నేను విన్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మినిష్టరు గారు చెప్పింది నేను వినాలి కదా, హౌస్ ఆర్డరులో లేకపోతే ఎట్లా?

Dr. Md Vizarat Rasool Khan :—Sir, the Minister has not given the details. I wanted to know as to what was the total cost of the Project and what was the fees prescribed for the Engineering, Medicine and M.B.A. Courses ? There is discrimination. We are not satisfied. What is this ? She has to spell out the details.

Sri N. Indrasena Reddy :—Sir, one point.

( Interruptions )

Point of order, Sir.

( Interruptions )

Sri D. K. Samarasimha Reddy :—Sir, I have raised a point of order. Give ruling on my point of order, first.

Mr. Deputy Speaker :—Yes.

( Interruptions )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : —నేను చెప్పిన తర్వాత తమరు రూలింగు యివ్వండి నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసినాను. మంత్రిగారు వేరే రూలు చెప్పినారు. Whether that Rule applies here or not, we must see. You must hear me ; then, you can give your ruling.

She has quoted Rule 295. She has read out 2nd proviso to Rule 295. That is not correct, Sir.

( Interruptions )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ రిపోర్టు పెట్టాలని రూల్సు చెబుతున్నాయి దానిని పెట్టడానికి అభ్యంతరం యేమిటి ? ఆ రిపోర్టు పెట్టమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ రిపోర్టు యీ సమావేశం ముగిసేలోగా పెడతారా ?

Smt. Y. Sita Devi :— It is not binding on the Government as per Rule 295. I have already stated as per 2nd proviso, to Rule 295, we need not place the paper on the Table.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 295 ప్రొవిజో క్రింద అవసరం లేదని చెబుతున్నారు. దీనికన్నా ముందు యింకొక ప్రొవిజో ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దీనిలో యేమి ఉంది అంటే, I will read out : "295. If a Minister quotes in the House a despatch or other State paper which has not been presented to the House he shall lay the relevant paper on the Table :

Provided that this rules shall not apply to any documents which are stated by the Minister to be of such a nature that their production would be inconsistent with public interest :

Provided further that where a Minister gives in his own words a summary or gist of such despatch or State paper it shall not be necessary to lay the relevant papers on the Table."

1—00 గం. శ్రీ పి. ఆనందరావు — యిప్పుడే చదివారు. ఏదైనా పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉంటే అడగవచ్చు. దీనికి దానికి సంబంధం లేదు. ముడి పెడితే ఎట్లాగు ?

శ్రీమతి వై. సీతాదేవి:—అధ్యక్షా, అఫిషియల్ ఎమెండుమెంట్సు ప్రవేశ పెడుతున్నాను.

Dr. Mohd. Vizarat Rasool Khan :—Whether the Government is having the correct picture.

Mr. Deputy Speaker :—I am satisfied that it is not necessary.

(Interruptions)

(కొంత మంది కాంగ్రెసు—ఐ సభ్యులు అధ్యక్ష స్థానము వైపు గావడం జరిగింది.)

( ఇంటరప్షన్స్ )

(షేమ్, షేమ్, షేమ్ అని కేకలు వేశారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:—ఆ స్థానానికి మచ్చ తేవద్దు····కర్ణ·· యింత కంటే దరిద్రం లేదు...

(శ్రీ కె. బాపిరాజు అధ్యక్షుల స్థానము వైపు ఏదో అంటూ రాబోతుండగా డిప్యూటీ స్పీకర్ వారిని వారి స్థానానికి వెళ్లవలసిందిగా కోరారు).

Mr. Deputy Speaker:—Nothing will go on record. ఒక సారి రూలింగు యిచ్చాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రభాకర రావు:—సభ్యులు అడిగిన దానికి — నిరాకరించిన కారణంగా — అందుకు వ్యతిరేకిస్తూ నిరసనగా మా పార్టీ తరఫున మేమంతా సభ నుంచి వాకౌట్ చెస్తున్నాము.

(కాంగ్రెసు—ఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు).

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అందరూ పాయింటు అఫ్ ఆర్డర్ అని అంటే ఎట్లాగు—రూలింగు యిచ్చాక......

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:—పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. మీరు యిచ్చిన రూలింగులో కొన్ని రూల్సు చదివారు. ఆ రూల్సు ఎట్లాగు అప్లయి అవుతాయని మేము అడుగుతున్నాము. సభకు ఎడ్వకేట్ జనరల్‌ను పిలిపించండి.

(ఇంటరప్షన్స్)

చెబితే వినరు, గిచ్చితే ఏడ్చుతారు అన్నట్లుగా ఉంది. అడిగిన దానికి సమాచారం అందివ్వకుండా యిష్టము వచ్చినట్లు వ్యవహారించితే ఎట్లాగు? జిస్ట్ యిచ్చాము అని అన్నారు. ఆ జిస్ట్ మా దగ్గరకు రాలేదు. మీ దగ్గర ఉందా ఆ జిస్ట్ చదివి విని పించండి. మీకు మెజారిటీ ఉంది కదా అని మేము బిల్లు పాసు చేసుకుంటామంటే ఎట్లాగండి? మాకు వచ్చిన అనుమానాలు నివృత్తి చేసి మీ బిల్లును మీకు పాసు చేసుకోండి. మేము అడిగిన జిస్ట్ విషయం ముందు చెప్పండి. మేము అడినటువంటి విషయాన్ని మీరు కన్సిడర్ చేసే పద్ధతిలో కాకుండా జిస్ట్ కూడా యివ్వకుండా రెండు మూడు సార్లు చెప్పామని చెబుతున్నారు. రూల్సుకు కాంట్రడిక్టరీగా రన్ చేసుకుంటూపోతే సభా మర్యాదకు భంగము కలుగుతుంది. ఆ స్థానములో కూర్చుని కూర్చుని వ్యతిరేకంగా పోతే ఈ సభా హక్కుల్ని ఎవరు రక్షిస్తారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—వారు అడిగినప్పుడు చెప్పారు. రూలు 295 ప్రకారం అవసరం లేదని చెప్పాము. జిస్ట్ కూడా ఉంది. సమరసింహారెడ్డిగారూ, మీరు అడిగినది ఒక్కటే....

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— జిస్టు ఎక్కడ ఉంది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మంత్రిగారు నేను చెప్పినది ఒక్కటే...

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— జిస్ట్ ఎక్కడ యిచ్చారు? యివ్వకుండా రెండు మూడు సార్లు యిచ్చామని చెబుతున్నారు...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— జిస్ట్ రిటెన్‌గా యివ్వలేదు. వారు ఓరల్‌గా చెప్పారు.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— రామకృష్ణారావుగారి రిపోర్టు గురించి చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు అడిగారు—చెప్పాను—విన్న తరువాత మరల అడుగుతారేమిటి? రూలింగు యిచ్చాక మరల అడుగుతారేమిటి?

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— నేను క్లారిఫికేషను అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— నేను చెప్పాను— మీరు విన్నారు— ఎన్ని సార్లు అడుగుతారు?

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— మేము అడిగిన దానికి వారు చెబితే కదా;

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— వారు చెప్పారు....

శ్రీ యన్. రాఘవరెడ్డి:— మంత్రిగారు బిల్లును కన్సిడరేషనులోనికి తీసుకోవడానికి ప్రవేశపెట్టారు. ప్రవేశ పెట్టిన తరువాత, నాలుగు గంటలు చర్చలు జరిగిన తరువాత, క్లాజువారీ చర్చజరుగుతున్నప్పుడు, సాంకేతికపరమైన విషయాలు వచ్చినప్పుడు బిల్లును పాసు చేసుకోవడం మంచిదా? మీరు రూలింగ్‌కు వెనుకకు పోతున్నారు....

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి:— జిస్ట్ యిచ్చినారు అని చెబుతున్నారు... ముందు మీకు ఆ జిస్ట్ వచ్చిందా?

శ్రీ యన్. రాఘవరెడ్డి:— ఫ్లోరు లీడర్సు చెప్పడానికి అవకాశం యిచ్చారా? మేము ఎమెండుమెంటు యిచ్చాము. దాని మీద మేము చెప్పడానికి అవకాశం యివ్వడం లేదు. దాని మీద మా అభిప్రాయాన్ని వ్యక్తం చేయనివ్వకుండా మీరు బిల్లు పాసు చేసుకుంటున్నారు, మీరు సభను నడపలేరు. చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా సభ నుంచి మా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యులము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీ గౌ. సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

Mr. Deputy Speaker:—The question is that :

"The Andhra Pradesh Institute of Professional Studies Bill, 1989" be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Now I will take up Clauses.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— రాఘవరెడ్డిగారి ఎమెండుమెంట్స్ ఉన్నాయి. వారి చెప్పినది వినకుండా......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— వారి ఎమెండుమెంటు వచ్చినప్పుడు వారి పేరు పిలిచాను.

Sri Ch. Vidyasagar Rao :—Sir, under Rule 297 of Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly—

"If in answer to a question or during debate a Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any orher person or authority he shall ordinarily lay the relevent document or parts of document containing that opinion or advice or a summary thereof on the Table."

జీస్ట్ గురించి అయిదు నిమిషాలు చెప్పారు. రామకృష్ణారావు గారి రిపోర్టు యిప్పుడు పెట్టడానికి వీలు కానప్పుడు మధ్యాహ్నమైనా పెట్టి బిల్లు పాసు చేసుకో వచ్చు. యిది ప్రయివేటా? ప్రభుత్వమా అని అన్నప్పుడు ఉద్దేశ్యములు, కారణ ములు అన్న దాంట్లో "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రాజ్యములో వృత్తి విద్యా సంస్థను అత్యున్నత స్థాయిలో ప్రారంభించుటకు ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించుటకు గాను, కొంత కాలముగా పరిశీలించుచున్నది" అని స్పష్టముగా పెట్టారు. కాబట్టి దీనిని మధ్యాహ్నము తీసుకోవచ్చు. రిపోర్టు పెట్టండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నాలుగు గంటలు డిస్కషన్ అయినది. సభ్యులు అందరూ మాట్లాడారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— రిపోర్టు పెట్టి డిస్కస్ చేస్తే బాగుంటుంది. రిపోర్టు పెట్టి డిస్కస్ చేయడానికి అబ్జెక్ట్ చేస్తున్నందులకు నిరసనగా మా భారతీయ జనతాపార్టీ సభ్యులము సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీ గౌ. సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

1-10 గం
మ.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, బిల్లుయొక్క ఉద్దేశములో చాలా క్లియర్‌గా చెప్పారు. రామకృష్ణా రావు రిపోర్టును ఆధారం చెసుకొని ఈ బిల్లును ప్రవేశ పెట్టామని అన్నారు. ఈ బిల్లులో ఉద్దేశాలు వెలిబుచ్చినప్పుడు, రామకృష్ణా రావు చైర్మన్‌గా వున్న కమిటీ రిపోర్టును ఆధారం చేసుకొని బిల్లును ప్రవేశ పెట్టామని అన్నారు. అటువంటప్పుడు ఆ రిపోర్టు ఏమిటో కామన్‌సెన్స్‌తో ఆలోచించినా ఆ విషయాలను తెలుసుకోవలసిన అవసరం ప్రతి సభ్యునికి ఉంటుంది. ఇది కానంటారా కాదంటారా చెప్పండి. ఆ మాట బిల్లులో అనకుండా ఉంటే, నేను అడిగి ఉండేవాడిని కాను. చెప్పారు కాబట్టి తెలుసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ బిల్లు మంచిదే, నేను వ్యతిరేకించడం లేదు. పాస్ చేయడానికి మీరు ఎడాప్టు చేసే ప్రొసీజరు తప్పు అసంబ్లీ సాంప్రదాయాలను తుడిచి పెడుతున్నారు. అది మంచిది కాదు. ఇప్పటికయినా రిపోర్టును పెట్టండి. మా హక్కును తుడిచి పెడతా మంటే అది నేను ఏమాత్రం ఒప్పుకోను. ఇది నా హక్కుకు సంబంధించిన విషయం కావాలంటే మధ్యాహ్నము రిపోర్టు పెడతామంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీమతి వై. సీతాదేవి:—జిస్టను, బిల్లును ప్రవేశ పెట్టినప్పుడే నేను చెప్పడం జరిగింది. ఐటంవైజ్ క్లాజ్ 4—ఆబ్జెక్ట్సు ఎండ్ రీజన్స్‌లో క్లియర్‌గా చెప్పాము తప్పకుండా వారిని అప్రూవ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—నాకు అప్రూవ్ చేయడంలో అభ్యంతరం ఏమీ లేదు. రిపోర్టును పెట్టమని అడిగే హక్కు నాకుంది. నా హక్కును కాపాడతారా లేదా?

శ్రీమతి వై. సీతాదేవి:—అధ్యక్షా, ఒకసారి తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత దానిమీద చర్చ జరగడం బాగులేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—ఎవరు ఏ రూలింగ్ ఇచ్చినా, ప్రజలు నాకిచ్చిన ఈ హక్కును తుడిచిపెట్టే హక్కు ఎవరికీ లేదు. తప్పకుండా రిపోర్టును టేబుల్ మీద పెట్టి తీరాలని మరొకసారి కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:—ఇప్పుడే రిపోర్టు పెట్టాలంటే ఎట్లా సాధ్య మవుతుంది? సాధ్యము కాదు'

శ్రీ సి. నర్సిరెడ్డి:—రామకృష్ణారావు కమిటీ రిపోర్టు ఏమిటో తెలుసుకో కుండా గుడ్డిగా పాస్ చేయడం న్యాయంకాదు. అది తప్పు. ప్రభుత్వము పొరపాటు చేస్తున్నది. అటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదు. సభను కించపరచ కూడదు. దీని స్థాయిని దిగజార్చకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:—మా అభిప్రాయం అలాంటిది ఏమీ కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—లేకపోతే, ఆ రిపోర్టును పెట్టండి.

Smt. Y. Sita Devi:—The Member should not insist like that. Sir, when you have given your ruling, there should not be any discussion. అట్లామాట్లాడకూడదు. మీరు రూలింగ్ ఇచ్చారు. మరల చర్చ అనవసరం చర్చ కొనసాగించకూడదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— రూలింగ్ గాని, ఏమయినా గానీ, మిమ్ములను అక్కడ కూర్చో బెట్టాము. మిమ్ములను గౌరవించడం, మర్యాద చేయడం మా ధర్మం. మీకు ప్రత్యేకంగా నమస్కరిస్తున్నాను. అయితే మా హక్కును తుడిచిపెట్టే హక్కును మీకు ఇవ్వలేదు. దాన్ని మేము కాపాడుకోవలసిన అవసరం వుంది. నేను అడిగిన రిపోర్టును టేబుల్ మీద పెట్టిస్తారా లేదా? వాళ్ళు, మీరు కూడా లేదని అంటే, నా నిర్ణయం నేను తీసుకుంటాను.

శ్రీమతి వై. సీతాదేవి:— రూలింగ్ ఇచ్చిన తరువాత దీనిమీద చర్చ అనవసరం. తిరిగి చర్చ ఉద్భవించదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— నా హక్కును హరింపజేసే హక్కు మీకు లేదు. నా ప్రజలిచ్చిన హక్కును తుడిచిపెట్టే హక్కు ఏ స్పీకర్‌కు గాని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు గాని లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. రిపోర్టును టేబుల్ మీద పెట్టమని, యాజ్ ఏ మెంబర్, అడగడానికి సంపూర్ణమైన హక్కు వుంది నాకు.

( ఇంటరప్షన్ )

శ్రీమతి రజని రమణి (విశాఖపట్నం—2):— అధ్యక్షా, నా సబ్‌మిషన్ ఏమిటంటే, సభ ఉదయం 9 గంటలకు ప్రారంభమైనది. ఈ బిల్లును ప్రవేశ పెట్టినప్పుడు మొదట ఈ రిపోర్టును అడగలేదు. ఇపుడు లాస్ట్ మూమెంట్‌లో అడుగుతున్నారు. ఉదయం 9 గంటల నుండి ఇప్పటివరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. అందరు మెంబర్లు పాల్గొన్నారు. అప్పుడేమో రిపోర్టును గురించి గాని, రిపోర్టు యొక్క ప్రాధాన్యత మీద గాని గుర్తుకురాని వాళ్ళు, ఈ బిల్లును పాస్ చేయాలనే సమయంలో, ఆఖరి క్షణంలో రిపోర్టు కావలెనని అడగడంలో వారికి ఈ బిల్లును పాస్ చేయడంలో చిత్తశుద్ధి లేదని మీకు తెలియజేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోను బిల్లును పాస్ చేయాలి, అది ప్రభుత్వ లక్ష్యం.

శ్రీ సి. నర్సిరెడ్డి:—పాస్ చేయడంలో నాకేమీ అభ్యంతరం లేదు. నా హక్కును సాధించి తీరుతాను.

శ్రీమతి రజని రమణి:— అటువంటప్పుడు, మొదట్లోనే ఆ రిపోర్టును అడుగవలసింది? ఎందుకు అడుగలేదు?

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను మాట్లాడినప్పుడు, మొదటి వాక్యముతోనే రిపోర్టు కావలెనని కోరినాను. అప్పుడు వారు తేరేమో. కావలసి వస్తే గిలాడ్డి చూడాలి. అప్పుడు అడిగాను, ఇప్పుడూ అడుగుతున్నాను. నేను పూర్తి ... మీలో వాదిస్తున్నాను. పాస్ చేయడంలో నాకు అభ్యంతరం లేదు. నా హక్కును తుడిచిపెట్టే హక్కు ఎవరికీ లేదు.

శ్రీ సి. ఆనందరావు:— మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత, ఇవుడు రిపోర్టు అడగడం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— రూలింగ్ నా హక్కును తుడిచిపెట్టలేదు. రూలింగ్ ఇచ్చే అధికారం మీకు వుండవచ్చు. అయితే ఆ రూలింగ్ నా హక్కును తుడిచి పెట్టలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ — బిల్లులో రామకృష్ణారావు కమిటి రిపోర్టు పొందుపరచారా లేదా అన్న విషయాన్నే అడగాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను కౌన్సిల్లో 10 సంవత్సరాల నుండి, ఇక్కడ 6 సంవత్సరాల నుండి పని చేస్తున్నాను. ఎన్నో సార్లు రిపోర్టును గురించి అడిగినప్పుడు, తప్పకుండా రిపోర్టును పెట్టేవారు. రిపోర్టు లేకపోతే, మా దగ్గర ఇప్పుడు లేదు, పొరపాటు జరిగింది, తరువాత పెడతాము అని చెప్పడం జరిగింది గాని, ఈ మాదిరిగా చెప్పలేదు. మీ మొండి వైఖరి తప్పు. ఒక సభ్యుని హక్కుని హరింప జేసే చర్య ఎప్పుడూ జరగలేదు. ఈ తప్పులను సవరిస్తే గాని మీరు సక్రమంగా పరిపాలన చేయలేరు. పొరపాటు అనేది అందరం చేస్తాము. అయితే వాటిని సరిదిద్దేది మన అందరి మీద వుంది. మేము ఏదయితే పొందాలో దాన్ని మేము వదులుకోము. చెప్పండి మాకు ఇస్తారా లేదా ?

శ్రీ నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్):— మంత్రి గారు చాలా మొండిగా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— రిపోర్టు శాసన సభ ముందు పెట్టాలంటే ప్రభుత్వం కూడా తయారుగా లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను అందరి మాదిరిగా వాకౌట్ చేయవచ్చు. పద్ధతి అది కాదు. కాని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. మీరు అవలంబించే సాంప్రదాయం మంచిది కాదని తెలుపుతున్నాను, ఇదే గనుక అవలంబిస్తే మీకు నష్టము జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. నాకు దురుద్దేశము లేదు సభా సంప్రదాయాలను కాపాడాలని నేను ఇంతవరకూ చెబుతూనే వున్నాను.

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ వృత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం. పు 33 నెం.ఎల్.ఎ. బిల్లు).

శ్రీమతి వై. సీతాదేవి:—ఒకసారి రూలింగ్ ఇచ్చిన తరువాత, సభ్యులు రిపోర్టును పేస్ చేయాలని కోరడం సరియైనది కాదు. ఇట్ రిఫ్లెక్ట్స్ ఆన్ స్పీకర్స్ రూలింగ్. కాబట్టి, నేను మెంబరు గారికి రేపు పర్సనల్‌గా రిపోర్టును సర్క్యులేట్ చేస్తాను. ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు తృప్తి చెందారా?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాత నగర్):—ఏదయినా ఒక బిల్లును తెచ్చి, హడావిడిగా పాస్ చేసేదానికి ముందుగా ప్రొసీజరల్‌గా ఇర్రెగులారిటీ ఏమిటనే విషయాన్ని గమనంలోకి తీసుకోవలసి వుంది ఈ ఇర్రెగ్యులారిటీస్‌ను గురించి సభ్యులు అనేక పద్ధతులలో చెప్పారు. ఇర్రెగ్యులారిటీస్‌తో మనం ఏ పని చేసినా అది రెగులరైజ్ కాదు. ఒకవేళ బిల్లును పాస్ చేసుకోవాలంటే ఈ లీగల్ యాస్పెక్ట్‌పై కోర్టుకు పోతే చాలా ఇబ్బందులుంటాయనే దాన్ని మనం గమనంలోకి తీసుకోవలెను. దాన్ని దృష్టిలోకి తీసుకోకుండా, మాకు మెజారిటీ వుంది, ఏదయినా చేయవలసిన అవసరం వుంది అనే యాంగ్జయిటీతో పాస్ చేసుకొన్నందువల్ల, మంచి ఫలితాలు రావు. ఇప్పుడు సభ్యులు వ్యక్తపరిచిన ఆవేశాలు, లేక వాకౌట్లు చూసినట్లయితే ఇప్పుడు నర్సిరెడ్డిగారు చాలా పేషెంటుగా చెప్పారు. ఇది మిమ్మల్ని స్ట్రెయిన్‌దెన్ చేయడానికే చెబుతున్నాము. కృష్ణారావుగారి రిపోర్టును చదివితే మిమ్మల్ని ఇంకా సపోర్టు చేసేదానికి వీలుంటుంది. అది మాకు ఇవ్వాలి. మేము అదే అభిప్రాయం కలిగి ఉన్నాము. ఇక కోర్టుకి వెళ్లినా మిమ్మల్ని క్వశ్చన్ చేసేవాడు ఉండడు. సభాగౌరవాన్ని కాపాడుతూ బిల్లుని పాస్ చేసుకోవాలి అంటే మీరు ఆ రిపోర్టు పెట్టాలి. లేకపోతే సెలెక్టు కమిటీకి అయినా పంపించండి. 1-20 గం. మ.

(ఇంటరప్షన్)

ఇది ఆంధ్రప్రదేశంలో ఒక వెలుగుని ప్రసాదించే బిల్లు. అట్లాంటి వెలుగునిచ్చే బిల్లులో ఇర్రెగ్యులారిటీస్ ఉండకూడదు అనే ఉద్దేశంతో ఇది రాణించేదిగా ఉండాలనే ఉద్దేశంతో చెబుతున్నాము. ఏదో హడావుడిగా బిల్లు చేసింది ఇమ్మెచ్యూరిటీతో ఉంది అని తరువాత ప్రజలు అనుకోకుండా ఉండాలని మా పార్టీ అభిప్రాయం. దీనిని సెలెక్టు కమిటీకి పంపండి. హేస్టీగా చేయవద్దని మనవి చేస్తున్నాను. మేము దీనిని చెడగొట్టడానికి కాదు చెబుతున్నది. మన సభా సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఇటువంటి ఏ కార్యక్రమము జరగకూడదని అటువంటి కార్యక్రమాలను మనం నిండు సభలో అనుమతించకూడదనే చెబుతున్నాము.

శ్రీమతి వై. సీతాదేవి:—అధ్యక్షా, నేను మొట్టమొదటనే చెప్పాను ఈ బిల్లుమీద దాదాపు నాలుగు గంటలు చర్చ జరిగింది. సెలెక్టు కమిటీ ఏమీ అక్కరలేదు.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ వత్తి విద్యా సంస్థ బిల్లు. (1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— ఏమీ లేకపోతే మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి. పి. ఐ. పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నాయని నరసింహారెడ్డి:—కృష్ణారావుగారి రిపోర్టు రేపు ఇస్తామన్నారు. ఇప్పుడే ఇవ్వాలి లేకపోతే బిల్లు రేపే పాస్ చేసుకోవాలి. ఇప్పుడే చేస్తే మేముకూడా వాకౌట్ చేస్తున్నాము.

(జనతా పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు.)

1-30 గం. ము. Dr. Vizarat Rasool Khan :—Sir, on an earlier occasion also I expressed my doubt about the establishment of the Institute for Professional Courses. The big question is the money which is required for establishing such a big institution which includes medical, Engineering and M.B.A. Nobody knows what would be the total expenditure; recurring and non recurring. The Minister may give details of the recurring and non-recurring expenditure, and where from the Government is going to get all the money.

The Minister may also inform the House if the Admission will be based on the common entrance test which is held no or will there be a separate Test for admission to this Institution?

Mr. Deputy Speaker :—I shall now put the clauses to vote.

## CLAUSE 2

Mr. Deputy Speaker :—There are two Official amendments.

Smt. Y. Sita Devi :—Sir, I move :

"After sub-clause (n) of Clause 2 insert the following :

"(O) School" means a school of studies established under clause (i) of section 4."

"Re-number clauses (O) and (P) as clauses (p) and (q) of clause 2 respectively."

Mr. Deputy Speaker :—Amendments are moved.

The question is :

"After sub-clause (n) of clause 2 insert the following :

"(O) school" means a school of studies established under clause (i) of section 4,"

"Re-number clauses (o) and (p) as clauses (p) and (q) of clause 2 respectively."

(Pause)

The amendments were carried.

Mr. Deputy Speaker :—The question is :

Clause 2 as amended do stand part of the Bill

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSES 3 to 9

Mr. Deputy Speaker :—The question is :

Clauses 3 to 9 do stand part of the Bill.

The motion was adopted and clauses 3 to 9 were added to the Bill.

CLAUSE-10

Mr. Deputy Speaker :—There is one official amendment.

Smt. Y. Sita Devi :—Sir, I move ;

"In item (f) of sub-clause (2) of Clause 10 for "such agent" substitute "a sub-committee of the Governing Council."

Mr. Deputy Speaker :-Amendment is moved.

The question is :

"In item (f) of sub-clause (2) of Clause 10 for "such agent" substitute "a sub-committee of the Governing Council."

The amendments was carried.

The quesation is :

Clause 10, as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 10 as amended was added to the Bill.

CLAUSE 11 to 38

Mr. Deputy Speaker :—The question is:

"That Clause 11 to 38 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 11 to 38 were added to the Bill.

CLAUSE—39

Mr. Deputy Speaker :—There is one official amendment.

Smt. Y. Sita Devi :—Sir, I move :

"In sub-clause (h) of Clause 39, for "in the third, fourth and fifth years of their study", substitute "during their study."

Mr. Deputy Speaker :—Amendment moved.

The question is :

"In sub-clause (h) of Clause 39, for "in the third, fourth and fifth years of their study" substitute "during their study."

(Pause)

The amendment was carried.

The question is :

Clause 39, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 39, as amended was added the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker :—The question is :

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Smt. Y. Sita Devi :—Sir, I move :

"That the Andhra Pradesh Institute of Professional Studies Bill, 1989", be passed.

Mr. Deputy Speaker :—Motion moved.

The question is:

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఎసైన్ు
చేసిన భూములు (అంతరణల నిషేధం)
సవరణ బిల్లు.
(1989 సం. పు 38 నెం.ఎల్.ఎ.బిల్లు).
(ఆమోదింపబడినది).

"That the Andhra Pradesh Institute of Professional Studies Bill, 1989", be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker :—The House is adjourned to meet again at 3-00 p.m. today.

(The House then adjourned at 1-30 p.m. to meet again at 3-00 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 3 గం.లకు సమావేశమైనది.

(శ్రీ కె. సుబ్బారెడ్డి అధ్యక్షత స్థానములో వున్నారు.)

## సభా కార్యక్రమము

Chairman ;—As there is no quorum. the House is adjourned for fif.een minu es.

(The House then adjourned at 3-03 p.m. 3—03 గం. సా.

సభ తిరిగి మ. 3—20 గం.లకు సమావేశమైనది.

( సభాపతి అధ్యక్షత స్థానములో వున్నారు )

## ప్రకటన

19—9—89 వ తేదీన సభ నిర్వహించు కార్యక్రమము గురించి.

Mr. Speaker :—I am to announce to the House that the Business Advisory Committee has decided that the Andhra Pradesh Local Bodies Electoral Reforms Bill 1987 (as Reported by the Select Committee) will be taken up to-morrow, i.e. on 19-9-1989 and there will be no Question House.

## ప్రభుత్వ బిల్లు

1989 సం. ఆంధ్రప్రదేశ్ ఎసైన్ు చేసిన భూములు (అంతరణల నిషేధం) సవరణ బిల్లు.

(1989 సం.పు 38 నెం. ఎల్. ఎ. బిల్లు)

Minister for Revenue (Shri D. Veeraiah Chowdary) :—Sir, I beg to move :

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ ఎసైను
చేసిన భూములు(అంతరణల నిషేధం)
సవరణ బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Amendment Bill, 1989" be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

Now Shri Ch. Vittal Reddy will initiate discussion, please.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సపూర్) :— అధ్యక్షా, దయచేసి మంత్రి గారు వివరణ తెలిపితే బాగుంటుంది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, 1977 వ సంవత్సరంలో ఈ ఎస్సయిన్డు ల్యాండ్ గురించి, బదలాయింపుకు సంబంధించి ఒక చట్టం చేయడం జరిగింది. దీనిలో అమ్మకాన్ని గాని, అన్యాక్రాంతం చేయడం గాని నిషేధించడం జరిగింది. దానికి సంబంధించి ఈనాడు ఆచరణలో, అమలులో కొన్ని యిబ్బందులను ఎదుర్కొంటున్నాము, క్రొత్తగా కొన్ని కార్యక్రమాలను తీసుకున్నాము కాబట్టి దానిలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం వున్నది. ఇవి చాలా చిన్న, స్వల్పమైన సవరణలు. దీనిలో మొదటగా ఆనాడు తాలూకాలో తహశీలుదార్లు వుండేవారు. అయితే కాలక్రమేణా మనం మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టాము కనుక దానిలో తహశీలుదార్లకు బదులు యం. ఆర్. ఓ. అని చెప్పి ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. అదే విధంగా అంతకుముందు వున్న చట్టంలో, పూర్వం తహశీలుదారు గాని, ఆర్. డి. ఓ. గాని ఒక నిర్ణయం చేస్తే దాన్ని అపీలు చేయడానికి ఆస్కారం లేకుండా వుండేది. అందువల్ల కాలక్రమేణా, ఈనాడు పరిపాలనలో ఏదయినా అన్యాయం జరిగిందని చెప్పి ప్రభుత్వ దృష్టికి గాని, కలెక్టర్ దృష్టికి గాని వచ్చినప్పుడు దాని మీద అపీలు చేయడానికి, లేదా రివిజన్‌కు కూడా ఈ చట్టంలో అవకాశం కల్పించబడింది. అందువల్లనే ఈ ఎమెండ్‌మెంట్స్‌ను ప్రపోజ్ చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, బిల్లు చిన్నదే అయినా దీని ఆశయం మాత్రం చాలా గొప్పదే. కొన్ని సవరణలను తీసుకు వచ్చారు. ఇదివరకు తహశీలుదారుకు వుండే అధికారాలను ఈ బిల్లు ద్వారా మండలాధికారికి ధారాదత్తం చేస్తున్నారు. విచారణ చేసిన తరువాత సబ్ కలెక్టరుకు, ఆ తరువాత కలెక్టరుకు పోవాలి. అవసరమైతే రెవిన్యూ బోర్డుకు, చివరకు హైకోర్టు వరకు పోయే అవకాశం కలిగించినట్లు ఇందులో వుంది. ఇప్పుడున్న చట్టంలో కూడా ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు, ఒక వేళ తహశీలుదారు అన్యాయం చేస్తే, ఆర్. డి. ఓ. దగ్గరకు, కలెక్టర్ దగ్గరకు కూడా అపీలుకు పోవచ్చు. రెవిన్యూ కమిషనర్ దగ్గరకు, చివరకు హైకోర్టుకు కూడా పోవచ్చు,

1989. సంవత్సరం ఆంధ్రప్రదేశ ఎసైను
చేసిన భూములు (అంతరణల నిషేధం)
సవరణ బిల్లు.
(1989 సం పు 38 నెం. ఎల్.ఎ. బిల్లు.)
(ఆమోదింపబడినది).

ఇప్పుడున్న చట్టంలో అందుకు అవకాశాలు వున్నాయి. ఆచరణలో జరుగుతున్నాయి. ఇప్పుడు అదనంగా చేయవలసిన అవసరం లేదు. కనుక నేను చెప్పేది ఏమిటంటే పేద, బలహీన వర్గాల వారు, హరిజనులు ఎవరయితే అట్టడుగున వున్నారో, వాళ్ళకు మనం ల్యాండ్స్ యిచ్చాము. ఆ పట్టాలు అన్నీ కొంతమంది భూస్వాములు కాజేశారు. ధనవంతులు కాజేశారు. ఎప్పుడయితే ధనవంతులు మనం యిచ్చిన ల్యాండ్, కాజేశారో, దాన్ని రద్దు చేసే అధికారం ఆ రెవిన్యూ మండలాధికారికి, లేదా తహశీలుదారుకు వున్నది. కలెక్టరుకు కూడా అధికారాలు వున్నాయి. ఈ మధ్య మేము చూస్తున్నాము. రెవిన్యూ మండలాధికారి, లేదా తహసిలుదారు రద్దు చేయగానే వెంటనే న్యాయస్థానాలకు వెళ్ళి స్టే తీసుకురావడం జరుగతోంది. దీనివల్ల మన ఆశయం, లేదా ధ్యేయం మృగ్యం అవుతోంది. నేను ఒక ఉదాహరణ చెబుతాను. కిష్టాయపల్లిలో పేదవారి భూమిలో ఒక భూస్వామి 60 ఎకరాల భూమి తీసుకున్నాడు. రిజిష్టర్ కూడా చేయించుకున్నాడు. ఆ యొక్క భూములను రెవిన్యూ మండలాధికారి రద్దు చేస్తే వెంటనే న్యాయస్థానాలకు వెళ్ళి స్టే తీసుకురావడం జరిగింది. దీని వలన పేదవారికి, బలహీనవర్గాలకు యిచ్చిన భూములను కూడా, వేలాది ఎకరాలు కాజేయడం, అన్యాక్రాంతం కావడం చూస్తున్నాను. రిజిస్టర్ చేయించుకుంటున్నారు. వాళ్ళకు వ్యతిరేకంగా యిప్పుడు చర్యలు తీసుకోవాలంటే, వారు న్యాయస్థానాలకు పోకుండా మనం అడ్డు తగులుతే, ఏదయినా రిస్ట్రిక్షన్ పెడితే మనం అనుకున్న ధ్యేయం సాధించగలుగుతాము. లేనట్లయితే సాధించలేమని నేను స్పష్టంగా చెబుతున్నాను. రెండు — ఎవరయినా భూస్వాముల అధీనంలో వున్న లావాని భూములు కూడా వున్నాయి. గవర్నమెంట్ ల్యాండ్స్ కూడా దురాక్రమణ చేశారు. అటువంటి ల్యాండ్స్ కూడా రెవిన్యూ అధికారులు ముట్టుకుంటే, న్యాయస్థానాలకు వెళ్ళి స్టే ఆర్డర్స్ తీసుకవస్తున్నారు. నేను చిన్న ఉదాహరణ చెబుతున్నాను 20, 30 సంవత్సరాలుగా సేద్యం చేస్తున్న భూములు కూడా, అధీనంలో వున్న భూములను కూడా ఈనాడు దురాక్రమణ చేసి, హైకోర్టు ద్వారా స్టే ఆర్డర్ తీసుకురావడం జరగుతున్నది. దాన్ని ముట్టుకుండా, పంపిణీ చేయకుండా, ప్రభుత్వ భూముల విషయంలో కూడా న్యాయస్థానాలు స్టే ఆర్డర్స్ యిస్తున్నాయి, పర్యవసానంగా పేదవారికి భూమి లభించడం లేదు. 3-30 గం. సా.

కాబట్టి నేను మీతో కోరేది ఏమిటంటే ఈ చిన్న ఆక్టును దీనిని పకడ్‌బందీగా మనము చేయాలి. ఈనాడు గవర్నమెంట్ లాండ్స్ ఎక్కడ ఉన్నా, లావనీ భూములు ఎక్కడ ఉన్నా న్యాయ స్థానాలు స్టేలు ఇవ్వకూడదు. ఇంటర్‌ఫియర్ కాకూడదని జి.వో ఉంది. ఆక్టు ఉంది అయినప్పటికి కూడా పాటించడం లేదు. వేల ఎకరాల భూమి, పేదవారికి ఇచ్చిన భూమి ఈనాడు కోర్టులలో వుంది. ఆ

విధంగా కాజేయడం జరుగుతోంది. రెండోది, రెవెన్యూ శాఖలో కూడా ఈనాడు కొంత మంది అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారు. చిన్న ఉదాహరణ చెపుతాను. ఒక పేదవానికి ఇచ్చిన భూమి, వాడు సేద్యం చేస్తున్న భూమి ఇంకొకడికి ఇవ్వడం జరుగుతోంది. ఇంకొకడికి అదే భూమి మీద పట్టా సర్టిఫికెట్ అక్కడ ఇచ్చి భూస్వాములు ఆక్రమణ చేయుచున్నారు. ధనవంతులు ఆక్రమణ చేయుచున్నారు. మరి పెట్టుకుంటే వారు పోయి ఇంటరిమ్ స్టే ఆర్డర్ తెచ్చి ఆ పేదవాడిని పోలీసు సహాయంతో తొలగించి ఈనాడు ఆక్రమణ చేయుచున్నారు. కాబట్టి ఎన్నో అవకతవకలు......

మిస్టర్ స్పీకర్:—కాబట్టి దానికి దీనికి సంబంధం ఏమిటో చెప్పండి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— దానికి దీనికి ఏమి సంబంధము అంటే మనము బిల్లు చేసేటప్పుడు ఉన్న లోపాలు, ఇప్పుడు జరుగుతున్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మనము కొన్ని సెక్షన్స్ ఏడ్ చేసి, కట్టుదిట్టము చేసి సక్రమమైన బిల్లు తీసుకువచ్చినట్లయితే......

మిస్టర్ స్పీకర్:—అటువంటి అమెండ్‌మెంట్స్ ఏమైనా ఇచ్చారా?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—ఇవ్వలేదు మేము ఇవ్వకున్నా ప్రభుత్వం గ్రహించి, రెవెన్యూ మంత్రిగా అమెండ్‌మెంట్స్ తెచ్చే అధికారం వారికి ఉంది. నేను ప్రతిపాదించినది వారు దృష్టిలో ఉంచుకొని ఈ అమెండ్‌మెంటును ప్రభుత్వమే తేవలసి ఉంటుంది. తేవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈనాడు జరుగుతున్న ఆచరణ, ప్రాక్టికల్‌గా జరుగుతున్న వాటిని అన్నిటినీ దృష్టిలో ఉంచుకొని మీరే స్వయంగా అమెండ్‌మెంట్ తెచ్చినట్లయితే బాగుంటుంది. మేము అమెండ్‌మెంట్ తీసుకురాలేదు. ఈ దృష్టితో ఆలోచించి అమెండుమెంటును తీసుకువచ్చి ఈ లాండును కాపాడుకోవలసిన అవసరం ఉంది. పేదవారికి ఇచ్చిన భూమి, ఎవరయితే ఈ సమాజంలో అట్టడుగున పడి ఉన్నారో, ఎవరికయితే భూమి లేదని భూమి ఇచ్చామో వారికి అన్ని రక్షణలు ఇవ్వవలసి ఉంటుంది. ఈ గవర్నమెంట్ లాండ్స్ ఎవరికయితే పట్టాలు ఇచ్చామో, లావనీ క్రింద పట్టాలు ఇవ్వబడ్డాయో అని భూస్వాముల ఆధీనములో ఉన్నాయో ఆ భూములను తీసుకునేటందుకు పోలీసు సహకరించవలసి ఉంటుంది. పోలీసు మద్దతు ఇవ్వవలసి ఉంటుంది. రక్షణ ఇవ్వవలసి ఉంటుంది కాబట్టి, ఈ దృష్టితో మీరు అమెండ్‌మెంట్ తెచ్చి మనము ఇచ్చిన లాండ్స్‌ను కాపాడేటందుకు, ప్రభుత్వం ఈ రక్షణ ఇచ్చేటందుకు అమెండ్‌మెంట్ స్వయంగా తీసుకురావాలని మీ ద్వారా కోరుతున్నాను.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఎసైను
చేసిన భూములు (అంతరణల నిషేధం)
సవరణ బిల్లు.
1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు.)
(ఆమోదింపబడినది).

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఈ బిల్లు బాగానే ఉంది. బలపరిచేదిగానే ఉంది. ఎందుకంటే తహసిల్దారుకు ఉన్న అధికారం ఎమ్.ఆర్.వో.కు ఇవ్వడం జరుగుతోంది. కాని అదే సందర్భంలో ఒకటి రెండు మాటలు మంత్రిగారి దృష్టికి తేదలిచాను. మొన్ననే మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అది దృష్టిలో పెట్టుకొని అమెండ్‌మెంట్ తేవలసి ఉంది కాని తేలేదు. ఏమిటంటే ఒక ల్యాండ్‌లెస్ పూర్ ఇంకొక లాండ్‌లెస్ పూర్‌కి అమ్మాడు అటువంటి సందర్భములోకూడా మళ్లీ మొదటి వాడికే ఇవ్వాలనేది ఇబ్బందికరమైన సమస్యగా ఉంది. హరిజనుడు ఇంకో హరిజనుడికో, మరొకనికో, 10 కుంటలు, అర ఎకరం భూమికి మీరు పట్టా ఇచ్చారు. వారికి ఈ వేళ వైద్య సదుపాయాలు లేవు. వారికి కొన్ని సందర్భాలలో తీవ్రమైన సమస్యవచ్చినప్పుడు వాడికి ప్రాణం మీదకు వచ్చినప్పుడు ఈ భూమి ముందా లేక ప్రాణం ముందా అని సమస్య వచ్చినప్పుడు ప్రాణం ఉంటే చాలు భూమిపోయినా ఫరవాలేదనే సందర్భం వస్తోంది. అటువంటప్పుడు వాడు భూమిని అమ్ముకోవడం తప్పడం లేదు. అట్లాంటప్పుడు కనీసం కొన్నవాడు ల్యాండ్‌లెస్ పూర్ అయితే అటువంటప్పుడు మినహాయింపు ఇవ్వాలనేది మేము కోరాము. ఇదివరకు ఆ ప్రొవిజన్‌లో 77 ఆక్టులో కూడా ఈ మాట ఉన్నది. ఒకవేళ ల్యాండ్‌లెస్ పూర్ అయితే వాడికి ఉంచవలసిందే అని ఉన్నది. అనుక ఇదివరకు ఏ రకంగా ఉందో దానిని ఉంచాలి పోతే అధికారులు సాధారణంగా ఏమి చేస్తున్నారంటే— పేదవాడు డబ్బు ఇవ్వలేక పోతాడు, వాడికి చట్టాలు తెలియదు కాబట్టి వాడిదగ్గర ముదుగంటు కుంటున్నారు. బలవంతుడు కోర్టుకు పోగలుగుతున్నాడు, లేదా అధికారులను ఇన్‌ఫ్లుయన్స్ చేయగలుగుతున్నాడు, అటువంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. ఇప్పుడు చాలా పట్టాలు మేము చూశాము. మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నవి లిస్టులతో సహా ప్రభుత్వానికి ఇచ్చాము. పట్టాలు ఇచ్చినా గుంజుకోకుండా అలాగే ఉన్నాయి. పట్టాలు తను జీతగాళ్ల పేర పెట్టి ఊరిలో ఉన్నవారి పేర పెట్టి భూస్వాములు చేసుకుంటున్నారు. ఎన్నో చూపించాము. వాటిని బేదఖలు చేయకుండా ఉంచుతున్నారు. అథవా బేదఖలు చేయబడినప్పుడు గ్రామస్థులు అందరూ కలిసి దానిని దున్నుకునేటప్పుడు వారి మీదకు పోలీసు వస్తున్నది. వాడలకు వాడలే—హరిజన వాడల మీద దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అదే పేదవాడికాడికి వచ్చినప్పుడు గుంజుకోవడం జరుగుతోంది. ఇట్లాంటి ఉదాహరణలు ఉన్నాయి. కనుక కొన్నవాడు లాండ్‌లెస్ పూర్ అయితే మినహాయింపు ఇవ్వాలని మొన్న అన్నప్పుడు మంత్రిగారు సీరియస్‌గానే తీసుకున్నారు, చేస్తాను అనే ధంగా మాట్లాడినారు కూడా. దయచేసి ఆ విషయాన్ని చేరిస్తే బాగుంటుందని నేను చెపుతున్నాను. అది కూడా అంగీకరించి ఇది అమలుజరిపితే బాగుంటుందని చెప్పు

తున్నాను. ఎక్కడయినా లాండ్ లెస్ పూర్ కాకుండా బయటవాడి చేతిలో ఉంటే తప్పనిసరిగా గుంజుకోవలసిందే, తీయవలసిందే. అలాగే ఇర్రెగ్యులర్ ఎసైన్‌మెంట్స్ ఎక్కడ జరిగినా కూడా ఒకరిది, ఇంకొకరికి అధికారులు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇట్లాంటివి వారికి తెలియకుండా ఉన్నవి ఇర్రెగ్యులర్ ఎసైన్‌మెంట్స్ రద్దుచేసే అధికారం ఆర్. డి. వో. కాకుండా ఎమ్. ఆర్. వో. రద్దు చేసి ప్రొసీడింగ్స్ ఇష్యూ చేసే విధంగా చేరిస్తే మంచిది. ఈ రెండూ కూడా మీరు చేస్తారని ఆశిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, ఈ సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను. కొన్ని సూచనలు తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. వాటిని ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్ట్రక్షన్స్ ద్వారా క్రింది అధికారులకు తెలుపవలసిందిగా విన్నవించుకుంటున్నాను. ఈరోజువరకు వేలాది ఎకరాల భూమి పేరుకు పట్టా కాగితాల మీద మాత్రమే పేదల చేతిలో ఉన్నాయి కాని భూమి వారికి స్వాధీన పరచబడలేదు. ఎందుకు స్వాధీనపరచబడలేదు అనే మాట అంటే మాకు సర్వేచేసే వారు లేరు, పోడి చేస్తే వారు లేరు అని ఒకచోట సాకు చెపుతున్నారు. మరొక చోట ఫారెస్ట్ తగాదాలలో ఉన్నాయి అంటున్నారు. ఇట్లా ఐదారు సంవత్సరాల నుంచి ఉన్న కేసులు 10 సంవత్సరాలు అయినా అట్లా పెండింగులో ఉంటూ వస్తున్నాయి. అసలు దీనికి ఉన్న కీలకం ఏమిటంటే స్టాఫ్ కొరత కొంత వాస్తవమే కాని అసలు ప్రధాన కారణం అధికారులు డబ్బులకు ఆశపడి లంచాలు ఇచ్చిన వారికి మాత్రం చేస్తున్నారు. అందులో పేద వారు డబ్బులు ఇవ్వలేరు కాబట్టి భూమి ధనికుల స్వాధీనములో ఉండి డబ్బులు తీసుకుని ధనికులకే చేస్తున్నారు. దీనిని మీరు టైమ్ బౌండ్ ప్రోగ్రాముగా ఒక సంవత్సరం లోపల అర్హత కలిగినటువంటి వారికి, లావనీ పట్టాలు ఇచ్చామో వారందరికి భూమి రెస్టోర్ చేయాలని పోట చేయండి. రెండవది, భూమి పట్టా ఇచ్చారు, స్వాధీనములో ఉంది కాని పోడి చేయలేదు. చేయకపోవడం వల్ల అనేక అనర్థాలకు దారి

3.40 గ.మ. తీస్తోంది. చివరకు పట్టా పాస్ బుక్స్ ఇచ్చే దగ్గర కూడా అదే పరిస్థితి వస్తూ ఉన్నది. ఈ పోడు చెయ్యడానికి ఎందు కింత ఆలస్యం అంటే, 'భూమి వారి స్వాధీనంలోనే ఉంది కదా, మా వద్ద స్టాఫ్ లేదు, ఏం చేయాలి అంటున్నారు. ఇట్లా అనేక రకాల తగవులకు దారితీస్తోంది. ఇంతవరకూ 'లావాణి' పట్టాలిచ్చి, పేదలకు హక్కు భుక్తం ఇచ్చిన వాటినయినా, పేదల స్వాధీనంలో గలవాటినయినా ఒక సంవత్సరంలోపలైనా పోడు చేయవలసిన విషయం గూర్చి చెప్పవలసి ఉంటుంది. ఇప్పుడే కామ్రేడ్ రాఘవరెడ్డిగారు ఒక సూచన చేశారు. మా పార్టీ తరపున నేను వారితో ఏకీభవించడం లేదు. ఛేదిస్తున్నాము భూమి లేని పేదలకు భూమి పట్టాలిస్తున్నాము. అయితే ఈ రోజున పేద వర్గాలలో ముఖ్యంగా

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఎసైను చేసిన భూములు (అంతరణ నిషేధం) సవరణ బిల్లు.
(1989 సం. పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

అటువంటి వారిలో అనాదిగా వస్తున్న సాంఘిక వెనుకబాటు తనం, విద్యా విషయంలోనే కాక ఆర్థికంగా వెనుకబడితనం వల్ల కొన్ని బలహీనతలకు లోనయి కొన్ని అనవసరమైన అవసరాలను సృష్టించుకొని, భూములను కోల్పోవడం. అమ్ముకోవడం జరుగుతూ వస్తున్నది. ఆ రకంగా ఇంతవరకూ జరిగిన వాటిని, 1977 చట్టం ద్వారా ఆ రోజు వరకూ జరిగినవి కట్ ఆఫ్‌గా డేట్ పెట్టి, అప్పటి వరకూ జరిగిన అమ్మకాలకు సంబంధించి, కొన్న వారు పేదలయితే, అధ్దులుగా ఉంటే ఇవ్వవచ్చును అనుకోవడం జరిగింది. 1977వ సంవత్సరం తరువాత అటువంటి అమ్మకాలను నిషేధించడం జరిగింది. ఎక్కడో ఒక చోట ఎవడో ఒక పేదవాడు అనారోగ్యం కారణంతో భూమి అమ్మి ఉంటే, అటువంటి ఎక్సెప్షనల్ కేసెస్‌ను తీసుకొని జనరలైజ్ చేయడం జరిగింది. ఈ విధంగా చేయడం మంచిది కాదు. దాని వల్ల పేదల చేతిలో భూమి మిగిలే పని ఉండదు. ఒక పేదవాడి భూమి, మరొక పేదవాడే కొనడం అనేది లేదు. ధనికులయితేనే ఎక్కువ డబ్బు ఇస్తారు. కాబట్టి ఈ విషయంలో రాఘవరెడ్డిగారి అభిప్రాయంతో నేను విభేధిస్తున్నందుకు విచారిస్తున్నాను. అటువంటి వాటికి అవకాశం ఇవ్వరాదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

(శ్రీ) డి. వీరయ్యా చౌదరి:—అధ్యక్షా, విఠల్‌రెడ్డిగారు చెప్పిన విషయంలో మనవి చేస్తున్నాము. హైకోర్టుకి రెసిడ్యువరీ సెక్షన్ తప్ప అప్పీలుకి కాని రివిజన్‌కి కానీ అస్కారం లేదు. ఎం.ఆర్.వో. ఆర్డర్స్ ఇస్తే అదే ఫైనల్ అవుతుంది. కనుక ఎం.ఆర్.వో. ఒక ఆదేశం పాస్ చేస్తే దాని మీద 90 రోజులుగా ఆర్.డి.వో. అప్పీల్ చేసుకోవచ్చు. ఆర్.డి.వో. అదే 90 రోజులుగా పాస్ చేస్తే, కలెక్టరుకు అప్పీలు చేసుకోవడానికి అవకాశముంది. అదే విధంగా కలెక్టరు, క్రింద స్థాయిలో ఏ అధికారి అయినా ఆదేశాలు పాస్ చేసినప్పుడు దానిని ప్రభుత్వానికి అప్పీలు చేసుకోడానికి లేదా రివిజన్‌కు వీలు కల్పించడానికి ఈ చట్టం ద్వారా అస్కారం కల్పించడం జరిగింది. అదే విధంగా 1977 సంవత్సరానికి పూర్వం భూములు లేని నిరుపేదలకు గాను 1977 చట్టం ద్వారా వారికి అపకారం జరగకుండా కూడా ప్రొటెక్టు చేయడం జరిగింది. ఈ చట్టం వచ్చిన తరువాత బదలాయింపులకు మాత్రం అవకాశం లేకుండా చేయడం జరిగింది. నిరుపేదలకు అన్యాయం జరగకుండా, వారి భూములు అన్యాక్రాంతం జరగకుండా ఉండడానికి మాత్రమే ఈ చట్టం తెచ్చాము. ఓంకార్ గారు చెప్పారు. కేవలం పట్టాలయితె ఇచ్చారు. వారికి భూమి స్వాధీనం చేయలేదన్నారు. ఎక్కడైతే ఆ రకంగా ఉన్నాయో, వారు ఆ ప్రాంతా లిమిట్‌లో చెబితే వెంటనే పట్టాలిచ్చి, స్వాధీనం చేయని భూములను, స్వాధీనం చేసేందుకు ప్రయత్నిస్తాము. అట్లాగే, పట్టాలిచ్చి, సర్వే చేయకుండా, స్వాధీనం చేయకుండా, భూమి ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి కూడా ఉంది.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ మండల ప్రజాపరిషత్తుల, జిల్లాపరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (రెండవ సవరణ) బిల్లు (1989 స.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు) (ఆమోదింపబడినది).

ఆ విషయంలో ప్రభుత్వ పరంగా చర్య తప్పకుండా తీసుకొంటామని మనవి చేస్తున్నాను. ఈ చట్టం కేవలం క్రొత్తగా వచ్చిన ఒక మాండలిక వ్యవస్థ. అదే విధంగా అప్పీలుకు, రివిజన్‌కు అవకాశం కల్పించడానికి, దురాగతాలు జరగకుండా, నిరుపేదలయిన వారు నిర్లక్ష్యానికి గురి కాకుండా, వారు భూములు కోల్పోకుండా ఉండడానికే ఈ చట్టంలో మార్పులు తెచ్చాము. గౌరవ సభ్యులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, సవరణ బిల్లును ఆమోదించాలని కోరుకొంటున్నాను.

Mr. Speaker :—Now the question is :

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Amendment Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker :—Now the question is :

"That clauses 2, 3, clauses 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2, 3, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri D. Veeraiah Chowdary :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Amendment Bill, 1989 be passed".

Mr. Speaker :-Motion moved.

Now the question is ;

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers (Amendment Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

1989 సం. ఆంధ్రప్రదేశ మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్ష మండలుల (రెండవ సవరణ) బిల్లు.
(1989 సం.పు 32 నెం. ఎల్. ఎ. బిల్లు)

Sri P. Chandrasekhar :—Sir, I beg to move :

1989 సంవత్సరము ఆంధ్రప్రదేశ మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు.)
(ఆమోదింపబడినది).

"That the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1989" be taken into consideration,

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. కొన్ని మునిసిపాలిటీలు క్రొత్తగా వచ్చినప్పుడు మండలాలలో ఉన్న కొన్ని గ్రామాలను కలుపుతున్నారు. అప్పుడు ఆ మండలాలకు వయబిలిటి పోతుంది. మండలాలు రద్దు చెయ్యడానికి అస్కారం లేదు. రద్దు చేయడానికి వెడితే, హైకోర్టులో కొట్టేశారు. బిల్లులో ప్రొవిజన్ లేకుండా రద్దు చేయడానికి వీలు లేదని హైకోర్టు కొట్టేసింది. కనుక ఈ విధంగా వయబిలిటి లేని మండలాలను రద్దు చేసి, వాటి స్థానంలో మునిసిపాలిటిలను ఏర్పాటు చేసినప్పుడు వాటికి ప్రతిపత్తి కల్పించడానికి నిర్ణయం జరిగింది. రద్దయిన మండలాలలో కొన్ని గ్రామాలు అటుపోయినా. కొన్ని గ్రామాలను ప్రక్క మండలాలలో చేర్చడానికి కూడా అవకాశం కల్పించాము. క్రొత్తగా మండలాలు ఏర్పాటు చేయడానికి కూడా అవకాశం కల్పించాము. ఒక వేళ మండల ప్రెసిడెంటు విలేజ్ మునిసిపాలిటిలో కలిస్తే, అతడు పదవి కోల్పోవడానికి వీలు కల్పించడం జరిగింది. మండల కో ఆప్టెడ్ సభ్యునికి కాని ఉపాధ్యక్షునికి కాని ఎన్నిక జరిగినప్పుడు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన అధ్వర్యంలో జరిగేది. దీని ద్వారా అనుభవం రీత్యా కొన్ని గొడవలు జరిగి కొందరిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది. అది లేకుండా జిల్లా కలెక్టరు లేదా వారి ద్వారా ఆదేశించబడిన గెజిటెడ్ అఫీసర్ సమావేశానికి అధ్యక్షత వహించి, వారి అధ్వర్యంలో సమావేశం జరపడానికి వీలు కల్పించబడింది. అదే కాక, జిల్లా ప్రణాళికాభివృద్ధి పేరును మార్చి జిల్లా ప్రణాళిక మరియు అభివృద్ధి సమీక్షా మండలి అని పేరు పెట్టడానికి కూడా సవరణ తేవడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— అధ్యక్షా, తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను సర్దుబాటు చేసుకోడానికి తెచ్చిన బిల్లు ఇది. కాని ఇందులో అనుభవానికి వచ్చినప్పుడల్లా మార్పులు చేయడం అంటే, "ఎలుకలున్నాయని, అవి పోవడానికి ఇంటికి నిప్పు పెట్టినట్లు" ఉంది. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుని ఎన్నిక సక్రమంగా జరపలేదని ఫిర్యాదులు వచ్చాయి కనక, ఎన్నికయిన వారికంటే ఉద్యోగరీత్యా నియమించ బడిన వాడు. డెమాక్రటిక్‌గా న్యాయంగా ఉంటారని ఉపాధ్యక్షుని ఎన్నికను వారికి మార్చడం చేశారు. ఇది సరైనది కాదు. ఆ రకంగా అయితే, శాసన సభ్యులముగా ఎన్నికయిన వారం కూడా చాలావాటికి పనికి

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ మండల ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ బిల్లు).
(ఆమోదించబడినది).

రామని మన మీద కూడా కంప్లయింట్స్ ఉన్నాయి. చాలా విషయాలలో ఆ రీమ పద్ధతుల అవలంభిస్తున్నామని మనం అధ్యక్షత వహించే అనేక కమేటీలలో పక్షపాతంతో వ్యవహరించి, ఇళ్ల సెలక్షన్ వరకూ చాలా తప్పులు చేస్తున్నామని ఫిర్యాదులున్నాయి. అంతమాత్రం చేత మనకి బదులు అక్కడి ఆర్. డి. వో నో లేదా మరొకరికో అధికారం ఇవ్వడానికి మనం అంగీకరిస్తున్నామా? మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు జిల్లాప్రజా పరిషత్ అధ్యక్షుని కంటే ఒక నిరంకుశ, బ్యూరోక్రసీకి అలవాటుపడిన అధికారి ఎక్కువ ప్రజా స్వామ్యాన్ని అమలు చేస్తాడని ఆ రకమైన సూచన చేయడంతో నేను వ్యతిరేకిస్తున్నాను. దీనిని సవరించాలి. ఈ మునిసిపాలిటి లో మినహాయించిన గ్రామాలను గురించి అస్పష్టతతో పెట్టారు. ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది కనుక ఒక శాసనాన్ని మరొక శాసనం వ్యతిరేకించజాలదు కనుక వ్యతిరేకించడం అన్యాయం కనుక, అమలు చేయడానికి హైకోర్టు భిన్నంగా ఉత్తర్వులు ఇచ్చింది కనుక ఈ చట్టం తెచ్చామన్నారు. బాగుంది. ఒక పట్టణంలో మునిసిపాలిటిలో కొన్ని గ్రామాలను కలిపిన తరువాత మిగిలిన మండలం, దాని హెడ్ క్వార్టర్స్ విడిగా ఉంటే ఆ పేరుతో మండలం ఉంటుందా లేదా అనేది టెక్నికల్ పాయింట్. హెడ్ క్వార్టర్స్ విడిగా లేకపోతే వేరే విషయం ఇంతవరకూ వచ్చిన అనుభవాలలో, మండలం మొత్తం మీద ఆ నాడు హడావుడిగా చేసిన దానిలో అక్కడక్కడా పొరపాట్లు జరిగిన వాటికి ఫలానా పద్ధతిలో, జనాభా ఇంత, ఏరియా ఇంత, మరొకసారి సవరించి, నెంబరు పెరిగినా, తరిగినా కూడా వారికి అనుకూలమైన పద్ధతిలో, రహదారుల రీత్యా వారికుండే ఇతర అడ్మినిస్ట్రేషన్, మార్కెటింగ్ సదుపాయాలు, వెళ్లి వచ్చే కేంద్రాల రీత్యా, అననుకూలమైన మండలాలు చాలా ఉన్నట్లు అర్థం అయింది. పోనీ ఈ అవకాశం వినియోగించుకొని వాటిని సర్దుబాటు చేయడానికి ఏదన్నా స్పష్టమయిన సూచన ఇందులో ఉంటే బాగుండేది. ఈ బిల్లునూ, ఉద్దేశ్యాన్ని ప్రత్యేకంగా వ్యతిరేకించవలసిన అవసరంలేదు కానీ, దీనిలో పెట్టుకొన్న సూచన మాత్రం అన్ డెమోక్రటిక్‌గా, ఇమ్‌ప్రాక్టికల్‌గా ఉంది. మనకు ప్రాక్టికల్‌గా వచ్చే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకముందు సరిచేయడానికి అవకాశం పెట్టుకొంటున్నారు తప్ప ఇప్పుడు సరిచేస్తూ, దీనికి ఫలానా ఫలానా విధంగా చేస్తామని చెప్పలేదు. సవరణ చేసే కొద్ది మళ్ళీ సవరణలకు కారణము అయ్యే సవరణలు చేసుకొంటూ పోయేకంటే దీనికి వాయిదా వేసుకోండి. జిల్లా ప్రజా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తులకు మనం రెండూ రెండున్నర సంవత్సరాలుగా చేసిన పనులూ, వాటికి వచ్చిన అనుభవాలూ రెవ్యూ చేసుకొని, పెట్టవలసిన సవరణలు అన్నీ ఒకేసారి పెడితే సరిపోతుంది కదా? 2, 3, 5, 8 అని

1989 సంవత్సరము ఆంధ్రప్రదేశ మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

11 సవరణలు చేసుకోవడంవల్ల లాభం ఏమిటి? దీనిని వాయిదా వేసుకోండి. ఇప్పుడు చేయనందువల్ల మునిగిపోయేది ఏమీలేదు కాంపోతే అభివృద్ధి సమీక్షా మండలలకి బదులు 'ప్రణాళికా' అని అందంగా దీనిలో చేర్చబడుతోంది. అంతకు మించి అర్జంటుగా మునిగిపోయే సమస్య లేదు కాబట్టి దయచేసి వాయిదా వేయడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను. దానికి సభ అనుమతించినట్లయితే వెనుకకుపోవడానికి పెద్ద అభ్యంతరం లేదనుకుంటా.

శ్రీ జి. మల్లేశ్ (ఆసిఫాబాద్) — అధ్యక్షా, ఈ బిలు చాలా చిన్నదయినప్పటికీ కూడా చాలా అవసరం అయినది. మండల ప్రజా పరిషత్తులు ఏర్పాటు చేసినప్పుడే అది తొందరపాటు చర్యగా మన రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో జరిగింది. ఈ సందర్భంలో మంత్రిగారికి జ్ఞాపకం చేయదలచుకొన్నాను. పత్తికర గ్రామం అనుకొంటా అక్కడ ఫైరింగ్ జరిగింది. మండలికి సంబంధించిన ఒక సమస్య మీద ఫైరింగ్ జరగా ఒక మనిషి కూడా చనిపోవడం జరిగింది. మండలానికి దగ్గరగా ఉండే గ్రామాన్ని ఆ మండలంలో చేర్చకుండా మండలి హెడ్‌క్వార్టర్సు దాటి మరో మండలి హెడ్‌క్వార్టర్సులో కలవడం వల్ల ఈ రాష్ట్రంలో ప్రజల ముంగిట్లోకి ఈ వ్యవస్థ తీసుకువస్తామన్న ఉద్దేశం చాలామటుకు వినాశనం అయినప్పుడు చాలామంది గ్రామ పంచాయతీలలో ఉండేవారు, గ్రామాలలో ఉండేవారు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది ఆనాడు ఎన్నికల తేదీలు ప్రకటించారు. తొందరపాటు చర్యతో, ప్రజాప్రతినిధులు చెప్పినా వారు వినకుండా— నేను ఆనాడున్న పంచాయతీరాజ్ మంత్రి గారికి స్వయంగా చెప్పాము. కొన్ని గ్రామాలకు సంబధించి వారికి వ్రాయడం జరిగింది. అయితే ఆ డేట్స్ ప్రకటించిన తరువాత ఎన్నికలు నిర్వహించడం జరిగింది. దానివల్ల కూడా కొన్ని గ్రామాలకు సంబంధించి దూరపు మండలాల పరిస్థితిని ఇంకా సవరించే ఉద్దేశం, మరింత దగ్గరకు తీసుకువచ్చే దాని మార్పు మార్పు చేయడం మంచిదే. పెద్ద తప్పు పట్టవలసిన అవసరంలేదు. సవరించుకోవటం ఉపయోగమే. కొన్ని మునిసిపాలిటీలు కొత్తగా ఏర్పాటు చేశారు ఆ రకంగా ఏర్పాటుచేయబడ్డ మునిసిపాలిటీ ల్యాండ్ ఏదయితే గ్రామ పంచాయతీ పరిధి ఉన్నటువంటి ల్యాండ్స్ కూడా కొన్ని ప్రాంతాలలో డిస్‌ప్యూట్‌గా ఉంది. దీనివల్ల లోకల్ బాడీస్‌లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకూ, ప్రజలకూ చాలా చిక్కుగా ఉంది. దానిని సవరించే ఉద్దేశ్యంతో ఆలస్యంగా అయినప్పటికీ, అసెంబ్లీ ఆఖరవుతున్న సందర్భంలోనయినా ఇది తీసుకరావడం మంచిదే కానీ దానిని మన శాసన సభ్యులు నీ, లేదా మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు నీ అక్కడ గ్రామాలలో ఉన్నటువంటి భౌతికపరిస్థితుల మీద, వారి రిపోర్ట్సును ఆధారం

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ మండల ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

చేసుకొని సంకుచితమయిన రాజకీయాలకు తావు లేకుండా ప్రజల అవసరాలను తీర్చాలన్న ఉద్దేశంతో దీనిని బాగుచేసినట్లయితే బాగుపడే అవకాశం ఉంటుంది తప్ప ఏదో సవరిస్తామని ఆశలు చూపెట్టడానికి, రేపు అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి కనుక మా ఊరిని ఎందుకు మార్చం చేశారని ప్రశ్నిస్తారన్న భయంకొద్దీ ఆశలు చూపించి, పేపర్లో పబ్లిసిటీ రావడానికి ఇది చేసినట్లయితే ఇది నిరర్థకం. అటువంటివి జరగకుండా చూడవలసిన అవసరం ఉంది. ఒక ముఖ్యమైన సమస్య కూడా మేము ఎదుర్కొన్న సందర్భంలో మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామ పంచాయితీ యాక్టులో గ్రామ పంచాయతీకి సంబంధించిన దానిలో మినరల్ సెస్ ఒకటి. అక్కడ ఉండేటటువంటి కోల్ సెస్ కానీ ఇతర మైన్స్ కానీ వచ్చే సెస్‌లో పర్సెంటేజ్ గ్రామ పంచాయతీలకు ఉండేది. క్రొత్త మునిసిపాలిటీ అయినతర్వాత అది ఇవ్వడం లేదు. స్థానిక సంస్థలకు ఇచ్చేటటువంటి సెస్ ఏదయితే ఉన్నదో అది మునిసిపాలిటీలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు— బెల్లంపల్లి అన్న పట్టణాన్ని మునిసిపాలిటీగా చేశారు. అది ఇంతకుపూర్వం గ్రామ పంచాయతీలో ఉండేది. అప్పుడు కోల్ సెస్ ఉండేది. ఇప్పుడు లేదు. కోల్ సెస్ లేకపోవడంవల్ల ఒక చిన్న పాయింట్ ఏమివచ్చిందంటే అసలు ఇదివరకు వచ్చే నిధి ఇప్పుడు మునిసిపాలిటీకి రావడం లేదన్న చిక్కు సమస్యలు కూడా ఉన్నాయి. అందువల్ల మునిసిపాలిటీ లేక గ్రామ పంచాయతీ అన్నటువంటి విధంగా ఆ జీ. ఓ. లో చేరిస్తే అటు మునిసిపాలిటీకి ఇటు లోకల్ బాడీస్‌కు ఉపయోగపడేలా ఉండాలి. ఆచరణలో అనులు జరిగే విధంగా ఉండాలి కానీ పబ్లిసిటీ కోసం చేస్తే అది నిరర్థకం అవుతుంది. రాష్ట్రంలో చాలా గ్రామాలున్నాయి. ఆదిలాబాదు జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో కొన్ని గ్రామాలున్నాయి. ఇందుర్తి, సిరిసిల్ల నియోజకవర్గాలలో కొన్ని గ్రామాలున్నాయి. టైంబౌండ్ ప్రోగ్రాం లాగా, సూత్రప్రాయంగా అమలు జరిగే విధంగా ప్రపోజల్స్ వచ్చే విధంగా చేయగలరో లేదో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ బిల్లులో ఒకే ఒక అంశం తప్ప మిగతావి అన్నీ కూడా బలపరుస్తున్నాను. కామ్రేడ్ వెంకటపతిగారన్నట్లు అయ్యా ఈ కలెక్టరుకు ఎందుకు అధికారాలు ఇస్తున్నారు? ఎన్నుకొన్న ప్రెసిడెంటు మీద విశ్వాసం ఉంచండి. కొన్నిచోట్ల పొరపాట్లు జరిగితే జరిగి ఉండవచ్చు. అదే పొరపాట్లు కలెక్టరునుంచి జరగవా? జరగవు అనుకోవడానికి వీలు లేదు. కనుక ఉపాధ్యక్షుని ఎన్నుకోవడం విషయాన్ని కలెక్టరుకు అప్పచెప్పకుండా ఇదివరకు ఉన్నదానినే ఉంచండి. ఇప్పుడు పెట్టిన భాగాన్ని ఉపసంహరించుకోమని విజ్ఞప్తి చేస్తూ, మిగతావి యాజ్‌టీజ్‌గా బలపరుస్తున్నాము.

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ మండల ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రజాపరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 88 నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

మిస్టర్ స్పీకర్ :—డిసైడ్ చేసేదానికి పొలిటికల్, నాన్ పొలిటికల్, అఫీషియల్ నానఫిషియల్ అని ఏముంది ? "కలెక్టర్ ఈజ్ సపోర్ట్ టు యాక్టు ఇంపార్షియల్లీ".

Sri M. Omkar:—Once a person has been elected as a President·

మిస్టర్ స్పీకర్ :—ఐ డోంట్ డిస్‌ప్యూట్ విత్ యు. ఈ పొలిటికల్ పార్టీ, ఆ పొలిటికల్ పార్టీ అనిదానికి ఆస్కారం లేకుండా ఉండడానికి కలెక్టరు ఉంటే న్యాయం జరుగుతుందనీ, పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సుకు ఆస్కారం లేకుండా ఉండడానికి this has been brought.

Sri M. Omkar :—There is an established procedure for the nomination of co-opted members. In accordance with that a member will be nominated. Similarly, regarding the election of Vice-President there is an established procedure and according to that the election will be held. Then, why should we doubt the elected representative ?

మిస్టర్ స్పీకర్ :—పాత అనుభవంతో బాటు ఏదో....

శ్రీ ఎం. ఓంకార్ :—పాత అనుభవం ఉండి ఉండవచ్చు కొన్ని లోపాలు జరిగి ఉండవచ్చు.

శ్రీ పి. చంద్రశేఖర్ :—పాతవి జరిగినవి దాదాపు 12 కేసులున్నాయి.

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ సందర్భంలో మీ ద్వారా మంత్రిగారి దృష్టికి ఒక విషయం తెస్తాను. ఎం.ఎల్.ఏ ఎన్నికలలో వోట్ల లెక్కింపు దగ్గర పెద్ద పెద్ద వారు ఉన్న చోట్ల కలక్టరుగారు ఉన్నా వోట్ల లెక్కింపులో గందరగోళం జరిగి కోర్టులకు పోయిన పరిస్థితులున్నాయి. ఎం.ఎల్.ఏ, ఎం.పి ఎన్నికలలో ఆ లోపం జరిగితే ఎక్కడయినా జరగవచ్చు. When there is an established procedure where the elected President is bound to act I think you need not doubt his bonafides.

Mr. Speaker :—This is not a point to be disputed at all.

శ్రీ పి. చంద్రశేఖర్ :—డిస్‌ప్యూట్ క్వశ్చన్ లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—డిస్‌ప్యూట్ కాదండీ. ఇక్కడ మనం ఆ హోదాను డిగ్రేడ్ చేసుకోవడం అవుతుంది కదా ?

శ్రీ పి. చంద్రశేఖర్ :—డిగ్రేడ్ చేసుకోవడం ఏమీ లేదు. దీనిలో 4—00 గం.పా అసలు ఆ హోదాను కాపాడడమే తప్ప వేరే లేదు

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

మిష్టర్ స్పీకర్ :—అన్ని ఎన్నికలు జరిగాకనే స్పీకర్ ఎన్నిక జరపడం. దీనికి సెక్రటరీ జవాబుదారి. ఎన్నుకొన్న ప్రతినిధులకు కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్, రెగ్యులేషన్స్ తెలియవచ్చు, తెలియకపోవచ్చు. కాబట్టి కలెక్టర్‌కు అప్పచెప్పితే ఆయన ఈ సబ్జెక్ట్‌లో థరోగా వుంటారు. కాబట్టి కండక్ట్ అనే భావం తప్పితే ఇక్కడ ఎలక్టెడ్ మెంబర్స్‌ను కించపరచాలి, వాళ్ళకు తక్కువ స్టేటస్ ఇవ్వాలనే ఉద్దేశ్యం కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :—జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు ఎన్నుకోబడ్డాడు గదా, మరి జిల్లా ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు, అక్కడ ఎన్నిక జరిగే కో అప్టు మెంబర్స్‌కు ఎవరు అధ్యక్షత వహించాలి?

మిష్టర్ స్పీకర్ :—కలెక్టర్ గారు అధ్యక్షత వహిస్తారు.

శ్రీ సి. వెంకటపతి :— పదకొండు వందల చిల్లర మండలాలకు ఉపాధ్యక్షుని ఎన్నికలు జరిగాయి. పదకొండు వందల చిల్లర మండలాలలో ఒక్క 10, 15, 20, 25 మండలాల్లో ఈ వివాదం వచ్చింది తప్పితే 1100 మండలాల్లో రాలేదు. ఇప్పుడు ఈ ఎన్నికలు మామూలుగా పెద్ద, పెద్ద ఉద్యోగులు, కలెక్టర్లు రిటర్నింగ్ ఆఫీసర్లుగా వున్నచోట కూడా యింతకన్నా ఎక్కువ శాతం వివాదాలు వున్నాయి. అందువలన వివాదము రావడం, రాకపోవడం, న్యాయం జరగడం, అన్యాయం జరగడం అనేది అఫీషియల్, నాన్ అఫీషియల్ అనే దానివలన రాలేదనే దానికి అది రుజువు. కాకపోతే పరోక్షంగా ఎన్నిక అయిన ప్రతినిధుల కంటే నియమించబడిన అధికారి న్యాయంగా ప్రవర్తిస్తాడు అనే భావం ప్రజలకు కలగడానికి తప్పనిసరిగా దారి తీస్తుంది. వారు ఒక్క అనుభవం చూస్తే ఎలా? 20 మండలాల అనుభవం మాత్రమే వుంది. 1100 చిల్లర మండలాల్లో ఎన్నికలు జరిగితే అన్నిచోట్ల సరిగా జరగగా ఒక్క 20 చోట్లనో, 30 చోట్లనో మానవుడు చేసే పనులలో కొన్ని తేడాలు ఎప్పుడూ వస్తాయి. దానికి ఏదో ఒక పద్ధతి ఏర్పాటు చేయండి. ఎన్నిక చేసే అధికారం అతనికి లేకుండా చేయడం మాత్రం మనం ప్రజాస్వామ్య విలువలను తగ్గించుకొన్న వాళ్ళము అవుతాము.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, మన గా వ అసెంబ్లీ యొక్క సబార్డినేట్ లెజిస్లేటివ్ కమిటీ కూడా ఈ అధికారం కలెక్టర్‌కే యివ్వమని రెకమెండ్ చేసింది అది కూడా దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. అదిగాక ఒకవేళ అధికారి ఏమయినా తప్పుచేసినాడని అంటే అతనిపైన చర్య తీసుకొని కనీసం అక్కడి నుంచి బదిలీచేయడానికి అయిన మనకు అస్కారం వుంటుంది

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ మండల
ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రజాపరిషత్తుల,
జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల
(సవరణ) బిల్లు.
(1989 సం.పు 33 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

మండల్ ప్రెసిడెంట్ తప్పు చేశాడని తెలిసిన తరువాత కూడా ఆయనపైన చర్య తీసుకొంటే కోర్టుకుపోయి స్టే తెచ్చుకొంటున్నారు. అక్కడనే కంటిన్యూ అవుతూ మనస్పర్థలు పెరుగుతూ పోతున్నాయి కానీ తగ్గడానికి ఆస్కారం లేకుండాపోతున్నది. కనుక అది దృష్టిలో పెట్టుకొని మండలాలను సగ్గా. నిర్మాణం చేసుకోవడం తప్పితే ఎవరినో అగౌరవపరచాలని, వారి అధికారాలు తీసుకోవాలని ఎక్కడా లేదు. ఇది చిన్న బిల్లు. దీనిని అమలుచేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వెంకటపతి :— అసెంబ్లీలో సెక్రిటరీ ఎన్నిక జరిపేమాట నిజమే కానీ మండలాలు అనేది సమావేశం ద్వారా ఎన్నిక అవుతుంది తప్ప మన ఎన్నిక లాగా అక్కడికి వెళ్ళి బ్యాలెట్ ద్వారా ఎన్నిక జరగదు. ప్రిసైడింగ్ ఆఫీసర్ తన అధ్యక్షతన సమావేశంలో జరిగే ఎన్నిక అది.

మిష్టర్ స్పీకర్ :— ఇంకా పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్‌కు స్కోప్ ఎక్కడ వున్నది. 10 చేతులు లేపితే తొమ్మిదే అంటారు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— 16 అయితే పదే లెక్కపెడుతున్నారు. అక్కడ ఇబ్బందులు కూడా వున్నాయి.

శ్రీ పి. వెంకటపతి :— అలా, అలా పోయిన వాదన మారితే ఇక్కడ అలాగే లెక్కపెట్టకొంటామా ? అందుకని అపనమ్మకాన్ని ప్రజా ప్రతినిధుల మీద ఆ విధంగా పెట్టుకోవడం మంచిది కాదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఎప్పుడూ అపనమ్మకం పెట్టుకోవడం అనేది కాదు. ప్రజా ప్రతినిధులకు యిబ్బంది వుండకూడదని చేయడం తప్ప యింకా వేరే లేదు.

శ్రీ పి. వెంకటపతి :— వారి యిష్టం.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :— దయచేసి తమరు వారికి సలహా ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఎప్పుడు మునిసిపాలిటీలో జరిగిన గ్రామాల విభజనను దృష్టిలో వుంచుకొని వారు అమెండ్‌మెంట్ తెచ్చారు. బాగానే వుంది. రెండవది కొన్ని మండలాలను ఏర్పాటు చేసారు. వాటిలో అసౌకర్యాలు వున్న గ్రామాలు వున్నాయి. ఇవి మండలాల చుట్టూ వున్నాయి. మండలానికి పోవాలంటే ఆ గ్రామాలను దాటి వెళ్ళవలసిన పరిస్థితులు వున్నాయి.

శ్రీ పి. చంద్రశేఖర్ :— దీని విషయంలో ఇదివరకే అభ్యర్థనలు తీసుకోవడం జరిగింది. వాటిని గౌరవ ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు పరిశీలన చేస్తున్నారు.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ మండల ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రజాపరిషత్తుల జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989. సం.వు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదించబడినది).

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— వారు అంగీకరించినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. రెండవది గవర్నమెంట్ అధికారాలను తీసుకొంటున్నది. నేను చెప్పేది కలెక్టర్, శాసన సభ్యుడు, ఎం. పి. వీరు ముగ్గురితోటి మండల స్థాయి కమిటీ వేసినట్లయితే ఇమీడియట్‌గా జిల్లా స్థాయిలో గజెట్‌లో ప్రచురించబడుతుంది. ఇమీడియట్‌గా ఛేంజ్ అవుతుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— శాసన సభ్యులు కలెక్టర్‌కు ఇచ్చిన అభ్యర్థనను తీసుకొని దానిపైన కలెక్టర్ ఎంక్వయిరీ చేసి గవర్నమెంట్‌కు పంపించారు. దానిని పరిశీలిస్తున్నారు. 10 మండలాలు క్రొత్తవి చేయడం జరుగుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— పరిశీలన జరుగుతున్నది. కలెక్టర్ దగ్గర నుంచి వచ్చిన రిపోర్ట్స్ అన్నీ కన్సిడరేషన్‌లో వున్నాయన్నారు. అవి గనుక పాజిటివ్ కానీ, నెగటివ్ కానీ వస్తే కొన్ని ప్రాబ్లమ్స్ వుంటాయి. వారు టెక్నికల్‌గానే పర్‌ష్యూ చేశారు. ఫైనలైజ్ చేసి హియరింగ్ స్టేజ్‌లో సంబంధిత ఎం.ఎల్.ఎ.లను కానీ లేకపోతే పిటీషనర్స్‌ను పిలిచి ఫైనలైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :— వారి అభ్యర్థనలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది.

Mr. Speaker :—Now the question is :

"That the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1989" be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 8

Mr. Speaker:—There are no amendments to Clauses 2 to 8.

Now, the question is :

"That Clauses 2 to 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8 were added to the Bill.

1989 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల, జిల్లా అభివృద్ధి సమీక్షా మండలుల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

CLAUSE 1

Sri P. Chandrasekhar :—Sir, I beg to move:

"That in Clause 1 for '(Second Amendment) Act, 1989' substitute (Amendment) Act, 1989."

Mr. Speaker :—Amendment moved.

Now, the question is :

"That in Clause 1 for '(Second Amendment) Act, 1989' substitute (Amendment) Act, 1989."

(Pause)

The amendment was carried.

Mr. Speaker :—Now, the question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :—Now, the question is :

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long title were added to the Bill.

Sri P. Chandrasekhar :—Sir, I beg to move:

That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1989 be Passed.

Mr. Speaker :—Motion moved.

1989. ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు.
(1989 సం.పు 38 నెం. ఎల్.ఎ, బిల్లు).
(ఆమోదింపబడినది).

Now, the question is:

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1989 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

మిస్టర్ స్పీకర్ :— ఇక్కడ వున్న ఫార్ములా ఓల్డ్ ఫార్ములా. దానినే కంటిన్యూ చేస్తున్నారు సరే.

1989 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు.
(1989 సం.పు. 38 నెం. ఎల్.ఎ. బిల్లు.)

Sri G.Surya Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Act, 1989 be taken into consideration."

Mr. Speaker:—Motion moved. Now discussion.

4-10 గ.సా. శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నేను ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను. కనీసం ఇప్పుడు జరుగుతున్నటువంటి దుర్వినియోగాలను అరికట్టడానికి, జరిగినటువంటి నష్టాలను పూడ్చుకోవడానికి ఇది నూటికి నూరుపాళ్లు కాకపోయినా కొంతవరకు అయినా వుపయోగపడుతుంది. పూర్వము వున్న పరిస్థితి కన్నా ఒక అడుగు ముందుకు పోవడానికి ఇది ఉపయోగపడుతుందనేది నిస్సందేహం. ఇది అభిలషించదగింది. దీని ప్రకారం వెంటనే అమలు చేయాలి. పోతే క్లాజు 2 లోని సబ్ క్లాజు (2) లో ట్రిబ్యునల్ అంటే ముగ్గురితో వుంటుంది అన్నారు. చైర్మన్ అండ్ టు అదర్ మెంబర్స్ అన్నారు. సబ్ క్లాజు (3) కి వచ్చేసరికి చైర్మన్ సంగతి చెప్పారు. హీ విల్ బి ఎ జ్యుడిషియల్ ఆఫీసరు, అని అట్లాగే, అందులోనే, ఎనీ అదర్ మెంబరు అన్నచోట ఒక మనిషి గురించే చెప్పారు. ఆయన నాట్ బిలో ది ర్యాంక్ ఆఫ్ ఎడిషనల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ అని చెప్పారు. ఇద్దరి గురించి చెప్పారు. మూడవ వ్యక్తి ఎక్కడ మాయమైపోయినాడు. ఆయన ఎవరు? దాని గురించి స్పష్టత లేదు.

మిస్టరు స్పీకరు:—చైర్మన్ అంటే ఒక వ్యక్తి. నాట్ మోర్ ద్యాన్ టు అంటే ఒకరిని కూడ ఎపాయింటు చేయవచ్చు.

1969, ఆంధ్ర ప్రదేశ సహకార సంఘాల
(రెండవ సవరణ) బిల్లు.
(1969 సం.పు 38 నెం. ఎల్.ఏ. బిల్లు).
(ఆమోదింపబడినది).

శ్రీ యం. ఓంకార్ :— అదే క్లాజ్ లోని సబ్ క్లాజు (6) లో అనేమాట అన్నారు. "No act or proceeding of any Tribunal shall be deemed to be invalid by reason only of the existence of any vacancy among its members or any defect, in constitution or reconstitution thereof. అన్నప్పుడు మీరు చెప్పిన అర్థం చేసుకోడానికి అవకాశం వుంటుంది. ఇక్కడ ముగ్గురు అనేది స్పష్టంగా చెప్పాలి.

Mr. Speaker:—The Tribunal shall consist of a Chairman and not more than two Members. అంటే ఒక మెంబరు కావచ్చు, యిద్దరు మెంబర్సు కావచ్చు.

శ్రీ యం. ఓంకార్ :— లీగల్ గా చూస్తే మీరు చెప్పింది కరెక్టు. నాట్ మోర్ ద్యాన్ టు అన్న తరువాత ఒకరిని పెట్టుకోవచ్చు. In cases if they want to have three members who is the second person ?

Sri G. Surya Rao:—The second person would also be Additional Registrar of Co-operative Societies–and he may be retired officer also.

Mr. Speaker:—Where is it? It is vague and you havs left it like that.

శ్రీ యం. ఓంకార్ :— ఒక పర్సన్ గురించి వుంది.

మిస్టర్ స్పీకర్ :— ఇద్దరి గురించి వర్తిస్తుంది–ఎట్లా అంటే–ఎనీ అదర్ మెంబర్ అంటే యిద్దరు వచ్చారు.

శ్రీ యం. ఓంకార్ :— ఎనీ అదర్ మెంబరు ఆర్ మెంబర్సు అనండి. సందేహం లేకుండా పోతుంది.

Mr. Speaker:—Yes, 'either of the member shall be a person' might be appropriate in place of 'any other person'. Officers concerned who are well-versed in drafting would look into this.

శ్రీ జి. సూర్యారావు :— మెంబరు అన్న దగ్గర మెంబర్సు అంటాము.

మిస్టరు స్పీకరు : ఎనీ, అనేది తీసివేయవలసి వుంటుంది. ఐదర్ ఆఫ్ ది మెంబర్సు అని వుండాలి. ఏమి ఆనందరావు గారు. How does it fit in ?

శ్రీ జి. సూర్యారావు :— తమరు చెప్పినట్లు కరెక్టు చేయిస్తాను.

శ్రీ యం. ఓంకార్ :— మిగతా బిల్లును బలపరుస్తూ ఒక సూచన చేస్తాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలులోకి తీసుకురావడానికి తగినటువంటి యంత్రాంగాన్ని సృష్టించవలసిన అవసరం వుంది. పాసు చేయడముతోనే సరిపోదు, దీనిని

ఎందుకు బలపరుస్తున్నానంటే, నష్టాలు పూడ్చుకోడానికి, నేరస్తులపైన చర్య తీసుకోడానికి యిది వుపయోగపడుతుందని. మనము ట్రిబ్యునల్సును ఏర్పాటు చేసే సందర్భములో స్టాఫ్ చాలా అవసరం, వెనువెంటనే వేయాలి. పోతే యింకొక రోగము మన డిపార్టుమెంట్సులో ఏముందంటే, యాక్టు చేసినా మూడు సంవత్సరాల వరకు రూల్సు ఫ్రేం కావు.

Mr. Speaker :—It is one of the very important Bills. నేను కూడ పదే పదే చెప్పడం జరిగింది. మిస్ అప్రోప్రియేషను విషయము అని ప్రతి సెషన్‌లో రావడం, మీరంత చెప్పడం, ఎంక్వయిరీ పెట్టడం, ఎంక్వయిరీ ఆఫీసరును వేయడము తెగని సమస్య అయిపోయింది. Ultimately, we said there should be some via media.

శ్రీ యం. ఓంకార్ :—మీరూ చెప్పారు, మిస్ అప్రోప్రియేషనుకు లాసెస్‌కు యిది వుపయోగపడుతుంది. కాని మిషనరీ సంగతి ఏమిటి ?

Mr. Speaker:—Machinery, the Government has to provide immediately. లేకపోతే వుపయోగం లేకుండా పోతుంది.

శ్రీ యం. ఓంకార్ :—రూల్సును వెంటనే ఫ్రామ్‌డ్ చేయాలి, వెంటనే అమలులోకి వచ్చేట్లు చూడాలి. పోతే నా నియోజకవర్గంములోని చెన్నారావుపేటకు సంబంధించిన . . . . .

శ్రీ టి. సూర్యారావు:—అధ్యక్షా, ఉదయం వారు నా దృష్టికి తెచ్చారు. రేపు ఫైలు తెప్పించుకొని తగిన న్యాయం చేస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—అధ్యక్షా, ట్రిబ్యునల్ అని పెట్టారు. రాష్ట్రస్థాయిలో వుంటుందా, జిల్లా స్థాయిలో వుంటుందా ? స్పష్టంగా చెప్పాలి. జిల్లా స్థాయిలో పెట్టాలని మేము రికమండు చేయడం జరిగింది.

మిస్టరు స్పీకరు :—క్లాజు చదవండి. ఈ చట్టపు ప్రయోజనముల కొరకు ప్రభుత్వం అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్టపరచుకట్టి ప్రాంతము లేక ప్రాంతముల కొరకు అవసరమైనన్ని ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయవచ్చును అని వుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—ప్రాంతము అంటే అయిదారు జిల్లాలను ఒకటి చేయవచ్చు. ఎనిమిది జిల్లాలను ఒకటి చేయవచ్చు. జిల్లాకు ఒక ట్రిబ్యునలు వుంటే బాగుంటుంది. ప్రాంతం అంటే జిల్లా కాదు. మూడు నాలుగు జిల్లాలకు ఒక ప్రాంతము అవుతుంది.

మిస్టరు స్పీకరు :—జిల్లాకు వర్తించ వచ్చు, ప్రాంతానికి వర్తించవచ్చు.

1989, ఆంధ్రప్రదేశ సహకార సంఘాల
(మూడవ సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదించబడినది).

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అది స్పష్టంగా చెప్పవలసి వుంటుంది. రెండవది, పాత కేసులు వున్నవి. కోట్ల రూపాయిల ధనం అపహరించిన కేసులు వున్నవి. అవినీతికి పాల్పడిన కేసులు వున్నవి. జిల్లా మార్కెటింగు సొసైటీలకు సంబంధించి హౌస్ కమిటీని వేశారు. మేము ఒక సూచన చేశాము. పాత కేసులను రీ-ఓపెన్ చేయడానికి రిజిష్ట్రారుకు సంపూర్ణ అధికారం యివ్వాలని, సో-మోటాగా చేయడానికి ఆయనకు అధికారము వుండాలని. ఎవరో అప్లికేషను యిస్తే విచారణ చేయడం కాదు. పాత కేసులు తీసుకుంటే 30 కోట్ల రూపాయల వరకు మనకు వచ్చే అవకాశం వుంది. లేకపోతే ఆ అవకాశం లేదు. కాబట్టి మేము హౌస్ కమిటీలో రికమండు చేశాము. 480 పేజీల రిపోర్టును తయారు చేశాము. అందులో ఒక నిర్మాణాత్మకమైనటువంటి సూచనను చేశాము — రీ-ఓపెన్ చేసే అధికారము రిజిష్ట్రారు గారికి యివ్వాలని వుంది. అది కూడ సో-మోటాగా చేయడానికి — ఎవరైనా అప్లికేషను యిస్తే విచారణ చేస్తాము లేకపోతే లేదు అనేది గాకుండా ఆయనకు అధికారము ఇవ్వవలసి వుంటుంది. అట్లా చేస్తేనే బాగుంటుంది. 20, 30 కోట్లు తిరిగి వచ్చే అవకాశం వుంటుంది. అవినీతిని నిర్మూలించడానికి అవకాశం వుంటుంది — కొంత అయినా ఆపు చేయడానికి వీలుంటుంది. కాబట్టి ఆ అధికారము ఆయనకు యివ్వవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అది మంత్రిగారు వేరే విధంగా పెట్టారు. సోమోటో అధికారం పెట్టలేదు. 4-20 గం
ఎవరు ఎప్లయి చేసినా రిజిష్ట్రారు విచారణ చేయవచ్చు. అన్యాయం చేస్తే మళ్ళీ సా.
ట్రిబ్యునల్ విచారించవచ్చు. విచారించే ఆ కేసులో న్యాయం ఉందా లేదా అనేది చూడాలని పెట్టారు. అది సక్రమంగా లేదు. రీఓపెన్ చేసే అధికారము రిజిష్ట్రారుకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఓల్డు కేసులకు కూడా ఈ సెక్షను పెట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఓల్డు కేసులకు కూడా ఇది వర్తించాలి వర్తించకపోతే మేము ఇచ్చిన రిపోర్టు వృధా అవుతుంది. మా సూచనలను వారు అంగీకరించాలి. బిల్లులోని 14వ పేజీ చూడండి. సహకార సంఘముల రిజిష్ట్రారుచే చేయబడిన నిర్దేశముపై, ట్రిబ్యునలు, తనకు అప్పీలు చేయబడదగిన ఏదేని ప్రొసీడింగుల యొక్క రికార్డును, ఒసగబడిన ఏదేని నిర్ణయము లేక చేయబడిన ఏదేని ఉత్తరువు శాసన బద్ధముగా లేక సముచితముగా ఉన్నదో లేదో నిర్ధారించుకొనుటకు తెప్పించి పరిశీలించవచ్చును. ఏదేని అట్టి నిర్ణయమును లేక ఉత్తరువును మార్చవలెనని, రద్దుచేయవలెనని లేక వపర్యస్తము చేయవలెనని ట్రిబ్యునలుకు తోచిన యెడల, దానిపై ట్రిబ్యునలు తాను సబబని భావించునట్టి ఉత్తర్వులను చేయవచ్చునని చెప్పారు. ఇది ట్రిబ్యునల్‌కు ఇచ్చారు. ఓల్డు కేసులు ఉన్నాయి. వాటిని రీఓపెన్ చేయడానికి అధికారం ఇవ్వాలి. కో ఆపరేటివ్ యాక్టు సెక్షను రి క్రింద విచారణ జరిగింది. తప్పుడు విచారణ చేశారు, పక్షపాతంతో విచారణ చేశారు, అటువంటి కేసులను రీఓపెన్ చేయడానికి చేయాలి.

శ్రీ ఎమ్. ఓంకార్:— అధ్యక్షా, క్లాజు 3 సబ్ క్లాజు బి లో 1—ఎ స్పెషల్‌గా పెట్టారు. ఇది వర్తిస్తుందా లేదా? ఆ తరువాత బి కూడా ఉంది, చూడండి.

Mr. Speaker:— "On a reference made by the Registrar of Co-operative Societies, the Tribunal shall call for and examine the records of any proceedings which are appealable to it for the purpose of satisfying itself as to legality or propriety of any decision or order passed and where it appears to the Tribunal that any such decision or order should be modified, annulled or reversed the Tribunal may pass such orders thereon as it may deem fit." ఇక్కడ ఒక ప్రొవిజో పెట్టుకుంటేసరిపోతుంది. "The cases which were already pending may also be taken into consideration by the Registrar suo-motu."

శ్రీ ఎమ్. ఓంకార్:—విఠల్ రెడ్డిగారు అడిగినదానిలో 2 పాయింట్సు ఉన్నాయి. పెండింగులో ఉన్నటువంటివాటిని మనం దీని క్రింద తీసుకోవాలి. ఇదివరకు డిసైడు చేసిన కేసులలో కూడా ఆ డెసిషన్సు అక్రమంగా ఉన్నాయి, అటువంటి అక్రమ కేసులను కూడా రీఓపెన్ చేసేవిధంగా ఉండాలని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకరు:—అక్రమ డెసిషన్సు ఏవయితే తీసుకున్నారో వాటి గురించి మొదట ఉన్న క్లాజుకు ప్రొవిజో పెట్టుకుంటే అయిపోతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—అవును.

శ్రీ జి. సూర్యారావు:—అది రూల్సులో చేసుకుంటే సరిపోతుంది. అది స్పీకరుగారు చదివారు కూడా.

మిస్టరు స్పీకరు:—ఇదివరకే అధికారులు ఏదయితే చేసారో దానిలో అభ్యంతరకరమైన ఆర్డర్సు ఉంటే దానిని ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకొని తగు చర్య తీసుకోవాలి. ఈ యాక్టు రాకముందు జరిగిన అక్రమాలు ఏవయితే ఉన్నాయో వాటిని సోమోటో తీసుకోవాలి.

శ్రీ జి. సూర్యారావు:—అది రూల్సులో ఫ్రేం చేసుకోవచ్చు కదా.

శ్రీ ఎమ్. ఓంకార్:—లేదు. యాక్టులో లేకుండా రూల్సులో ఫ్రేం చేయడానికి వీలులేదు. లాండు సీలింగు యాక్టులో అటువంటివి విత్ రెట్రాస్పెక్టివ్ అని చేయడం జరుగుతున్నది.

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ వి. రంగారావు):—అధ్యక్షా, పెండింగులో ఉన్నవి తీసుకొనడం ధర్మం. అంతకుముందువి—సెటిల్ అయినవి న్యాయం, అన్యాయం అని ఎలాగ చెప్పగలము? అవి తీసుకొనడమంటే మళ్ళీ

1983, ఆంధ్రప్రదేశ సహకార సంఘాల
(మూడవ సవరణ) బిల్లు.
(1989 సం.పు.88 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

పునాదులు కదులుతాయి. ఒకసారి కోర్టులో నిర్ణయించిన తరువాత వాటిని తిరిగి చేయడమనేది ప్రమాదకరమైన విషయం. అది టెక్నికల్‌గా ఆలోచించండి. ఏవయితే పెండింగులో ఉన్నాయో అవన్నీ దీనిలోకి రావాలనేదానిలో ఎవరికీ బేధాభిప్రాయం లేదు. ఒకసారి కోర్టులో నిర్ణయించినవి తిరిగి తీసుకొనడమనేది సరయిన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు:— మీరు చెప్పింది వాస్తవమనిపిస్తున్నది. చట్టప్రకారంగా ఆ వ్యక్తికి రైట్సు ఏవైతే ఎక్రూ అయినాయో, ఏవయితే సంక్రమించాయో వాటిని ఉల్లంఘించినట్లు అవుతుంది. అందుచేత వాటిలోకి పోకుండా ఉంటే బాగుంటుంది. ఏమైనా అక్రమ కేసు ఉంటే దానిలోకి పోవచ్చు.

శ్రీ వి. రంగారావు:— సెటిల్ అయిన కేసులలోకి పోవడానికి వీలులేదు.

Sri C. Ananda Rao:— Sir, the clause reads ;

"On a reference made by the Registrar of Co-operative Societies, the Tribunal shall call for and examine the records of any proceedings which are appealable to it for the purpose of satisfying itself as to legality or propriety of any decision or order passed and where it appears to the Tribunal that any such decision or order should be modified, annulled or reversed the Tribunal may pass such orders thereon as it may deem fit.".....

(Interruptions)

శ్రీ ఎమ్ ఓంకార్:— అధ్యక్షా, ఇది ఎప్పీల్ కేసులకు వర్తిస్తుంది. ఎప్పీలబుల్ కేసులు కాని వాటికి ఇది వర్తించదు. మొన్న న్యాయశాఖమంత్రిగారు సమావేశానికి పిలిచినప్పుడు మేము చెప్పాము. ఇదివరకు కూడా ఈ రకంగా డెసిషన్సు జరిగిపోయి ఇట్లాగ అన్యాయాలు జరిగాయి, వాటిని రీఓపెన్ చేసే విధంగా ఉండాలని అనుకొనడం జరిగింది. లాండు సీలింగు యాక్టు ఉంది. ఇదివరకు ట్రిబ్యునల్సు కాని కోర్టులు కాని ఏవైతే తీర్పులు చేసాయో ఆ తీర్పులలో ఏమైనా పొరపాట్లు ఉన్నాయనుకొంటే వాటికే రిఫర్ చేస్తాము. చేస్తే వారు మళ్ళీ వాటిని పునరాలోచన చేస్తారని అన్నాము.

మిస్టర్ స్పీకరు:— అది ఫైనాలటీలోకి వచ్చింది కనుక మళ్లీ దానిని రీఓపెన్ చేసే సమస్య ఉండదు, లిటిగేషనుకు దారి తీస్తుంది. కోర్టులకు పోవడం అదంతా జరిగి స్థంభించిపోతాయి.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఏ కోర్టు అయితే తీర్పు చేసిందో దానికే మళ్ళీ రిఫర్ చేయడం జరుగుతుంది. కొత్తగా వేరే ట్రిబ్యునల్‌కు పంపించాలని అనడం లేదు. ఇదివరకు కొన్ని సెటిల్ అయిన కేసులు ఏవైతే ఉన్నాయో-అవి ఏ లెవెల్‌లో సెటిల్ అయినాయో ఆ సెటిల్ అయిన కోర్టులకు రెవ్యూ కోసం రిఫర్ చేయడం జరుగుతుంది.

1989, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (మూడవ సవరణ) బిల్లు.
(1989 సం॥పు 36 వ, ఎల్. ఎ. బిల్లు).
(ఆమోదించబడినది).

Mr. Speaker:—We do not give any such advice to the litigant.

శ్రీ ఎమ్. ఓంకార్:— లాండు సీలింగు యాక్టుకు అది వస్తున్నది.

Mr. Speaker:— In fact, you are leading to more litigation and interference by some......

శ్రీ ఎమ్. ఓంకార్:— ఇదివరకు డిసైడ్ చేసిన కోర్టుకే మనం రిఫర్ చేస్తున్నాము రెవ్యూ కోసం, వేరేవాటికి కాదు కదా?

4-30 గం. సా. శ్రీ సి. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, మీరు హౌస్ కమిటీ వేశారు. అందులో మేము విచారణ చేశాము. అందులో కొన్ని సెక్షన్-6 క్రింద విచారణ చేసినవి ఉన్నాయి. విచారణ సక్రమంగా జరగలేదు. అవి తీసివేశారు. రిజిస్ట్రారు ఏమి అంటున్నారు-సెక్షను-6 క్రింద విచారణ చేశారు, అవినీతి జరిగినట్లుంటే రీవోపెన్ చేసే అధికారం నాకు ఇస్తే కొత్త సెక్షన్-6 క్రింద మేము చర్య తీసుకునే అవకాశం ఉంటుందని వారు స్పష్టంగా చెప్పారు. అందువల్ల కమిటీ ఏమి ఆలోచించింది ఓల్డు కేసెస్‌లో ఎక్కడయితే అవినీతి కనుగొనబడిందో వాటిని రీవోపెన్ చేసే అధికారం సూమోటోగా రిజిస్ట్రారుకు ఉంటేనే ఆయన విచారణ చేయగలుగుతాడు అని. ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రంగారావు:— ఏక్టులో పెట్టాము ఎప్పటి నుంచి అమలుపరచ దలచుకున్నాము అప్పటి నుంచి ఉన్న కండిషన్సు అమలుపరుస్తాము. ఏ కేసెస్ సెటిల్ కాకుండా ఉన్నాయో అవన్నీ దీని క్రిందికి రావడానికి అభ్యంతరం లేదు. అపీల్ అథారిటీ ఉంటుంది గానీ రీవోపెన్ చేయడానికి వీలు ఉండదు రీవోపెన్ అంటే అది ఎంత దూరం వెళుతుందో చెప్పలేము న్యాయ సమ్మతం కూడా కాదు. అపీల్‌లో న్యాయం జరగపోతే ఇంకా పైకి అపీల్ చేసుకోవచ్చు కదా సుప్రీం కోర్టు వరకు. నాకు వారి మీద తక్కువ అభిప్రాయం లేదు—చాలా కఠినంగా శిక్షించాలి. అయితే జరిగిపోయిన వాటిని రీవోపెన్ చేయడం కుదరదు.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా అరికట్టడానికి సంబంధించి ముఖ్యమైన ఇటువంటి బిల్లు పేజీలలో, అంకెలలో తక్కువ ఉన్నప్పటికి చాలా ముఖ్యమైన బిల్లు. ఇటువంటి వాటిని పరిశీలించి చాలా జాగ్రత్తగా అనేక ఏంగిల్స్ నుంచి ఆలోచించి చేయడానికి తగిన వ్యవధి ఉండి చేస్తే బాగుండేది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఈ బిల్లు చాలా ప్రొగ్రెసివ్ అని నా అభిప్రాయం. అసలు కోఆపరేటివ్ సంస్థల సొమ్ము అంటేనే దానంత రుచి ఇంకొక సొమ్ము లేదు. కోపరేటివ్ సంఘాలు ఒకసారి ఎన్నికయిన తరువాత వాటిలో జరుగుతున్న దుర్వినియోగానికి చాలా పెద్ద

1989 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల
(మూడవ సవరణ) బిల్లు.
(1989 సం.పు 36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది)

చరిత్ర ఉంది ఆంధ్రప్రదేశ్‌లో. వాటిని అరికట్టడానికి అవకాశాలు తక్కువ ఉన్నాయి—దుర్వినియోగం చేయడానికి అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఇప్పుడు కూడా బాగా తగ్గించడానికి అవకాశం ఉంటుందనుకోవడం లేదు పెయిడ్ సెక్రెటరీ ఉన్నాడు—ఆయన అనేక మంది దగ్గర డబ్బు వసూలు చేశాడు. రసీదులు ఇచ్చాడు, ఆయన తీసుకువెళ్ళి ఆ డబ్బును డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంకులో చెల్లించ లేదు. దానివల్ల ఈ సంఘం ద్వారా రుణం పొందవలసిన సభ్యులకు — పొందటానికి అవకాశం లేకుండా పోయింది. చెల్లించాల్సిన బాకీలు చెల్లించ లేదని బెంబు తప్పులా జప్తు చేశారు. వారు రసీదులు చూపించినా మాకు డబ్బు రాలేదని వారు అంటున్నారు. ప్లానింగ్ బోర్డు, జిల్లా పరిషత్తు సమావేశాలలో ఈ విషయం ఎన్నోసార్లు ప్రస్తావనకు వచ్చింది. ఆ పెయిడ్ సెక్రెటరీ ఎక్కడ ఉంటాడో కనిపించడు. ఆయనకు నోటీసు కూడా సర్వ్ కాలేదు. చిన్న రైతు పెద్ద రైతు అందరి ఆస్తులు జప్తు చేయవచ్చాయి. జప్తు చేసే వారు అవి బోగస్ రసీదులు అంటారు. సహకార చట్టం సవరించిన కొద్దీ ఇంకా సవరించవలసిన అవసరం ఉంటోంది. ఈ బిల్లులో కూడా అటువంటివి అరికట్టడానికి అవకాశం ఉంటుందని అనుకోవడం లేదు. ఎట్లా పెట్టాలి మమ్మల్ని చెప్పమనడం కాకుండా మీరే ఆలోచించి చేయాల్సి ఉంటుంది. న్యాయంగా డబ్బు కట్టిన రైతుల ఇళ్లే జప్తు అవుతుంటే ఎలా—అలా జరుగకుండా చూడాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ చట్టం కాకుండా ఇంకొక చట్టంలో అలా చేయాలని మీరు అంటున్నారు—ప్రస్తుతానికి ఇది పాస్ చేసుకోవాలి..

శ్రీ పి. వెంకటపతి:— మీరు చెప్పింది ఎట్లాగూ జరగాలి.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):— ఒక సభ్యుడి పేరుతో అప్పు తీసుకుని సగం ఇచ్చి, సగం ఆయనకు ఇవ్వకుండా చేస్తున్నారు—డబ్బు ఆయనకు ముట్ట లేదు. అటువంటివి విచారణ జరిపించే అవకాశం లేకపోతే ఎలా ?

మిస్టర్ స్పీకర్ :—ఒక సూచన — డైరెక్ట్‌గా బ్యాంకులో డబ్బు చెల్లిస్తే సరిపోతుంది కదా ....

శ్రీ పి. వెంకటపతి :— పెయిడ్ సెక్రెటరీని ఎందుకు పెట్టారు—దీనికోసమే ఉన్నాడు...

మిస్టర్ స్పీకర్ :—బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ రసీదు తీసుకువచ్చి ఇస్తే బాగుంటుంది. ఎలాగైతే యూనివర్శిటీలో ఎడ్మిషన్ కావాలంటే బ్యాంకులో డబ్బు కట్టి చలానా ఇస్తున్నాము...

శ్రీ డి. చిన్నమల్లయ్య:—పాస్ బుక్ పెట్టి బ్యాంకులో కట్టి చేసుకుంటే బాగుంటుంది—ఇప్పుడు మనం ఇచ్చే పాస్ బుక్స్‌లో కూడా ఈ అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్:—ఈ ఎమెండ్‌మెంట్‌లో అది వీలులేదు కనుక ముందు ఈ బిల్లు పాస్ చేసుకొందాము.

శ్రీ ఎమ్. ఓంకార్:—పేజీ—3 లో 79 వ సెక్షను క్లాజు—4 లో బి క్రింద ఒకటి కొత్తది ఏడ్ చేస్తున్నారు ఐయిటెమ్ ఎఫ్ గా – "(f) an officer, or an employee of the society." దీని క్రింద పెయిడ్ సెక్రటరి ఇన్‌క్లూడ్ కాకుండా పోతాడా ?

So, I suggest an amendment. The words should be "employee including the paid secretary of the Society."

4–40 గం. సాయంత్రం

శ్రీ పి. వెంకటపతి:—పెయిడ్ సెక్రటరీని ఎంప్లాయీ అంటున్నారా? ఎన్. ఎం. ఆర్. అంటున్నారా?

శ్రీ ఎం. ఓంకార్:—ఒకవేళ పెయిడ్ సెక్రటరీ ఎంప్లాయీ క్రిందకు వస్తే యిది సరిపోతుంది. పెయిడ్ సెక్రటరీ ఎంప్లాయీ కాకపోతే యిన్‌క్లూడింగ్ పెయిడ్ సెక్రటరీ అనే పదాన్ని చేరిస్తే యీ పర్పస్ పూర్తి అవుతుంది.

శ్రీ జి. సూర్యారావు:— తమకు తెలియనిది కాదు. ఈ సహకార సంస్థలలో అనేకమంది ఉద్యోగస్థులు ఉన్నారు. కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్, రిజిస్ట్రార్, పెయిడ్ సెక్రటరీ యీ ఎంప్లాయీస్ అందరూ దీని క్రిందికి వస్తారు.

శ్రీ ఎం. ఓంకార్:— మాకు ఉన్న సందేహం యేమిటంటే పెయిడ్ సెక్రటరీ అంటే అతనికి ఒక స్కేలు అన్నది లేదు. కన్సాలిడేటెడ్ పే మీద పనిచేస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్:— ఆ డెఫినిషన్‌లో కూడా మార్పు రావాలి. దీనిని యిక్కడ యెట్లా తీసుకుని వస్తాము?

శ్రీ ఎం. ఓంకార్:— దీనితో రెండు యిబ్బందులు ఉన్నాయి. ఎంప్లాయీ క్రింద డెఫినిషన్ పెడితే మిగతా ఎంప్లాయీస్‌కు యిచ్చే స్కేలు అతనికి యివ్వవలసి వస్తుంది. అది సాధ్యం కాదు.

శ్రీ జి. సూర్యారావు:— దీనికి పెయిడ్ సెక్రటరీ అని పెడతాము.

Sri M. Omkar:— "(f) an officer, or a paid secretary" అని అక్కడ పెడితే సరిపోతుంది.

శ్రీ జి. సూర్యారావు:— పెయిడ్ సెక్రటరీ అనడానికి అభ్యంతరం లేదు.

1989 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల
(మూడవ సవరణ) బిల్లు.
(1989 సం.పు 88 నెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

శ్రీ ఎం. ఓంకార్:— విఠల్ రెడ్డిగారు చెప్పింది మీరు అంగీకరించినారు, ఎకామొడేట్ చేద్దామని చేశారు. ఇదే పేజీ నం. 3 లో ప్రిన్సిపుల్ యాక్ట్‌లో ఉన్నటువంటి 76 సెక్షన్ దీ: క్రింద బిలో— "after sub-section (1), the following sub-section shall be inserted, namely:— అని ఉంది కదా. తర్వాత దీని క్రింద ఒక ప్రొవైజో పెట్టి విఠల్ రెడ్డిగారు అన్నట్లు యీ కమిటీ చేసిన రికమండేషన యిక్కడ చేయవచ్చును కదా?

శ్రీ వి. రంగారావు:— ఇది వేరు అవుతుంది.

మిస్టర్ స్పీకర్ :— రంగారావుగారు చెప్పేది యేమిటంటే ఒకసారి ఫైనల్ డెసిషన్ వచ్చిన తర్వాత దానిలో మార్పులు తీసుకుని రావాలంటే చాలా ఇబ్బందులు వస్తాయి, న్యాయం కాదని. సెక్షన్ 72 రూల్సులో ఏమి ఉందంటే.. the Secretary, on allotment to a society, shall be deemed to be an employee of the Society and shall be entitled for pay and allowances from the fund of the society.

శ్రీ ఎం. ఓంకార్:— అది కాంప్లికేషన్‌కు దారితీసే సమస్య. అది సెక్రటరీ కాలేదు, ఇప్పుడు మీరు యేదైతే పెట్టినారో or paid secretary అని అంటే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:— ఎస్.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— రంగారావుగారు అనుకునేది యేమిటంటే క్లోజ్ యెప్పుడో అయిపోయింది, రీఓపెన్ చేసేది లేదు అని. నేను చెప్పేది యేమిటంటే ఓల్డ్ కేసెస్ కావు. అసలు ఒక కేసు విచారణ చేశారు. 60 సెక్షన్ క్రింద కొంతమందిని పిడిచిపెట్టారు. అసలు ఎవరు కాజేశారో వారిని వదిలివేశారు. వేరే వారిని పట్టుకున్నారు. ఇప్పుడు పెండింగు కేసులు ఉన్నాయి. ఆ కేసులు రీఓపెన్ చేసి విచారణ చేసినట్లయితే యెవరు తప్పించుకున్నారో వారు బయటకు వస్తారనే ఉద్దేశ్యంతో . . . .

శ్రీ సి. ఆనందరావు:— ఇదివరకు ఉన్న సెక్షన్ 76 లో అపీలు చేసేది మెంబర్ కాని సొసైటీ కాని ఉంది. అయితే యిప్పుడు ఒక క్లెయిమ్ రిజెక్ట్ అయినా కాని ఒక మెంబరుకు కాని సొసైటీకి కాని యింటరెస్ట్ లేనప్పుడు అడిషనల్‌గా రిజిస్ట్రార్‌కు అధికారం యిచ్చినారు. వారు రిఫర్ చేయవచ్చును. అపీలు చేయవలసింది సెక్షన్ 76 ప్రకారం చేయకపోతే రిజిస్ట్రార్‌గారికి అడిషనల్‌గా అధికారం యిచ్చినారు. రిజిస్ట్రార్ రిఫర్ చేయవచ్చును.

1989 ఆంధ్రప్రదేశ సహకార సంఘాల
(మూడవ సవరణ) బిల్లు.
(1989 సం. పు.36 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—దీనిలో యేమి పెట్టినారంటే ఒక ఎంప్లాయీ మీదనే పెట్టినారు. ఇప్పుడు మేనేజ్‌మెంటు బాధ్యత వహించి దానిని నడుపుతున్నది. మేనేజ్‌మెంటు తీర్మానం పాస్ చేసి కార్యక్రమం నిర్వహిస్తారు. కనుక మేనేజ్‌మెంటు మీద కూడా బాధ్యత అప్పగించాలి. మేనేజ్‌మెంటును వదిలివేశారు. Any Member of the Management.... అని ఉండాలి.

శ్రీ జి. సూర్యారావు :— ఒక సొసైటీలో ఒక సభ్యుడు కాని లేకపోతే అధికారి కాని తప్పు చేస్తే సొసైటీ అంతటి మీద యెట్లా చర్య తీసుకొంటాము ?

Mr. Speaker :— We can have an amendment. దీనిలో డౌట్ లేదు. Instead of saying 'an employee', we can say "a paid secretary."

Sri G. Surya Rao :— I agree to the amendment, Sir. We can substitute the words "a paid Secretary" for the words "an employee',

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1989 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker ;—I shall now put the Clauses to vote.

CLAUSE 2

Sri G. Surya Rao :—Sir, I beg to move :

"In Clause 2, in Section 75 (3), for the words "any other" substitute the word "a".

Mr. Speaker :—The amendment moved.

The question is :

"In Clause 2, in Section 75 (3), for the words "any other" substitute the word "a".

(Pause)

The amendment was carried.

Mr. Speaker :—The question is :

"That Clause 2 as amended do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 2 as amended was added to the Bill.

CLAUSE 3

Mr. Speaker :—The question is :

"That Clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3 was added to the Bill.

CLAUSE 4

Sri G. Surya Rao :—Sir, I beg to move :

"That in Clause 4, in Section 79 (b) (f), for the words "an employee", substitute the words "a paid secretary".

Mr. Speaker :—The amendment moved.

The question is :

"That in Clause 4, in section 79 (b) (f ), for the words "an employee", substitute the words "a paid secretary".

(Pause)

The Amendment was carried.

Mr. Speaker :—The question is :

"That Clause 4 as amended do stand part of the Bill".

The Motion was adopted and Clause 4 as amended was added to the Bill.

CLAUSES 5 and 6

Mr. Speaker :—The question is :

"That Clauses 5 and 6 do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clauses 5 and 6 were added to the Bill.

CLAUSE 1

Sri G. Surya Rao :—Sir, I beg to move :

"In Clause 1, for '(Second Amendment) Act, 1989', substitute (Third Amendment) Act, 1989."

Mr. Speaker :—The amendment moved.

The question is :

"In Clause 1, for "(se ond Amendment) Act, 1989', substitute '(Third Amendment) Act, 1989."

(Pause)

The Amendment was carried.

Mr. Speaker :—The question is :

"That Clause 1 as amended do stand part of the B ll."

(Pause)

The Motion was adopte , and Clause 1 as amended was added to the B ll.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :—The question s :

"That the Enac'ing Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and the Enacting Formula and Long title were addec to the Bill

Sri G. Surya Rao :—Sir, I beg to move :

'That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 1989 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Third Amendment) Bill, 1989" be passed.

(Pause)

The Motion was adopted and the B'll was passed.

# 1989, ఆంధ్రప్రదేశ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు (1989 సం.పు 40 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ వి. రంగారావు :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లును పరిశీలనకు తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను. 4–50 గం. సా.

మిస్టర్ స్పీకర్ :— మోషన్ మూవ్డ్ దీని ఉద్దేశ్యాలు లక్ష్యాలు చెప్పండి.

శ్రీ వి. రంగారావు :— అధ్యక్షా, పురపాలక సంఘాలలో అనేకమైన అవకతవకలు జరుగుతున్నాయి. ఒకే ఖరీదు గల భవనాలకు హెచ్చు తగ్గుదలతో పన్నులు విధిస్తున్నారు. ఒక పద్ధతి ప్రకారము పన్ను విధించడానికి ఈ బిల్లు ఉద్దేశించినదని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టము 1965 ను, హైదరాబాదు పురపాలక కార్పొరేషను చట్టము. 1955 ను సవరించవలెనని నిర్ణయించాము. ఆ కార్యక్రమాలు తీసుకున్నప్పుడు అప్పటి నుంచి యిప్పటివరకు ఎట్లాగు జరిగిందో తమరికి తెలుసు. ఏదైనా ఒక లోను తీసుకున్నప్పుడు యిండ్లను ఆరు భాగాలుగా విభజించడం జరిగింది. పక్కా భవనాల నుంచి పెద్ద, తాటాకు గుడిసెలు వకు తీసుకోవాలనీ ఈ ఎమండు మెంటులో తీసుకుని రావడం జరిగింది. స్థలాన్ని, భవనాన్ని, సైజును, పరిశీలన లోనికి తీసుకున్న తరువాత ఆ ఏరియాలోని ప్రాంతాన్ని బట్టి వచ్చే ఆదాయంలో హెచ్చు తగ్గులు ఏమి ఉన్నాయో, దానిని ననుసరించి ఒక రకమైన నిర్ణయం చేస్తే బాగుంటుందని ఈ బిల్లులో సూచించడం జరిగింది. స్వంతంగా నివశించి ఉంటారో వారికి 40 పర్సంటు రాయితీ యివ్వడం జరిగింది. 20 సంవత్సరముల నుంచి ఉన్నటువంటి, యిండ్లకు పాతలకు అరుగుదల 20 పర్సంటు, రాయితీ 20 పర్సంటు మొత్తం 40 పర్సంటు యివ్వడం జరుగుతుంది. మునిసిపాలిటీ పన్నులు సక్రమంగా వసూలు కావడం లేదు. యిదివరకు ప్రభుత్వము గ్రాంట్సు యివ్వడం లేదని ఒక ఆరోపణ తీసుకుని వచ్చారు. దానిని అరికట్టడం కోసము. పన్నులు సక్రమంగా వసూలు చేయడం కోసము, క్రమబద్ధీకరణ చేయడం కోసము సక్రమంగా పని చేయడం కోసము 85 పర్సంటు పన్నులు వసూలు చేసిన తరువాత ప్రభుత్వము యివ్వవలసిన గ్రాంట్సు యివ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. గతములో జరిగిన వాటి గురించి రెండు జి. ఒ. లు యిష్యూ చేసినట్లు తమరికి యిదివరలో మనవి చేశాను యిండ్లలో నివశించే వారికి అద్దెకు యివ్వకుండా ఉన్న వారికి యిబ్బందులు లేకుండా పన్నులలో హెచ్చు తగ్గులు లేకుండా సరియైన కార్యక్రమాలు జరిపేందుకు ఈ బిల్లును తీసుకుని వచ్చాము. కాబట్టి ఈ బిల్లును తమరు పరిశీలన చేయవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఆస్తి పన్నును ప్రాపర్టి టాక్సు నిర్ణయించే విధానం అద్దెను బట్టి నిర్ణయిస్తారు. మునిసిపాలిటీలో ఎట్ నార్మల్ గా యింటి పన్నులు ఏ విధంగా నిర్ణయించారో మంత్రిగారికి, తెలుసు. వారి ఇష్టము వచ్చిన పద్ధతిలో ఇంటి పన్ను నిర్ణయించారు. ఆస్తి పన్నును నిర్ణయించే విషయంలో మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఎంత ఖర్చు, ఎంత ఆదాయం అనేది తెలియాలి. ఎక్కువ చేసిన పన్నులు వలన ఎంత ఆదాయం

వస్తుందో అంచనా లేదు. ఏ స్థాయి అధికారిని నియమిస్తారో ఆ శాఖామంత్రి మాకు తెలియపరచకపోతే ఎట్లాగు? ఆస్థి పన్ను ఇంక్రీజు గురించి చెప్పారు. మీరు యిచ్చిన ఆర్థిక వివరణలో ఆస్తి పన్ను నిర్ధారించే పద్ధతిని మార్చాలని, నిర్ధారణ ప్రక్రియను సులభతరం చేసి వార్షిక అద్దె ప్రాతిపదికపై పన్ను విధి పు పద్ధతిని మరింత సమర్థవంతంగాను, కట్టుదిట్టంగాను జరిగేటట్లు చేయుటకై ఈ బిల్లు ఉద్దేశింపబడినది. ఈ బిల్లును అమలుపరచుటకై వార్షిక అద్దె ప్రాతిపదికను క్రొత్త పద్ధతిని అనుసరించి నిర్ణయించేటందుకు ప్రభుత్వ ఉద్యోగస్థులను కొందరిని నియమించవలసి ఉంటుది. ఈ విధంగా నియమించబడె ప్రభుత్వోద్యోగుల జీతభత్యములను మొట్టమొదట ప్రభుత్వం నుండే పొందినప్పటికి ఈ ఖర్చును తరువాత పురపాలక సంఘాలు, పురపాలక కార్పోరేషన్లు ప్రభుత్వమునకు తిరిగి చెల్లించవలెను. ఈ కారణంచేత ప్రభుత్వ నిధులనుండి ఖర్చు పెట్టె ప్రసక్తి ఉండదు అని మీ ఆర్థిక వివరణలో యిచ్చారు. మీరు వసూలు చేసే డబ్బు ఎంత? ఏ స్థాయీ అధికారిని నియమించుతారు? ఎంత ఆదాయం? ఎంత ఖర్చు? ఎంతమంది ఉద్యోగులను మీరు నియమిస్తున్నారు మొదలైన వివరాలు ఈ ఆర్థిక వివరణలో మీరు యిచ్చి ఉండాలి. స్వంత యిండ్లు ఉండి అద్దెకు యివ్వకుండా ఉండేవారు ఉంటారు. చిన్న పెద్ద అనే తారతమ్యం ఉంటుంది ఇండ్లలో, ఫీటు ఇంత అని నిర్ణయించారా? ఏ ప్రాతిపదికమీద మీరు అద్దె వసూలు చేస్తారు, మీరు ఊరికే చెబితే ఎట్లాగు? మీరు ఈ విషయాలన్నీ ఆర్థిక వివరణలో యివ్వాలి.

శ్రీ వి. రంగారావు :— తమరు చెప్పిన సందేహాలకు వివరణలు ఈ బిల్లులో ఉన్నాయి. తమరు కావాలంటే మరల చదివి వినిపిస్తాను. వివరణ మరల యివ్వమంటే యిస్తాను. అద్దెలు ఎవరు నిర్ణయిస్తారు. ఎట్లాగు నిర్ణయిస్తారు: అనే విషయాలు....

శ్రీ యన్. రాఘవరెడ్డి :—ఏరియాను బట్టి నిర్ణయిస్తారా? ఏ ప్రాతిపదిక మీద పన్ను నిర్ణయిస్తారు?

శ్రీ వి. రంగారావు :— నిర్ణయించే పద్ధతి ఆరు భాగాలుగా విభజించడమైనదని చెప్పాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— పన్ను ఎట్లాగు వేస్తారు? అద్దెను బట్టా ఎట్లాగు నిర్ణయిస్తారు?

మిస్టర్ స్పీకర్ :— ఆఫీసర్సు ఎక్స్పెండిచరు ఎంత? అదనంగా డబ్బు ఎంత వస్తుందో చెప్పండి.

శ్రీ వడ్డెరంగారావు :— అదనంగా అనేది కాదు. విధించే పన్నులు హెచ్చుతగ్గులు లేకుండా ఉండాలనేది ఉద్దేశ్యం.

1989 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల
(సవరణ) బిల్లు.
(1989 సం.పు 48 నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఈ బిల్లు వలన కార్పోరేషను రాబడి పెరిగే అవకాశం ఉంది. ఆ విషయం చెప్పడం లేదు మంత్రిగారు. ఈ బిల్లును అమలు పరచినందువలన పురపాలక సంఘాలకు, కార్పోరేషన్లకు రాబడి కొంత పెరిగే అవకాశం ఉంది. కాని వాటికి లభ్యమయ్యే అధిక రాబడి ఎంత అనేది యిప్పుడే నిర్ణయించుటకు వీలు పడదు అని మీ ఆర్థిక వివరణలో చెప్పారు. ఏదో కొంత అంచనాగా చెప్పండి. పదికి యిటు అటుగా చెప్పండి.

శ్రీ వడ్డె రంగారావు :—యిది ఏమీ ఎస్టేటు కాదు. బిజినెస్ సంస్థ కాదు. వారు ప్రాజెక్టు రిపోర్టు మాదిరి కావాలని ఎంత ఖర్చు అవతుందని అడుగు తున్నారు. మీరు మాట్లాడిన తరువాత మీ సందేహాలు అడగండి. ఎవ్వరైనా పన్ను నిర్ణయించాలంటే ఒక ఆఫీసరు నిర్ణయించుతాడు. ఒకే ఖరీదు అయిన బిల్డింగుకు యిప్పటివరకు పన్ను నిర్ధారించిడంలో హెచ్చు తగ్గులు వస్తున్నాయి. ఒకరికి 1500 వస్తే మరొకరికి రెండు వేలు వేయడం జరుగుతున్నది. ఒకే రకమైన భవనానికి 500,1000, 1500, 2000 రూపాయల వరకు ఈ విధంగా హెచ్చు తగ్గులుగా పన్ను నిర్ణయించడం జరుగుతున్నవి. దానిమీద ప్రజల నుండి రియాక్షన్ ఏమి వచ్చిందంటే అయన యిల్లు, నా యిల్లు ఒకే ఏరియాలో వున్నాయి, ఆయన ఇంటికి తక్కువ పన్ను, నా యింటికి ఎక్కువపన్ను ఎందుకు వేశారని అనేక ఫిర్యాదులు రావడం జరిగింది. ఇటువంటి తగాదాలు చాలా వున్నాయి. 6-00 గం. సా.

( ఇంటరప్షన్ ).

మిస్టర్ స్పీకర్ :— లావాదేవీలు నిర్మూలించాలంటే. ఇదొక కొత్త పద్ధతి అన్నమాట.

శ్రీ వి. రంగారావు:—ఔను. ఈమధ్య కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీలలో పన్నులు ఎక్కువ వేశారని, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి పన్ను నిర్ణయించ వలసింది నిర్ణయించకుండా 15–20 సంవత్సరాలు జరిగిన తరువాత రెన్యూవల్ చేస్తే, ఇవన్నీ కలుపుకొని వేయడం వల్ల, ఒకేసారి ప్రమాదము ఎక్కువగా కనిపించడం, వాళ్ళందరూ తిరుగుబాటు చేయడం చివరకు పెద్ద అల్లరి, గొడవలు కావడం జరిగింది. అటువంటి హెచ్చు తగ్గులు లేకుండా ఒక క్రమబద్ధం చేసి ప్రతి 5 సంవత్సరాలకు తప్పనిసరిగా పన్ను నిర్ణయం జరిగేటట్లు, పన్ను రేటు ఒకే విధంగా వుండేట్లు, ఒకే సైజు, ఒకే ఏరియా అయినప్పుడు, యిచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం పన్ను మీరే నిర్ణయించుకోవచ్చు ఈ కొత్త పద్ధతి ద్వారా. ఏ ఇంటికి ఎంత పన్ను అయ్యేది మీరే సులువుగా నిర్ణయించుకోవచ్చు. అటువంటి వీలును ఈ బిల్లులో కల్పించడం జరిగింది. సందేహాలు అనేవి ఎవరికయినా రావచ్చు. బిల్లును చదివిన తరువాత సందేహాలు వస్తే దానికి జవాబు చెబుతాను.

1989 ఆంధ్రప్రదేశ సహకార శాసనాల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 38 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఏ స్థాయి అధికారులు పన్నును నిర్ణయిస్తారు? ఏ ప్రాతిపదిక మీద నిర్ణయిస్తారని అడిగాను ?

శ్రీ వి. రంగారావు:— హైదరాబాదు సిటీ వుందనుకోండి. అక్కడ పెద్ద వ్యాపారం జరుగుతుంది. ఖరీదు ఎక్కువగా వుంటుంది. అద్దెలు ఎక్కువగా వస్తాయి. కాబట్టి దాన్ని ఒకటిగా చేశాము. దాని తరువాత యింకో జోన్ వస్తుంది. దూరం వెళ్ళే కొద్దీ అద్దెలు ఎక్కువ రావు. ఎక్కువ ప్రదేశాలు అక్కడొకటి, అక్కడొకటి ఇండ్లు వుంటాయి. అక్కడ ఖరీదు తక్కువగా వుంటుంది. అక్కడున్న ఒక రకమైన ఇంటికి పన్ను వేసినప్పుడు, ఎంత పన్ను అయితే పడుతుందో, అదే రకంగా ఆ ప్రాంతములో వున్న ఇండ్లన్నింటికి అదే రేటు పడుతుంది. ఎక్కువ, తక్కువలుండవు. వారు ఏ బేసిస్ అని అంటున్నారు? అబిడ్స్ రోడ్డు ఉంది. అక్కడ రోడ్డు ఇన్ని గజాలు, ఇంత వెడల్పు రోడ్డు ఉంటే ఇంత అద్దె వస్తుందని గైడ్ లైన్స్ ప్రకారం ఒక లెక్క వుంది. ఒకదానికి ఎక్కువ యింకొకదానికి తక్కువ వుండవచ్చు రోడ్ల పరిమాణములో. అటువంటివి అన్నీ యావరేజి తీసుకొని, గజానికి యావరేజిన ఆ ప్రాంతంలో ఎంత పడుతుందో దాన్ని నిర్ణయం చేసుకొంటాము ఆ నిర్ణయం ప్రకారం, ఒక ఏరియాలో ఒక రేటు నిర్ణయిస్తే, మరల ఎవరూ దానిలో వేలు పెట్టేటందుకు వీలుండదు. ఆ విధంగా దాన్ని క్రమబద్ధము చేసి, హెచ్చు తగ్గులు లేకుండా వుండడం కోసం ఈ నిర్ణయాలు తీసుకొన్నాము.

ఎవరు నిర్ణయిస్తారని అడిగారు. ఇపుడు ఎవరయితే వాల్యుయేషన్ ఆఫీసర్లు వున్నారో, మునిసిపాలిటీవాళ్ళకు పే చేస్తూ వుంటుంది. కానీ ఇక్కడ అవసరం వస్తే ఇవన్నీ క్రమబద్ధంచేసి ఒక నిర్ణయం చేయడానికి మేము ఎవరినైనా ఆఫీసర్లను పిలిపిస్తాము. వారు చేసే ఆ పని తాత్కాలికం అవుతుంది తప్ప, అది వాళ్ళకు పర్మనెంటు ఉద్యోగాలు కావు. వాళ్ళు వెనక్కి వచ్చేస్తారు. ప్రభుత్వము అవసరం అయితే డబ్బు చెల్లిస్తుంది. తరువాత మేము మునిసిపాలిటీ దగ్గర తీసుకొంటాము. అసలు కొత్తవారిని వేయక్కరలేదు. అక్కడున్న కమీషనర్లు ఈ పనిని చేయగలరు. మేము ఆ పనిని వారికే అప్పజెప్పుతాము. ఎక్కడైనా కొత్త మునిసిపాలిటీ వస్తే అక్కడ తక్కువ అనుభవం వున్నవాళ్ళు వుంటే, వారివల్ల కాదని అనుకొన్నప్పుడు, అప్పుడు స్పెషల్ కేసులలో బయటివారిని పంపుతాము. ఇప్పుడున్న 'ఎ' క్లాస్ కార్పొరేషన్‌లో అక్కడున్న ఆఫీసర్లే సరిపోతారు. ఈ కొత్త పద్ధతి వల్ల సక్రమమైన మార్గములో నడపడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేశ్ :— అధ్యక్షా, ఈ బిల్లు ఒక ప్రత్యేకమైన బిల్లు అని, దానికి ఒక ప్రత్యేకత వుందని మంత్రిగారు పదే పదే చెప్పినా, దానిలో ఆ ప్రత్యేకత ఏమీలేదు. దీనిలో ప్రజల యొక్క గోళ్ళూడగొట్టడం తప్ప దీనిలో

1989 ఆంధ్రప్రదేశ పురపాలక శాసనాల
(సవరణ) బిల్లు.
(1989 సం. పు 28 నెం.ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదించబడినది)

అక్షరం కూడా ఆ విధంగా ఎక్కడా కనిపించలేదు. ఎందుకంటే ప్రభుత్వంలో ఇక్కడ కూర్చొని మంత్రిగారు ఈ రాష్ట్రములో వున్న మునిసిపాలిటీలకు సంబంధించిన పన్ను వేసే ఈ బిల్లును మనముందు తీసుకొని రావడం జరిగింది. పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా, ఈ బిల్లు సంపూర్ణంగా అనికిరాని పద్ధతిలో వుంది. ఈ బిల్లులో టాక్సు వేయడం ఏ పద్ధతులలో వుంటుందనేది వివరణ లేదు ఈ వాళ వాళ్లకు ఇష్టమున్నచోట తక్కువ వేయవచ్చు, ఇష్టములేనిచోట ఎక్కువ వేయవచ్చు: అనేది వుంది ఇక్కడ. ఇందుకు ఉదాహరణ ఇవ్వడానికి సిద్ధంగావున్నాను. ఒక గుడిసెకు రు. 300 వేస్తే, యింకో గుడిసెకు రు. 150లు పన్ను వేసిన ఘటనలు అనేక మునిసిపాలిటీలలో వున్నాయి ఆదర్శ జిల్లా అనే ఆదిలాబాదు జిల్లాలో ఈ విధంగా జరిగింది. అనేక మునిసిపాలిటీలలో ఈ పరిస్థితి వుంది. ఈ రాష్ట్రములో పురపాలక సంఘాలకు సంబంధించిన, మునిసిపాలిటీలకు సంబంధించి వాటి బాగోగులను చూసే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదు. ఈ బిల్లు ఉద్దేశము ఏమంటే పన్నులు పరకంగా వేయాలి. ప్రభుత్వానికి పన్నులు వేయడమే, ప్రధాన లక్ష్యము తప్ప, దీనితో సరియైన మార్గదర్శక సూత్రాలు ఎక్కడా కనిపించడం లేదు మీరు ప్రముఖ న్యాయవాదులు. మీరు బహుశా బిల్లును చూచే వుంటారు. ఇందులో స్పష్టత లేదు. ఒక అన్ డెవలప్డ్ ఏరియా వుంది. ఒక చోట అసలు రోడ్డే లేదు. యింకోచోట వాటరు వుంది. యింకోచోట వాటరు లేదు. కొన్నిచోట్ల గోతులు, స్లమ్, మురికి, పరిశుభ్రత లేనటువంటివి వున్నాయి. ఇవన్నీ గమనంలోకి తీసుకోవాలి. ఆ ప్రాంతాల పరిస్థితులను బట్టి, భవనాలను బట్టి, బిల్డింగు కాస్టును బట్టి, అది హోటలు అయితే ఎంత వుండాలి ? సినిమా హాలు అయితే ఎంత వుండాలి? నివాసం అయితే ఎంత వుండాలి? ఏ బేసిస్ లో దాన్ని చేయాలి అటువంటి వివరాలు బిల్లులో లేవు. 10 వేలు బిల్డింగ్ కాస్టు వుంటే ఇంత టాక్సు వేయబోతున్నామనే వివరాలు వుండివుంటే బాగానే వుండేది. అందువల్ల ఇది సంపూర్ణమైన బిల్లుగా లేదు. పెద్దగా కొంపలు మునిగిపోయేది ఏమీ లేదు. ప్రజల మీద ఇదివరకే రకరకాల పన్నులు వేసి, వాళ్లను నాశనం చేశారు. మునిసిపాలిటీల పరిస్థితి మునిసిపాలిటీలు ఈ రాష్ట్రములో పూర్తి అధోగతి పాలయినాయి. మునిసిపాలిటీల పరిస్థితి చూస్తే, మిమ్ములను వెక్కి వెక్కి ఏడ్చే పరిస్థితి వుంది. ప్రజల దగ్గర పన్నులు వసూలు చేసుకొంటూ, మీరు మీ ప్రణాళికలను బాగుచేసుకొంటున్నారు అనే విధంగా ఇది అర్థమవుతున్నదితప్ప, దీనిలో స్పష్టత లేదు. మనము చేసే చట్టాలను ఈ రాష్ట్రములో వున్న కోట్లాది ప్రజలు రెండుకళ్ళలో చూస్తున్నారు. దీనికి సరియైన గయిడులైన్స్ లేవు. ఎక్స్‌పర్ట్సుతో సలహాలు తీసుకోవలసి వుంది. అనుభవం వున్న అధికార యంత్రాంగంతో మునిసిపాలిటీలకు సంబంధించిన సలహాలు తీసుకోవడం ఎంతయినా అవసరం. ఇది తొందరపాటుతో చేయవలసినటువంటిది ఏమీ కాదు. దీనిని కూడా సెలెక్టు కమిటీకి పంపి దీని

ఇంకా పరిపుష్టము చేసి దానిలో సరి అయినటువంటి మార్గదర్శకాలు పెట్టి చేస్తే బాగుంటుంది తప్ప ఇది ఏదో తొందరపాటుగా మన అసెంబ్లీ ముగించబోతున్నాము కదా అని పాస్ చేసుకుని పోదాము అని పెద్దలు అనుభవజ్ఞులు రంగారావు గారు మంత్రిగారు అనుకుంటే మాత్రము అది సరి కాదు. అసంపూర్ణంగా ఉంటుంది. మున్సిపాలిటీలో వీరికు ముందు వోట్లు కూడ పడవు. ఇది నేను స్పష్టంగా చెబుతున్నాను. మీరు తొందరపాటు పడకుండా ఎక్స్‌పర్ట్సు సలహాలు తీసుకోండి సెలెక్టు కమిటీకి పంపండి అని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:—పట్టుపట్టడం కాదు గాని కామ్రేడ్ రాఘవరెడ్డిగారు లేపినటువంటివి చాల రిలెవెంటు పాయింట్లు, టెక్నికల్ పాయింట్లు. మన రూల్సు ఉన్నాయి. ఏమిటంటే స్టేటుమెంటాఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌తోబాటు దాని వెంబడే ఫైనాన్షియల్ స్టేటుమెంటు ఒకటి ఇచ్చినట్లయితే మనకు ఖర్చు ఎంత అవుతుంది, లేకపోతే ఆదాయం ఎంత వస్తుంది; తెలియాలి. దాని మీద నే తెగిందాక బిగించదలచుకోలేను. కాని భవిష్యత్తు. అయినా దృష్టిలో ఉంచుకోవాలి.

మిస్టర్ స్పీకర్:—భవిష్యత్తు కూడ కనిపించడంలేదు దీంట్లో. సెకండ్ పేరా ఫైనాన్షియల్ మెమోరాండం చూడండి.

శ్రీ యం. ఓంకార్:— స్పష్టత లేదు. చెప్పేది మాత్రం స్పష్టంగా ఉండాలి. అయినా ఇది సరదాగా మనకు ఒక యూనిఫారమ్ పోలసీ అంటూ లేకుండే. ఈ మునిసిపాలిటీలో ఎసెస్ చేసేప్పుడు అధికారులు ఇంతవరకు ఉన్న ప్రొవిజన్స్ లోని వేగ్ నెస్ ఆధారముగా రకరకాలుగా వేసేవారు. అలా కాకుండా ఒక యూనిఫారమ్ పోలసీ ఇప్పుడు పెట్టారు. అంత వరకు హర్షించ దగ్గదే.

మిస్టర్ స్పీకర్:--అందుకొరకే పాస్ చేద్దాము ఈ బిల్లు.

శ్రీ ఎం. ఓంకార్:—నాకు ఒక సందేహాము ఉంది. ఎసెస్ చేయడానికి మీరు ఎవరికి అప్పజెప్ప బోతున్నారు. ఏ ఆఫీసరుకి ? అదికూడ రాఘవరెడ్డిగారు అడిగారు జిల్లా కలెక్టరకి అప్పజెపుతారా ? ఈ ఎసెస్‌మెంట్ అధారిటీ ఎవరు ? ఒక యూనిఫారమ్ పోలసీ పెట్టినందుకు సంతోషమేగానీ దీనిని సక్రమంగా అమలు జరపాలి అంటే దీనికి సరయిన బాధ్యత కలిగినటువంటి అధికారులను ఉపయోగించాలి 4 సంవత్సరాలకు ఒకసారి రివిజను అన్నది ఐదు సంవత్సరాలకు ఒకసారి చేస్తున్నారు. నా అభిప్రాయంలో ఐదు సంవత్సరాలకంటే పది సంవత్సరాలక

ఒకసారి చేస్తే బాగుంటుంది లేకపోతే దానికి సరిఅయిన న్యాయం జరుగదు. అప్పుడు ఏమి చెప్పారంటే ఒన్స్ ఇన్ ఫోర్ ఇయర్స్ అని ఉంటే దానిని ఇప్పుడు 5 ఏళ్ళకు ఒకసారి అన్నారు. దానిని పదేళ్ళకు ఒకసారి అని పెడితే బాగుంటుంది. ఇదివరకు ఉన్నటువంటి ఏక్టులో ఎపెన్‌మెంటు అథారిటీ అనేది ఒక డెఫినిషన్ ఉంది.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు అది అట్లానే ఉంది.

శ్రీ ఎం. ఓంకార్ :— దాంటో మార్పు రావాలని కోరుతున్నాము. అప్పుడు చాల తక్కువ స్థాయిలో ఉన్న అధికారులకు ఇచ్చారు. అది హైయరు రాంకు కలిగిన అధికారులకు ఇవ్వాలి. లేకపోతే దానికి న్యాయం జరుగదు.

శ్రీ వి. రంగారావు :— దీంట్లో కూడా ఇచ్చాము. రూల్సులో చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇంకో విషయం మంత్రిగారికి మనవిచేస్తాను. మునిసిపాలిటీలలో మరీ తోబాటు లంచగొండితనం కూడ పెరుగుపోయింది. మొన్నటి ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్సు విషయంలో చర్చ కూడ జరిగింది. దానిమీద హౌసు కమిటీనికూడ వేస్తాము అన్నారు ఇంకా రూలింగు కావలసి ఉన్నది. లంచగొండితనం తగ్గించడానికి తగినటువంటి చర్యలుకూడ తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ వి. రంగారావు :— దీని యొక్క స్వరూపం పూర్తిగా అవగాహన చేసుకుని చెప్పినందుకు ఓంకార్‌గారిని అభినందిస్తున్నాను. పది సంవత్సరాలు చేస్తే బాగుంటుందని అన్నారు. దీనిని వెనకా ముందు ఆలోచన చేసి ఐదు సంవత్సరాలు ఉంటే బాగుంటుందనే పెట్టాము. ఇక అప్పీలు అథారిటీ కార్పొరేషన్ అయితే డైరెక్టరు ఉంటాడు. మున్సిపాలిటీకి ఇదివరకే పెట్టాము స్టేటు మొత్తంమీద ముగ్గురు ఉన్నారు వారి రాంకు పెద్దదే. నంబరు 1 మునిసిపాలిటీలకు కమిషనర్ ఉంటాడు చిన్న ఆఫీసరు ఉన్నచోటకు పెద్దవారిని పంపించి చేయించడం జరుగుతుంది. అప్పుడప్పుడు ఒక యూనిఫారమ్‌గా జరిగేటట్లు ఈ సవరణ తీసుకువచ్చాము. ఇది చాలా బాగుంటుంది. నా అనుభవంతో తీసుకు వచ్చానని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—The question is : 5-20 సా. గం.

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం.పు. 89 నెం. ఎల్.ఎ. బిల్లు).
(పరిశీలనలో వున్నది).

Clause 2 to 4, Clause 1 Enacting Formula and Long Title

Mr. Speaker :—The question is :

"That Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri V. Ranga Rao :—Sir. I beg to move :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1989 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill. 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

1989 సం. ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా న్యాయ పరిషత్తుల బిల్లు
(1989 సం.పు 84 నెం, ఎల్. ఎ. బిల్లు)

Sri C. Ananda Rao (Minister for Law and Commercial Taxes):—Sir, I beg to move :

"That the Andhra Pradesh Mandal Praja Nyaya Parishads Bill, 1989 be taken into consideration,"

Mr. Speaker :—Motion moved.

Discussion will be taken up to-morrow.

1989, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు
(1989 సం.పు 89 నెం. ఎల్. ఎ. బిల్లు)

Sri Basheeruddin Babu Khan :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Monitoring of Industries Bill, 1989" be taken into consideration.

Mr. Speaker :—Motion moved.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం. పు 39 నెం. ఎల్.ఎ. బిల్లు).
(పరిశీలనలో వున్నది).

Sri Basheeruddin Babu Khan :—Sir, The Andhra Pradesh Monitoring of Industries Bill, 1989 has been placed before the House. This enactment has been proposed by the State Government taking into consideration the over-all position of ndustries in the State and also the overall situation in regard to sickness of industri s as a whole in our State. The number of large and medium industries in our State is 684. Out of this, most of the industries are s ck. In the Small Scale Industries 14 000 units are in the nature of sickness.

An amount of Rs. 4,440 cr. has been invested in the State on the industries. There are 11.5 lakhs workers. Out of these la ge, medium and small scale industries, because of sickness of the units, 2,40,000 workers are affected. With this sceneric on the industrial map, the position of the worker is very significant. Therefore, the State Government had discussions at various levels to evolve some methods to monitor and able to prevent sickness so that industrial worker is not deprived of his livelihood. Last year, the Government gave a report to the House as to how the interests of the workers can be protected. It had the discussion on the recommendat on of the One-Man Committee which evolved certain idea. Out of those discussions, Two Bills have been emerged. Now the Government have comeout with this proposal which has been circulated in the past. We had discussions with the Federation of Chamber of Commerce and academicians of various sectors of this State. Primarily, the interests of the worker have to be protected. In order to protect the interests of the worker, various efforts are made by Government of India also i.e., by reviving the sick units/industries.

(శ్రీమతి ఎ. భానుమతి అధ్యక్ష స్థానములో వున్నారు)

The industrial units are being closed indefinitely causing hardship to workers and locking up of public funds. To over come this. the State Government have constituted a Committee to suggest mechanism for workers' participation in management of industries systems for continuous monitoring of industries in order to identify sickness and measures to protect the workers in potentially sick industries.

The Committee has since submitted its recommendations inter-alia proposing enactment of legislation for monitoring of industries and rehabilitation of such industries.

1989 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం.పు 39 వెం. ఎల్. ఎ. బిల్లు)
(పరిశీలనలో వున్నది).

The Committee has also prepared a draft bill for monitoring of industry and rehabilitation of sick industries. The basic objectives of the proposed legislation are—

1. to establish an Industries Monitoring Board to design and prescribe format for collection of such information as may be necessary to monitoring health of the industry and to consider cases of industries where signals of sickness are seen. This Board could be a tripartite body having representation from the Government. employers and employees with Commissioner of Industries functioning as Chief Executive of the proposed Monitoring Board.

It is this Board which moniter the industries sickness. It is provided in the Bill that any person interested can make a reference to the Board in the prescribed manner, then, it shall be competent for the Board to undertake a study of the unit concerned.

This Rehabilitation Board has its procedures which are very similar to the B.I.F.R. and the same procedure is adopted and is incorporated in our Enactment of Monitoring and Rehabilitation Act. I would commend the House to consider this very important Bill and the very important Enactment which is before this august House, so that a systematic view. a systematic method is evolved in future to monitor the sick industries and then measure to safe guard the workers interest and protect. Sir, this Report has been widely discussed all round and recommendations of affected parties such as Industrialists. Financial Institutions. workers Trade Union movements Federations of Chambers and Commerce and Industry all those interested parties who would be affected by this Enactment have already been consulted. There has been a Seminar held, and in this Seminar many suggestions have been made and the Government have, to some extent thought them fit and incorported in this Bill ; and now this Bill is befor this House. I would urge the Hon'able Members, to pass this Bill, as it has been a very important component of Protecting workers interest.

Thankingyou Sir.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం.పు 39 నెం. ఎల్.ఎ బిల్లు).
(పరిశీలనలో వున్నది)

శ్రీ ఎం. ఓంకార్ :—రేపటికి వాయిదా వేయండి చర్చను....

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—ఇవె ముఖ్యమైనదే కాని, 13,000 పరిశ్రమలు మూలపడి ఉన్నాయి. పెద్ద పరిశ్రమలు 84 మూలపడి ఉన్నాయి. ఇవన్నీ అనేక కారణాలవల్ల మూలపడ్డాయి, కొన్ని కారణాలు ఏమిటంటే—ప్రధానంగా కొంతమందికి యీ పరిశ్రమల్లో సబ్సిడీ లేక మూలపడ్డాయి. 15 పర్సెంట్, 10 పర్సెంట్, 25 పర్సెంట్ కాజేసిన వాడున్నారు. దానివల్ల 10 లక్షలు తేవడం, 10-20 పర్సెంట్ పెడతానని చెప్పి ఎస్టిమేట్‌లో ఎక్కువ చూపి ఆ పైకాన్ని పెట్టినట్లు చేసి వచ్చిన సబ్సిడీని కాజే, ఆ తరువాత నడుపకుండా మూలకు వేసిన పెద్దలందరూ ఉన్నారు. మేనేజ్‌మెంటు అవకతవకలవల్ల మూలపడ్డాయి. ఉదా :—రాయలసీమ పేపరుమిల్లు కరెంటు బిల్లు కట్టకుండా ఆపేశారు. ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కనెక్షను తీసేశారు. 5 వేల కార్మికులు రోడ్డు మీద పడ్డారు.

అలాగే 'సర్ సిల్క్' ఇది 30 ఏళ్ళ వరకుకూడా ఏనాడూకూడా లాభాన్ని చూపలేదు. ఎప్పుడు కూడా లోటును చూపించుకుంటూ వచ్చారు. ఆ తరువాత మూలకు వేసి అవతలికి వెళ్లాడు బిర్లాలాంటివాడు. బి.బి ఆర్. మిల్లు కూడా అలాగే ఉంది. చాలా ఉన్నాయి. వీటన్నిటని క్రోడీకరించాలంటే ట్రేడ్ యూనియన్స్‌ను పిలిచి చర్చిసే ఉపయోగకరంగా ఉండేది. వీటిలో అనుభవం ఉన్నవారిని పిలవాలి. బుర్రలో వచ్చింది, నలుగురు అధికారులతో చర్చించాము. ఆ అధికారులు బిల్లు చేశారు. ఆ బిల్లు చేశాక తరువాత చూసుకొని టైమ్‌టుటైమ్ అనుభవాలు పెట్టుకుంటామంటున్నారు. పరిపుష్టమైన అనుభవాలు తీసుకోండి. కార్మిక ప్రతినిధులతో కూడ చర్చించండి. ఇతర సంబంధిత పార్టీలతో చర్చించాలి? చర్చించరా ? మీకు బుర్రలో వచ్చింది, ఒక బిల్లు తీసుకువచ్చాము, మీముందు పెట్టాము, రెండు రోజుల వ్యవధి ఇచ్చాము పాసు చేస్తే చేయండి, మాకు ఓటింగు మెజారిటీ ఉంది, పాసు చేసుకుంటామంటే చేయగలిగింది ఏమీ లేదు. కావి, 41 క్లాజులున్న బిల్లును ఇచ్చి, చూడడానికి వ్యవధి లేకుండా చేస్తే ఎలా ? 18 వేల పరిశ్రమలు మన రాష్ట్రంలో మూలపడ్డాయి. 84 పెద్ద పరిశ్రమలు మూలపడ్డాయి దాదాపు లక్షలాది మందికి పనిలేకుండా పోయింది. కోట్లాది రూపాయలు ఇందులో గవర్నమెంటు మనీ ఒక విధంగా ప్రజాధనం, అది ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ కావచ్చు, బ్యాంకులు కావచ్చు ఏదైనా ఇందులో ఇమిడి ఉన్నది ఎట్లా బాగుచేయలేనివి, నలుగురు ఉన్నత అధికారులు, ఇంకో ప్రభుత్వ కార్యదర్శి ఇలాంటి వారు నలుగురు ఇది బాగు చేయగలరు అనుకుంటే ఇంకా మేము చేయగలిగింది ఏమీ లేదు. సమగ్రమైన ఆలోచన చేసి, ఉపయోగం అనుకుంటే దీన్ని వాయిదా వేసి కాస్త నేను చెప్పేటటువంటివారితో చర్చించితే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. అధరా

1989 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం.పు 89 నెం. ఎల్. ఎ. బిల్లు).
(పరిశీలనలో వున్నది).

బాదరాగా చేసి బిల్లును పాస్ చెయ్యలేము, రేపుకూడా న్యాయం చేయలేము. న్యాయ పంచాయతీల బిల్లు, ల్యాండు రిఫామ్స్ బిల్లు, ఇండస్ట్రియల్ మానిటరింగ్ బిలుల గురించి కాస్త చర్చించుకోగలిగాము ఏమో తప్ప లేకపోతే లేదు; ఇది కార్మికుల యొక్క బిల్లు రేపు ప్రవేశపెట్టి పాసు చేస్తారా లేదా అని చెప్పడం మాత్రం డెమోక్రటిక్ గా ఏ రకంగా చూసినా ఇది బలపరిచాల్సింది లేదు. బిల్లు మంచిది కావచ్చు. మీరు పెట్టిన తీరు బలపరచడానికి కాదని నా అభిప్రాయం. అందుకని ఈ బిల్లును ఏ రూపంలో కూడా బలపరుచుదామన్నా, బలపరచలేని స్థితిని కల్పించారు. అవకాశం ఉంటే వాయిదా వేయడం మంచిదని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— మేడమ్ చైర్మన్, మాకు యీ పరిస్థితి ఎలా తయారు చేశారంటే, ఏమంత తొందర వచ్చింది యీ బిల్లుకు ? తీవ్రమైన సంక్షోభంలో ఎన్ని చిన్న పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు మూతపడి ఉన్నాయో, ఇవి కొన్ని సంవత్సరాల తరబడి జరుగుతున్నది. ఈ చట్టం వల్ల ఏదో అవి బాగుపడతాయి అనుకుంటే, బాగుపడేటట్లు ఉంటే, గంటలో మేము పాసు చేస్తాము అయితే సమస్య ఏమిటంటె, పరిశ్రమలు దివాళా తీస్తున్నాయి. కారణాలు అనేకం ఉన్నాయి. చిన్న పరిశ్రమాధిపతులు ప్రభుత్వ సంస్థల నుంచి లేక ఇతర ఆర్థిక సంస్థల నుంచి డబ్బు తీసుకుని డబ్బు కాజేసి అవతలపడ్డారు. వారు దివాళా తీయలేదు. ఎవరు అయితే, ఎంటర్ ప్రిన్యూర్స్, ఇండస్ట్రియలిస్టులు ఉన్నారో వారు దివాళా తీయ్యలేదు. వారు పరిశ్రమలను దివాళా తీయించారు. వారు తిన్నాగా, మునిగింది అంతా ప్రభుత్వం. వాటిని ఏమైనా అటాచ్ పెడితే అందులో వారికి ఏమీ డబ్బులు రావు. పనిచేస్తున్నటువంటి వేలాదిమంది కార్మికులను, నిరుద్యోగులను చేశారు. ఇంత దుర్మార్గంగా ఆ పరిశ్రమాధిపతులు చేశారు. అటువంటి పరిశ్రమలన్నింటిని మీరు మానిటరింగు బోర్డు ఒకటి, రిహాబిలిటేషన్ బోర్డు ఒకటి రెండింటిని పెడతాము అన్నారు. I think our Hon'ble Minister for Industries may not understand Telugu properly. Now, you are going to constitute two Boards-one is Monitoring Board and another is Rehabilitation Board. Even for these two Boards, what is the key point to revitalise all these industries?—Money, and from where are you going to collect it ? Here, under Clause 32 you have said, State Government; the Scheduled Bank or any other Bank, the Public Finance institutions etc. Firstly, so far as our State Government is concerned, our position is very clear that we are not in a position to afford even a single paisa for the rehabilitation of the industries. Similarly, Scheduled Banks-they are also not prepared, because already they are in a loss

and they are worried about re-collection of their money. Thirdly, public financial institutions - they are our Fin nce Corporation or Industrial Development Corporation who are also in the same position....

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇండస్ట్రియల్ మినిష్టరు కూడా లేరు—వారి తరపున చెప్పుతున్నారు. వారికి కూడా పూర్తి స్వాతంత్ర్యం లేదు చెప్ప డానికి...... ..

శ్రీ ఎం. ఓంకార్ :—దీనికి ఎవరు బాధ్యులో మేము తెలియనటువంటి స్థితిలో ఉన్నాము. The main point is, unless we have got money, we cannot re-open or we cannot rehabilitate any Industry, which is already sick. That is not the matter to be decided upon either in one day or two days, or in one week or in two weeks. When such a serious nature is involved, what is the excigency or urgency to force upon this House to get it passed ?

My submission is, please, you refer this Bill to the Select Committee and we need not hurry up the matter. There is no immediate benefit out of this Bill. That is why, I request, either to postpone the discussion for to-morrow - or better, if the Hon,ble Minster is pleased to concede with the point - that this Bill should be refered to the Select Committee.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, ఇది యిండస్ట్రీస్ కు సంబంధించిన బిల్లు. అనేక యిండస్ట్రీస్ సిక్ అయి వున్నవి ప్రభుత్వం యింటర్ ఫియర్ అయినా అవి తెరువలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం యింటర్ ఫియర్ అయినా కూడ గుంటూరులోని జ్యూట్ యిండస్ట్రీని తెరువ లేదు. 6-40 సా.
For the last three to four years, there was agitation from the Government side-from the public and from all political parties-but we are not able to get it done. అలాంటి పొజిషనులో అనేకము వున్నవి. లక్షలాది కార్మికులు బయట వున్నారు. ఏదో యొక్క పాసు అవుతుంది, బిల్లు యింటర్ డ్యూస్ చేశామనేది కాదు. దాని మీద పూర్తిగా చర్చ జరగాలి. చర్చ జరిగిన తరువాత బిల్లు పాసు చేసుకుంటే బాగుంటుంది. రేపటికి వాయిదా వేయండి. అందరు దానిలో పూర్తిగా పార్టిసిపేట్ చేశామనే సంతృప్తి వుంటుంది. We have done our part and we have done our part of justice - అని అనుకోడానికి వీలుంటుంది. Get it postponed for to-morrow for further discussion.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం.పు 89 నెం. ఎల్.ఎ బిల్లు)
(పరిశీలనలో వున్నది)

చైర్మన్:— పోస్ట్‌పోన్ చేసేది జరిగే పని కాదు. మీరు డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయండి. పది రోజుల టైము యిచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — పోస్ట్‌పోన్ చేయ పోతే ఎట్లా? ఇది శాసన సభ. సభ ముందు పెట్టారు బిలుసు. పదరా బాగారాగా పెట్టి అర్థం చేసుకోకుండానే పాసు చేసుకోవాలని చెప్పడం మంచిది కాదు. ఇట్లా పాసు చేసుకుంటే వచ్చే ఘనత ఏమి లేదు. సభ్యులు అర్థం చేసుకోకుండానే యింత హరీగా చేసుకోవడం దేనికి? కనీసం అర్థం చేసుకోడానికి టైము యివ్వడం లేదు. బిల్లు అంటే పిల్లల పరాచ్చకమా? 41 క్లాజులు పెట్టినారు. రాష్ట్రములో 13 వేల మిలులు మూతపడి వున్నవి. వాటి గురించి నాలుగు రోజులు ట్రేడ్ యూనియన్ లీడర్ల సలహాలు తీసుకోనివ్వండి, ఆర్థిక వేత్తల సలహాలు తీసుకోనివ్వండి అవి అన్నీ రావాలి. లేమెన్‌గా అంతా చెయ్యండి అంటే—తాటికాయ తింటావా తల కొట్టుకుంటావా అన్నట్లుగా వుంది. పాసు చేస్తే చేయండి. మాకు మెజారిటీ వుంది చేసుకుంటామంటే అది మీ బాధ్యత. మేము బాధ్యత వహించడానికి లేదు. మీ బాధ్యత మీద చేసుకోండి. మాకు అభ్యంతరం లేదు.

Sri Basheeruddin Babu Khan :— Sir, this Bill is not concerned with those industries which are already sick-it is not concerned with the revival of the sick industries suo moto.

Sri N. Raghava Reddy :—Please, bear with me for one minute.

Sri Basheeruddin Babu Khan :—Chairman, the Bill itself is entitled as the Monitoring Bill I mean, the effort and the Enactment is aimed at for monitoring the sickness. I have already stated and our Hon'ble Members are already aware that they are agitated over the Mills already sick. The Government's effort now is to see that the mills which tend to get sick, are checked before they fall sick. There is a system built in, in this Enactment ; wherein if the Mill is likely to get sick, there are so many parameters by which it can be judged. If a mill is likely to get as sick ; if the Management is not managing properly and that the finances are not being handled properly, the entire managing structure is destroying the industry from within. Then, there will be some check and somebody can report to the Government – to this Board from the mills which can be from the ordinary workers ; or trade union etc.

Shri M. Omkar —Either the discussion is going to be postponed for to-morrow or the Bill be referred to the Select Committee? Are you going to accept this suggestion ? That is the first point.

·Why we have been demanding for this - is our basic reason is that we are not in a position to rehabilitate any industry in the near future - and whatever measures comtemplated in this, they are not going to be implemented practically. When that is the position, what is the urgency to rush through for getting it approved ?

Shri Basheeruddin Babu Khan :—Madam Speaker, this is a pioneering effort by the State Government and I think nowhere in any other part of the country this kind of effort is being put into for monitoring sickness of the industries. As I have already given you figures, the Hon'ble Menbers of this august House are very much aware that thousands of industries are sick.

Sri M. Omkar:— We have asked for one thing and the Hon'ble Minister is replying for another thing. Has a decision been taken for either the discussion can be post-poned for to-morrow or the Bill be referred to a Select Committee? Has a dicision been taken on this Point?

Sri Basheeruddin Babu Khan :—Madam Chairman, the question of Select Committee does not arise.

Sri Gangineni Venkateswara Rao :—Atleast, post-Pone the discussion for to-morrow.

Sri M. Omkar:—Alright-postpone it for to-morrow.

చైర్మన్ :—అన్ని రోజులు చేయనిది రేపు ఏమవుతుంది?

శ్రీ యం. ఓంకార్ :—రేపటికి పోస్టుపోన్ చేయండి. వెంటనే ఏమైనా చేసేది వుంటే బాగుండేది, చేసేది ఏమి లేదు. రేపు పొద్దున మొదట లాండు సీలింగు బిల్లు తీసుకోండి, తరువాత రేపే దీనిని ఎట్లాగో పాస్ చేసుకుందాము Please, I request the Hon'ble Minister not to press it now but to post-pone the disoussion for to-morrow.

శ్రీ జి.మల్లేశ్ :—అధ్యక్షా, ఈ బిల్లు వుద్దేశము మంచిదే. కాని చాలా విషయాలు చెప్పవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో పరిశ్రమలను బాగుచేయడానికి అని తెచ్చాము అంటున్నారు. ఒక మాటలో చెప్పాలంటే—మొగుడు చచ్చిపోయిన తర్వాత ముండరాలు బుద్ధిమంతురాలు అయిందనే విధంగా అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు చావు బతుకుల్లో వుంటే యిప్పుడు తెచ్చారు. బిల్లు తెచ్చినందుకు సంతోషమే. కాని బిల్లుకు సంబంధించిన విషయాలు చర్చించవలసిన అవసరం వుంది. రేపు ఉదయానికి అవకాశం కల్పించండి.

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం. పు.39 నెం. ఎల్.ఎ. బిల్లు).
(పరిశీలనలో వున్నది)

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):—అధ్యక్షా, వారు యిందాక మాట్లాడింది రికార్డునుండి తొలగించాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మీరు అర్థం చేసుకుంటే ఎట్లా బాగుందో అది అయినా చెప్పండి. మిత్రపక్షాలుగా వున్నామంటే, కనీసం దానిని అర్థం చేసుకొని జనానికి అర్థం చేయించాలా? కండ్లు మూసుకొని చెవులు ఊపడానికే అంటే చాలా కష్టమైనటువంటి పనిగా వుంది, ప్రజలకు ఎట్లా జవాబు చెప్పాలి? ఏమయ్యా, మీరు అమ్ముడు పోయారా అని ఎవరైనా అడిగితే చెప్పుకోలేని పరిస్థితిలో వుంటాము. ఇలాంటి దానిని ఎప్పుడూ చేయలేదు-అర్థం కాకున్నా చేయాలంటే-అర్థం చేసుకోలేకపోయినా, మేము బాగుందని చెబుతున్నాము అంటే ఎట్లా? చేసుకోండి, మాకు మెజారిటీ వుంది, మేము చేసుకుంటామంటే- మేము మాట్లాడకుండా కూర్చుంటాము. కాని యీ పద్ధతికి మాత్రము నిరసన తెలుపుతున్నాము.

Shri Basheeruddin Babu Khan:— Madam Speaker I have already stated that this a revolutionery step that the Government is taking and there will be of-course. . . .

Shri M. Omkar:– Very very revolutionery step without revolutionery spirit and without any revolutionery basis. just, our Minister should understand as to what revolution is? what is the meaning of revolution?

Shri Basheeruddin Babu Khan:– Alright Chairman I am changing that word into "Evolution".

5-50 సా. Sri Basheeruddin Babukhan :– As far as this measure is concerned over the years it will be evolved.

شری بشیر الدین بابو خان :— آپ سنئے تو صحیح کیا آپ کو سمجھ میں نہیں آیا ۔

شری این راگھوا ریڈی :— آپ کو سمجھ میں آیا ہے تو سمجھائیے ۔

Sri Basheeruddin Babu Khan :—I have no objection to brief the Hon'ble Members.

آپ کو کیا سمجھ میں نہیں آیا کہئے میں سمجھاؤنگا ۔

شری این راگھوا ریڈی :— ہم کو تو سمجھ میں نہیں آیا آپ نے ہمیں سمجھنے کا موقعہ ھی نہیں دیا ۔ سمجھنے کیلئے دو یا تین دن کا موقعہ بھی نہیں دیا ہے ۔

1989 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు.
(1989 సం. పు. 39 నెం. ఎల్.ఎ. బిల్లు)
(పరిశీలనలో వున్నది)

Sri Basheeruddin Babu Khan :—I am not standing in between the Hon'ble Members and the measures. The Government would like to have the views of the Hon'ble Members. The House must give its thought to the views. It is something that we are trying to do a very new in the entire country. If the Hon'ble Members feel that they must participate and contribute to the evolution theory I have no objection to postpone the Bill tomorrow for discussion.

ఛైర్మన్ :—సభను రేపు ఉదయం 8-30 గంటలవరకు వాయిదా వేస్తున్నాను.